అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీరావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయినపల్లి,
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటింక్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి,
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :57 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ సోమవారం- 20 -అక్టోబర్- 2025

## మహారాష్ట్రలో 96 లక్షల మంది
# నకిలీ ఓటర్లు'




బోగస్ ఓట్లతో ఎన్నికలు నిర్వహించడం నిజమైన ఓటర్లను అవమానించడమేనన్న ఠాక్రే

ఢిల్లి : మహారాష్ట్ర ఓటర్ల జాబితాలో 96లక్షల బోగస్ ఓట్లు నమోదైనట్లు ఆరోపించారు మహారాష్ట్ర నవనిర్మాణ సేన అధ్యక్షుడు రాజ్? ఠాక్రే. వీటిని తొలగించకుండానే స్థానిక సంస్థల ఎన్నికలు ఎలా నిర్వహిస్తారంటూ ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించారు.

## దోహా చర్చలు సఫలం..
# పాక్-ఆఫ్ఘనిస్థాన్ మధ్య కాల్పుల విరమణ

పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య తక్షణ కాల్పుల విరమణ ఒప్పందం

ఖతార్ మధ్యవర్తిత్వంతో దోహాలో ఫలించిన ఇరు దేశాల చర్చలు

వారం రోజులుగా సరిహద్దుల్లో కొనసాగిన తీవ్ర ఘర్షణలకు ఫుల్ స్టాప్



ఢిల్లి : సరిహద్దుల్లో వారం రోజులుగా తీవ్ర ఉద్రిక్తతలు ఎదుర్కొంటున్న పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ దేశాలు ఎట్టకేలకు శాంతి బాట పట్టాయి. ఇరు దేశాల మధ్య తక్షణ కాల్పుల విరమణకు ఒప్పందం కుదిరినట్లు ఖతార్ విదేశాంగ శాఖ ఈ తెల్లవారుజామున ప్రకటించింది. ఈ ఒప్పందం ద్వారా డజన్ల కొద్దీ మరణాలకు, వందలాది మంది గాయపడటానికి కారణమైన సరిహద్దు ఘర్షణలకు తాత్కాలికంగా తెరపడినట్లయింది. ఖతార్ రాజధాని దోహాలో టర్కీ సహకారంతో జరిగిన ఈ చర్చల్లో ఇరు దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఆఫ్ఘనిస్థాన్ తరఫున రక్షణ మంత్రి ముల్లా మహమ్మద్ యాఖూబ్, పాకిస్థాన్ తరఫున రక్షణ మంత్రి ఖవాజా ముహమ్మద్ ఆసిఫ్ ఈ చర్చలకు

2లో

## యుద్ధం ఆపేయాలంటే
# పుతిన్ డిమాండ్ ..!

డొనెట్స్క్ ప్రాంతాన్ని రష్యాకు అప్పగించాలన్న పుతిన్

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తో శాంతి చర్చల్లో వెల్లడి

జపొరిజియా, ఖేర్సన్ ప్రాంతాలను తిరిగిచ్చేస్తామన్న రష్యా అధ్యక్షుడు



ఢిల్లి : ఉక్రెయిన్ తో జరుగుతున్న యుద్ధాన్ని ఆపేయాలంటే డొనెట్స్క్ ప్రాంతాన్ని తమకు అప్పగించాలని రష్యా ప్రెసిడెంట్ వ్లాదిమిర్ పుతిన్ డిమాండ్ చేస్తున్నట్లు సమాచారం. ఇదే విషయాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కు వివరించినట్లు తెలుస్తోంది. రష్యా, ఉక్రెయిన్ మధ్య శాంతి నెలకొల్పేందుకు ట్రంప్ మధ్యవర్తిత్వం చేస్తున్న విషయం తెలిసిందే. శాంతి చర్చల్లో భాగంగా ఇరు దేశాధినేతలతో ట్రంప్ పలుమార్లు భేటీ అయ్యారు. ఈ క్రమంలోనే రష్యా అధ్యక్షుడు పుతిన్ కు ట్రంప్ ఇటీవల ఫోన్ చేయగా.. డొనెట్స్క్ తమకు అప్పగించాలని పుతిన్ డిమాండ్ చేశారని సమాచారం. ఉక్రెయిన్ కు చెందిన జపరోజియా, ఖేర్సన్ ప్రాంతాలను రష్యా బలగాలు ఇప్పటికే ఆక్రమించుకున్నాయి.

## నక్సల్స్ రహితంగా మారిన జిల్లాలకు మహర్దశ




- కేంద్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలతో దశాబ్దం క్రితం దేశంలో 125గా ఉన్న నక్సల్ ప్రభావిత జిల్లాలు..
- నేడు 11కు తగ్గాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు.
- మిగిలిన ఈ 11 జిల్లాలు కూడా త్వరలోనే నక్సల్ రహిత జిల్లాలుగా మారతాయని ఆశిద్దామని ఆకాంక్షించారు.

# బీఆర్ఎస్ ఓటమికి ధరణి చట్టమే కారణమన్న సీఎం రేవంత్

- కొంతమంది దొరల కోసమే ధరణిని తెచ్చారని తీవ్ర ఆరోపణ
- ధరణిని రద్దు చేసి భూ భారతిని తీసుకొచ్చామని వెల్లడి
- ఏడాదిలోనే 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్న ముఖ్యమంత్రి
- సర్వేయర్లు బాధ్యతగా ఉండి రైతులకు సాయం చేయాలని సూచన




హైదరాబాద్ : గత బీఆర్ఎస్ ప్రభుత్వ పతనానికి ధరణి చట్టమే ప్రధాన కారణమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ ఒక్క చట్టం వల్లే బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయిందని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో సర్వేయర్లకు లైసెన్సుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. కొంతమంది దొరలు భూములపై పెత్తనం చెలాయించేందుకే గత ప్రభుత్వం ధరణి పోర్టల్‌ను తీసుకొచ్చిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. తమ పార్టీ గెలుపునకు చాలా కారణాలు ఉండవచ్చుని, కానీ బీఆర్ఎస్ ఓటమికి మాత్రం ధరణి మాత్రమే కారణమని ఆయన అన్నారు. తాము అధికారంలోకి వస్తే ధరణి నుంచి ప్రజలకు విముక్తి కల్పిస్తామని

## మావోయిస్టులతో సంబంధాలు వెంటనే తెంచుకోవాలని స్పష్టీకరణ




- లేదంటే కేంద్ర ఏజెన్సీలతో బట్టబయలు చేస్తామని వ్యాఖ్య
- మావోయిస్టు నేత భూపతి లొంగుబాటు తర్వాత తాజా పరిణామం
- కొందరు నేతలకు మావోయిస్టులతో రహస్య ఒప్పందాలున్నాయని భూపతి ఆరోపణ
- 2026 మార్చి నాటికి నక్సలిజాన్ని నిర్మూలిస్తామని స్పష్టీకరణ

## హైదరాబాద్ మెట్రోలో కలకలం.. ప్రయాణికుడి బ్యాగులో బుల్లెట్!

హైదరాబాద్ మెట్రోలో ప్రయాణికుడి వద్ద బుల్లెట్ లభ్యం

మూసాపేట స్టేషన్‌లో బ్యాగ్ స్కానింగ్‌లో గుర్తించిన సిబ్బంది

బీహార్‌కు చెందిన మహ్మద్ అనే యువకుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

యువకుడిపై కేసు నమోదు చేసి విచారణ

గత నెలలో ఇదే స్టేషన్‌లో కత్తిపోట్ల ఘటన



హైదరాబాద్ నగరంలోని అత్యంత రద్దీగా ఉండే మూసాపేట మెట్రో స్టేషన్‌లో ఓ ప్రయాణికుడి వద్ద బుల్లెట్ లభ్యం కావడం తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటన శనివారం రాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే, బీహార్‌కు చెందిన మహ్మద్ అనే యువకుడు ఇక్కడి ప్రగతినగర్‌లో నివసిస్తూ ఓ ఫ్యాబ్రికేషన్ యూనిట్‌లో పనిచేస్తున్నాడు. శనివారం రాత్రి మెట్రో రైలు ఎక్కేందుకు మూసాపేట స్టేషన్‌కు వచ్చాడు. ప్రవేశ ద్వారం వద్ద లగేజీ స్కానింగ్ కోసం మిగతా..2లో

## భారతీయులపై అమెరికా నేత విద్వేష వ్యాఖ్యలు

ఇండియన్లను అందరినీ బహిష్కరించాలన్న చాండ్లర్ లాంగేవిన్

సోషల్ మీడియాలో పోస్టు పెట్టిన చాండ్లర్..

వైరల్ గా మారడంతో సర్వత్రా విమర్శలు

భారత సంతతి ప్రజల ఫిర్యాదుతో పామ్ బే సిటీ కౌన్సిల్ చర్యలు



భారతీయులు ఎవరూ అమెరికా గురించి ఆలోచించరని ఆరోపిస్తూ వారందరినీ వెనక్కి పంపించేయాలని అమెరికా రాజకీయ నేత చాండ్లర్ లాంగేవిన్ సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ప్రస్తుతం ఈ భారత సంతతి అమెరికన్లతో పాటు అమెరికన్లలోనూ వ్యతిరేకత వ్యక్తమవుతోంది. అమెరికాలో విద్వేషానికి చోటులేదని, చాండ్లర్ వ్యాఖ్యలు విద్వేషపూరితమైనవేనని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఫ్లోరిడాకు చెందిన చాండ్లర్ మిగతా..2లో

## ఏపీ ప్రగతి కోసం NRIలు బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలి: మంత్రి లోకేశ్




- రాష్ట్రానికి మేలు చేసే ఎలాంటి అవకాశాన్ని కూడా వదిలిపెట్టవద్దన్న మంత్రి నారా లోకేశ్
- ఆస్ట్రేలియాలోని తెలుగు డయాస్పోరా సమావేశానికి హాజరు

అమరావతి : ఆంధ్ర రాష్ట్రం కోసం ఎన్ఆర్ఐలు బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. ఆస్ట్రేలియా పర్యాటనలో భాగంగా తెలుగు డయాస్పోరా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అందరం కలిసికట్టుగా రాష్ట్రాన్ని పునర్ నిర్మించుకుందామన్నారు. మళ్లీ తెలుగువారు గర్వంగా తలెత్తుకునే పరిస్థితి రావాలని తెలిపారు. చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసినప్పుడు ఎన్ఆర్ఐలు అండగా నిలిచారని గుర్తుచేశారు. ఏపీకి గత 16 నెలల్లోనే రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని వెల్లడించారు.

## విశాఖ సదస్సుపై సీఎం
# చంద్రబాబు కొత్త వ్యూహం...

- నవంబరు 14, 15 తేదీల్లో విశాఖలో సీఐఐ భాగస్వామ్య సదస్సు
- కేవలం ఒప్పందాలకే కాకుండా, విధానాల రూపకల్పనపై చర్చించాలని సీఎం ఆదేశం
- దావోస్ తరహాలో మేధోమథనానికి వేదికగా సదస్సు నిర్వహణ
- గూగుల్ రాకతో విశాఖ 'హ్యాపెనింగ్ సిటీ'గా మారిందని వ్యాఖ్య
- ఏపీ టూ ఏఐ నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచన
- సదస్సులో ఏపీ వనరులు, అవకాశాలపై ప్రత్యేక ప్రజంటేషన్




అమరావతి : విశాఖపట్నం వేదికగా నవంబరు 14, 15 తేదీల్లో జరగనున్న భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) భాగస్వామ్య సదస్సును సరికొత్త పంథాలో నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సదస్సు కేవలం పెట్టుబడుల ఒప్పందాల (ఎంఓయూ)కే పరిమితం కాకుండా, రాష్ట్ర పారిశ్రామిక భవిష్యత్తుకు మార్గనిర్దేశం చేసే విధానాల రూపకల్పనపై విస్తృత మేధోమథనానికి వేదిక కావాలని ఆయన ఆకాంక్షించారు. ప్రపంచ ప్రఖ్యాత దావోస్ సదస్సు తరహాలో ఇక్కడ కూడా పెట్టుబడిదారులు, విధానకర్తల మధ్య ఫలవంతమైన చర్చలు జరగాలని స్పష్టం చేశారు.

## తెలుగు ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు...




- 'నయా నరకాసురుల'ను ప్రజలు ఓడించారంటూ పవన్ కీలక వ్యాఖ్యలు
- ఓటమి అక్కసుతో కొందరు ప్రజల మధ్య చిచ్చు పెట్టే యత్నం చేస్తున్నారని ఆరోపణ
- అలాంటి వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపు
- మహిళలు సత్యభామ స్ఫూర్తిని అందుకోవాలని సూచన
- పర్యావరణహితంగా, సురక్షితంగా పండుగ జరుపుకోవాలని విజ్ఞప్తి

మొదటి పేజీ తరువాయి

## హైదరాబాద్ మెట్రోలో కలకలం..

## ప్రయాణికుడి బ్యాగులో బుల్లెట్!

తన బ్యాగును యంత్రంలో పెట్టగా, అందులో అనుమానాస్పద వస్తువు ఉన్నట్లు భద్రతా సిబ్బంది గుర్తించారు. వెంటనే అప్రమత్తమై బ్యాగును తనిఖీ చేయగా, అందులో 9 ఎంఎం బుల్లెట్ ఒకటి బయటపడింది. దీంతో షాక్‌కు గురైన భద్రతా సిబ్బంది వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించి, మహ్మద్‌ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం మెట్రో అధికారుల ఫిర్యాదు మేరకు కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. ఆ బుల్లెట్ యువకుడి వద్దకు ఎలా వచ్చిందనే కోణంలో పోలీసులు అతడిని విచారిస్తున్నారు. కాగా, గత నెలలో ఇదే మూసాపేట మెట్రో స్టేషన్‌లో ఓ యువతిపై ఆమె ప్రియుడు బ్లేడుతో దాడి చేసి గాయపరిచిన ఘటన జరిగిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఏకంగా ప్రయాణికుడి వద్ద బుల్లెట్ దొరకడంతో మెట్రో స్టేషన్లలో భద్రతా ఏర్పాట్లపై ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## తెలుగు ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు...

అమరావతి : దీపావళి పండుగ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలుగు ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన పరోక్షంగా రాజకీయ ప్రత్యర్థులపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'నయా నరకాసురులను' ప్రజలు ప్రజాస్వామ్య యుద్ధంలో ఓడించారని, అయితే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. తెలుగు ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు! దీప కాంతులతో శోభాయమానంగా... సంప్రదాయబద్ధంగా నిర్వహించుకొనే పండుగ దీపావళి. తెలుగు ప్రజలందరికీ హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు. మన భారతదేశంలో చేసుకొనే ప్రతీ పండుగకీ ఒక పరమార్థం ఉంది. మనకు జీవన శైలిని నేర్పుతుంది. చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళిని నిర్వహించుకుంటాం. దీపావళి స్ఫూర్తితో నయా నరకాసురులను ప్రజాస్వామ్య యుద్ధంలో ప్రజలందరూ కలసి ఓడించారు. ఈ నరకాసురులు మారీచుల్లాంటివారు. రూపాలు మార్చుకొంటూ వస్తారు. తమను ఓడించారనే అక్కసుతో.. ప్రజల మధ్య విభేదాలు సృష్టించి, అశాంతి రేకెత్తించే కుట్రలకు దిగుతున్నారు. కాబట్టి అందరూ అప్రమత్తంగా ఉండి.. ఇలాంటి నయా నరకాసురులకు, వారి అనుచర గణానికి ఎప్పటికప్పుడు గుణపాఠం చెప్పాలి. ఆడపడుచులు సత్యభామ స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలి. ఈ వేడుకల్లో టపాసులు కాల్చేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. దీపావళిని పర్యావరణహితంగా చేసుకోవాలని ఆకాంక్షిస్తున్నాను" అంటూ పవన్ కల్యాణ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## మహారాష్ట్రలో 96 లక్షల మంది నకిలీ ఓటర్లు'

బోగస్? ఓట్లతో ఎన్నికలు నిర్వహించడం నిజమైన ఓటర్లను అవమానించడమే అవుతుందన్నారు. ఎంఎన్?ఎస్? పార్టీ బూత్? స్థాయి ఏజెంట్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఓటర్ జాబితాను పరిశీలించి ఫేక్? ఓటర్లను కనిపెట్టాలని పార్టీ కార్యకర్తలను కోరారు. "ప్రాంతీయ పార్టీలను అంతం చేసే కుట్ర జరుగుతోంది. రానున్న ఎన్నికల కోసం రాష్ట్ర ఓటర్ల జాబితాలో 96 లక్షల మంది నకిలీ ఓటర్లు చేరారని తెలిసింది. ముంబయిలో 8-10 లక్షల మంది, ఠాణె, పుణె, నాశిక్‌లో 8-8.5 లక్షల మంది నకిలీ ఓటర్లు ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కూడా ఇదే జరిగింది. ఇలాగే ఎన్నికలు నిర్వహిస్తే అది ఓటర్లను, దేశాన్ని అవమానించడమే అవుతుంది. ఎన్నికల సంఘాన్ని విమర్శిస్తే అధికార పార్టీలు కలత చెందుతున్నాయి. ఇది వారిని బాధపెడుతోంది."

**- రాజ్? ఠాక్రే, మహారాష్ట్ర నవనిర్మాణ సేన అధ్యక్షుడు**

ఎన్నికలు ప్రశాంతంగా జరగాలంటే తొలుత ఓటర్ల జాబితాను ప్రక్షాళన చేయాలని రాజ్ ఠాక్రే డిమాండ్ చేశారు. నకిలీ ఓటర్లను చేర్చడం ద్వారా ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటోందని నేరుగా బీజేపీ పేరు ప్రస్తావించకుండా ఆరోపించారు. ఓటేసినా వేయకపోయినా మ్యాచ్ ఫిక్సింగ్ జరుగుతోందని, ఇది ఎటువంటి ప్రజాస్వామ్యమని ఆయన ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఎన్ఎస్‌కు దారుణ ఫలితాలు రావడంపై స్పందించిన ఆయన, ఓటింగ్ ప్రక్రియే రాజీపడితే తమకు ఎమ్మెల్యేలు, ఎంపీలు ఎలా ఉంటారన్నారు. ఆ ఎన్నికల్లో అధికార పార్టీ ఎలా గెలిచిందో అందరికీ తెలుసని చెప్పారు. అంతకుముందు మహారాష్ట్రలో గతేడాది జరిగిన శాసనసభ ఎన్నికల్లో అక్రమాలు చోటుచేసుకొన్నట్లు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పలుమార్లు ఆరోపణలు చేశారు. 2019-24 మధ్య మహారాష్ట్రలో 31 లక్షల మంది ఓటర్లు పెరిగితే, ఆ తర్వాత ఐదు నెలల్లోనే 41 లక్షలమంది పెరిగారని తెలిపారు. ఇటీవల కాంగ్రెస్, శివసేన (యూబీటీ), ఎన్సీపీ (ఎస్పీ), ఎంఎన్ఎస్ తదితర ప్రతిపక్ష పార్టీల నేతలు రాష్ట్ర ఎన్నికల అధికారులను కలిశారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల జాబితాను సరిదిద్దాలని డిమాండ్ చేశారు.

## భారతీయులపై అమెరికా నేత విద్వేష వ్యాఖ్యలు

లాంగేవిన్ స్థానిక పామ్ బే సిటీ కౌన్సిల్‌కు చెందిన కన్జర్వేటివ్ నాయకుడు. ఈ వివాదాస్పద పోస్టు నేపథ్యంలో చాండ్లర్ పై పామ్ బే సిటీ కౌన్సిల్ చర్యలు తీసుకుంది. గత నెలలో ఓ భారతీయ ట్రక్ డ్రైవర్ చేసిన ప్రమాదంలో అమెరికన్ మహిళ ప్రాణాలు కోల్పోయింది. ఈ వార్తను సోషల్ మీడియాలో పంచుకుంటూ.. అమెరికాలోని భారతీయులందరినీ వెంటనే బహిష్కరించాలని చాండ్లర్ పోస్ట్ చేశారు. భారతీయులు అమెరికాను అస్సలు పట్టించుకోరని, వారు మనల్ని ఆర్థికంగా దోచుకుంటున్నారని చాండ్లర్ తన పోస్టులో పేర్కొన్నారు. అమెరికా కేవలం అమెరికన్ల కోసమేనని మరో పోస్టులో వ్యాఖ్యానించారు. తన పుట్టిన రోజు సందర్భంగా చాండ్లర్ సోషల్ మీడియాలో పెట్టిన మరో పోస్టులో.. 'నా పుట్టినరోజు సందర్భంగా అమెరికాలోని ప్రతీ భారతీయుడినీ బహిష్కరించాలని కోరుకుంటున్నా' అంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ను ట్యాగ్ చేశారు. చాండ్లర్ తన పోస్టుల్లో భారతీయులపై విద్వేషం వెల్లగక్కడంపై సిటీ కౌన్సిల్ కు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. భారత సంతతి ప్రజలతో పాటు స్థానికులు కూడా పలువురు ఫిర్యాదు చేశారు. దీంతో చాండ్లర్ ను కమిటీ నుంచి తప్పిస్తూ సిటీ కౌన్సిల్ చర్యలు తీసుకుంది. ఇకపై ఆయన ఎలాంటి వ్యాఖ్యలు చేయకూడదని ఆదేశించింది.

## నక్సల్స్ రహితంగా మారిన జిల్లాలకు మహర్దశ: కిషన్ రెడ్డి

హైదరాబాద్, అక్టోబర్ 19: మార్చి 31, 2026 నాటికి దేశంలో నక్సలిజం హింసను పూర్తిగా నిర్మూలించేందుకు మార్గం సుగుమం అవుతోందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ కగార్'లో భాగంగా వందలాదిమంది నక్సలైట్లు ముందుకు వచ్చి హింసా మార్గాన్ని వదిలి జనజీవన స్రవంతిలో కలిసిపోవడాన్ని తాను స్వాగతిస్తున్నానని కిషన్ రెడ్డి అన్నారు. ఇవాళ(ఆదివారం) హైదరాబాద్ లో కిషన్ రెడ్డి నక్సల్స్ అంశం, ప్రభావిత ప్రాంతాల అభివృద్ధి గురించి మాట్లాడారు. 'గత మూడు రోజుల్లోనే 300మందికి పైగా నక్సలైట్లు లొంగిపోయారు. పెద్దఎత్తున నక్సలైట్లు లొంగిపోవడం, అందులో ఎక్కువమంది తెలుగువారు ఉండటం ప్రత్యేక విషయం. ఇంతకాలం నక్సలిజం కారణంగా అనేక జిల్లాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయి. నేడు దేశమంతా దీపావళి వేడుకలు జరుపుకుంటున్న వేళ నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలు చీకటి నుంచి వెలుగు వైపు అడుగులు వేస్తుండటం చాలా సంతోషించదగ్గ విషయం' అని కిషన్ రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలతో దశాబ్దం క్రితం దేశంలో 125గా ఉన్న నక్సల్ ప్రభావిత జిల్లాలు.. నేడు 11కు తగ్గాయి. మిగిలిన ఈ 11 జిల్లాలు కూడా త్వరలోనే నక్సల్ రహిత జిల్లాలుగా మారతాయని ఆశిద్దామని కిషన్ రెడ్డి ఆకాంక్షించారు. 'అంబేద్కర్ గారి రాజ్యాంగంలో హింసకు చోటు లేదు. అహింసా మార్గంలో ప్రజలు స్వేచ్ఛగా తమ అభిప్రాయాలను వ్యక్తం చేసుకోవచ్చు. రక్తపాతం, హింస ద్వారా ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏమీ సాధించలేరనే సందేశం మరోసారి స్పష్టమయ్యింది.' అని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. 'నక్సలైట్ల కారణంగా ఇంతకాలం ఆ ప్రాంతాలు(నక్సల్స్ ప్రభావిత) రోడ్లు, పాఠశాలలు, ఆసుపత్రుల నిర్మాణానికి కూడా నోచుకోలేదు. కనీస మౌలిక వసతులు లేకుండా ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యారు. నేడు నక్సల్ రహితంగా మారిన ఆయా జిల్లాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు, యువతకు మెరుగైన ఉపాధి అవకాశాల కల్పనకు మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉంది.' అని కేంద్రమంత్రి చెప్పుకొచ్చారు.

## యుద్ధం ఆపేయాలంటే పుతిన్ డిమాండ్ ..!

ఈ భూభాగాలను తిరిగిచ్చేస్తామని పుతిన్ ఆఫర్ చేసినట్లు వైట్ హౌస్ వర్గాలను ఉటంకిస్తూ వాషింగ్టన్ పోస్ట్ ఓ కథనం ప్రచురించింది. అయితే, ఈ కథనంపై ఇంతవరకు అటు క్రెమ్లిన్ కానీ ఇటు వైట్‌హౌస్ కానీ స్పందించలేదు.

## దోహా చర్చలు సఫలం..

## పాక్-ఆఫ్ఘనిస్థాన్ మధ్య కాల్పుల విరమణ



నాయకత్వం వహించారు. ఈ ఒప్పందం సక్రమంగా అమలయ్యేలా చూసేందుకు రాబోయే రోజుల్లో మరిన్ని సమావేశాలు నిర్వహించనున్నట్లు ఖతార్ తెలిపింది. 2021లో ఆఫ్ఘనిస్థాన్‌లో తాలిబన్లు అధికారం చేపట్టిన తర్వాత ఇరు దేశాల మధ్య ఇంతటి తీవ్రస్థాయిలో ఘర్షణలు జరగడం ఇదే మొదటిసారి. ఆఫ్ఘనిస్థాన్ భూభాగం నుంచి తమ దేశంపై ఉగ్రవాద దాడులు జరుగుతున్నాయని, వాటిని తక్షణమే అరికట్టాలని పాకిస్థాన్ డిమాండ్ చేయడంతో ఈ ఘర్షణలు మొదలయ్యాయి. అయితే, ఈ ఆరోపణలను తాలిబన్ ప్రభుత్వం ఖండించింది. పాకిస్థానే తమ దేశంలో అస్థిరత సృష్టించేందుకు ఐఎస్ సంబంధిత గ్రూపులకు మద్దతిస్తోందని ఎదురుదాడి చేసింది. సుమారు 2,600 కిలోమీటర్ల పొడవైన సరిహద్దులో శాంతిని నెలకొల్పేందుకు దోహాలో కుదిరిన ఈ ఒప్పందం కీలకమైన ముందడుగుగా విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఏపీ ప్రగతి కోసం NRIలు బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలి: మంత్రి లోకేశ్

మొదటి పేజీ తరువాయి

ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. కేంద్ర సహకారం వల్ల గూగుల్ రాష్ట్రానికి వచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం పట్టుదలతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తోందని మంత్రి లోకేశ్ అన్నారు. అన్ని రంగాల్లో నంబర్ వన్‌గా ఉండేలా కృషి చేస్తోందని చెప్పారు. తెలుగువారి సత్తాను ప్రపంచానికి పరిచయం చేసింది సీఎం చంద్రబాబేనని అన్నారు. ఆయన వయసు 75 ఏళ్లయినా 25 ఏళ్ల యువకుడిలా పనిచేస్తున్నారని చెప్పారు. వైఎస్సార్సీపీ హయాంలో చంద్రబాబును అరెస్ట్ చేసినప్పుడు ప్రవాసాంధ్రులంతా ఆయనకు మద్దతుగా నిలిచారని గుర్తుచేశారు. ఏపీలో డబులింజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ : "చాలా రాష్ట్రాల్లో డబులింజన్ సర్కార్లు ఉన్నాయి. కానీ ఏపీలో డబులింజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉంది. కేంద్ర ప్రభుత్వ సహకారం వల్లే విశాఖలో గూగుల్ డేటా సెంటర్ వచ్చింది. ఒక్క జూమ్‌కాల్‌తో ఆర్సెలార్ మిత్తల్ కంపెనీ ఏపీలో పెట్టుబడులకు అంగీకారం తెలిపింది. ఈ ప్రాజెక్టు కోసం చంద్రబాబు కోరగానే ప్రధాని మోదీ సహకరించారు. పవన్ కల్యాణ్ సహకారంతో ప్రభుత్వం ముందుకెళ్తోంది. అన్నిరంగాల్లో రాష్ట్రం నంబర్ వన్‌గా ఉండేలా కృషి చేస్తోంది. పోలవరం పనులు పూర్తిచేసి నీరందిస్తాం. రాష్ట్రానికి మేలు చేసే ఎలాంటి అవకాశాన్ని కూడా వదిలిపెట్టవద్దు.



ఆస్ట్రేలియా కంపెనీల్లో పనిచేసే తెలుగువారు ఏపీ అంబాసిడర్లలా పనిచేయాలి. మీ కంపెనీలు ఏపీలో పెట్టుబడులు పెట్టే అవకాశముంటే మాకు చెప్పండి అన్ని విధాలుగా సహకారం అందిస్తాం. పెట్టుబడుల కోసం పక్క రాష్ట్రాలతో చిన్న చిన్న యుద్ధాలు జరుగుతున్నాయి. నన్ను ఎన్నో మాటలు అంటున్నారు క్రీడాస్ఫూర్తితో ముందుకెళ్తున్నా. రాష్ట్రాలు పరస్పరం పోటీ పడితేనే భారత్ గెలుస్తుంది" అని లోకేశ్ చెప్పారు. ఆ అజెండాలో ఏపీని చేర్చాలి : అంతకుముందు ఆస్ట్రేలియా-ఇండియా సీఈవో ఫోరం డైరెక్టర్ మెక్ కేతో లోకేశ్ భేటీ అయ్యారు. ఏపీ ఇండస్ట్రియల్ క్లస్టర్లలో ఆస్ట్రేలియా పెట్టుబడులకు సహకరించాలని కోరారు. ఆస్ట్రేలియా-ఇండియా స్టేట్ ఎంగేజ్‌మెంట్ అజెండాలో ఏపీని చేర్చాలన్నారు. ఆస్ట్రేలియా-ఏపీ సీఈవో రౌండ్ టేబుల్ సమావేశానికి మద్దతు ఇవ్వాలన్నారు. "ఎనర్జీ, ఓడరేవులు, లాజిస్టిక్స్, డిజిటల్ రంగాల్లో ఏపీకి ఎన్నో ప్రత్యేకతలున్నాయి. తదుపరి సీఈవోల ఫోరం సెషన్‌లో ఏపీ భాగస్వామ్యాన్ని అనుమతించాలి. ప్రాధాన్యతా రంగాలు, పెట్టుబడికి సిద్ధంగా ఉన్న ప్రాజెక్టులను అక్కడ ప్రదర్శిస్తాం" అని తెలిపారు. రోడ్ షోలలో పాల్గొననున్న లోకేశ్ : అయితే లోకేశ్ నేటి నుంచి 24వ తేదీ వరకు ఆస్ట్రేలియాలో పర్యటించనున్నారు. 'స్పెషల్ విజిట్స్ ప్రోగ్రాం'లో పాల్గొనాల్సిందిగా ఆస్ట్రేలియా ప్రభుత్వం తరఫున ఆ దేశ హై కమిషనర్ ఆహ్వానం మేరకు ఆయన అక్కడ పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఆస్ట్రేలియాలోని విశ్వవిద్యాలయాల్ని సందర్శించి అధునాతన బోధనా పద్ధతుల్ని అధ్యయనం చేస్తారు. నవంబరు 14, 15 తేదీల్లో విశాఖలో జరిగే సీఐఐ భాగస్వామ్య సదస్సు విజయవంతం కోసం రోడ్ షోలలో పాల్గొననున్నారు. పలువురు పారిశ్రామిక వేత్తలు, పెట్టుబడిదారులతో చర్చలు జరిపి రాష్ట్రానికి ఆహ్వానించనున్నారు.

# విశాఖ సదస్సుపై సీఎం చంద్రబాబు కొత్త వ్యూహం...

మొదటి పేజీ తరువాయి

ఆదివారం అమరావతిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, ఉన్నతాధికారులు, ఈడీబీ అధికారులతో కలిసి సదస్సు నిర్వహణపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "సానుకూల పారిశ్రామిక విధానాలు ఉన్నప్పుడే వాణిజ్యం, పరిశ్రమలు పెట్టుబడులతో ముందుకు వస్తాయి. అప్పుడే రాష్ట్రంలో సంపద సృష్టి సాధ్యమవుతుంది. విశాఖ సదస్సును కేవలం పెట్టుబడులు ఆకర్షించే కార్యక్రమంగా చూడవద్దు. ఇది విజ్ఞానాన్ని పంచుకునే, భవిష్యత్ ప్రణాళికలను చర్చించుకునే ఒక మేధోమథన వేదికగా నిలవాలి" అని అన్నారు. ప్లీనరీ, బ్రేక్‌అవుట్ సెషన్ల ద్వారా వివిధ రంగాలపై లోతైన చర్చలు జరిగితే పరిశ్రమలకు, ప్రభుత్వానికి, అంతిమంగా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

### ఏపీ టూ ఏఐ నినాదంతో ముందుకు

రాష్ట్రంలో ఇటీవల గూగుల్ సంస్థ 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడితో డేటా ఏఐ హబ్ ఏర్పాటు చేసేందుకు ముందుకు రావడం శుభపరిణామమని చంద్రబాబు పేర్కొన్నారు. "గూగుల్ రాకతో విశాఖ నగరం ఒక హ్యాపెనింగ్ సిటీగా మారింది. ఈ స్ఫూర్తితో రాష్ట్రాన్ని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)కి చిరునామాగా మార్చాలి. 'వన్ ఫ్యామిలీ వన్ ఏఐ' తరహాలో 'ఏపీ టూ ఏఐ' నినాదాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి" అని అధికారులకు సూచించారు. ఈ సదస్సులో ఏఐ ఫర్ గుడ్, సెమీ కండక్టర్లు, అంతరిక్ష సాంకేతికత, డ్రోన్లు, ఎలక్ట్రానిక్స్, మెడ్‌టెక్, స్మార్ట్ మాన్యుఫ్యాక్చరింగ్ వంటి భవిష్యత్ తరహా అంశాలపై ప్రధానంగా దృష్టి సారించాలని ఆదేశించారు. వీటితో పాటు లాజిస్టిక్స్ రంగంలో రహదారులు, అంతర్గత జలరవాణా, కోల్డ్ స్టోరేజీలు, అగ్రిటెక్, రేర్ ఎర్త్ మినరల్స్, సర్క్యులర్ ఎకానమీ వంటి అంశాలను కూడా చర్చనీయాంశాలుగా చేర్చాలని స్పష్టం చేశారు. సదస్సుకు దేశ, విదేశీ పారిశ్రామికవేత్తలతో పాటు వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు, జాతీయ స్థాయి విశ్వవిద్యాలయాలు, ప్రముఖ విద్యాసంస్థల ప్రతినిధులను ఆహ్వానించాలని అన్నారు. దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ సదస్సును ఒక అంతర్జాతీయ స్థాయి కార్యక్రమంగా ఏపీ ప్రభుత్వం నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. సదస్సులో రాష్ట్రంలో అందుబాటులో ఉన్న వనరులు,



పెట్టుబడి అవకాశాలను వివరిస్తూ ప్రత్యేక ప్రజంటేషన్ సిద్ధం చేయాలని, 21వ శతాబ్దం భారత్‌దే అనే స్ఫూర్తిని అది ప్రతిబింబించేలా ఉండాలని సీఎం దిశానిర్దేశం చేశారు. సదస్సుకు హాజరయ్యే ప్రతినిధుల కోసం హోం స్టే వసతి కల్పించే అంశాన్ని కూడా పరిశీలించాలని సూచించడం గమనార్హం.

# బీఆర్ఎస్ ఓటమికి ధరణి చట్టమే కారణమన్న సీఎం రేవంత్

మొదటి పేజీ తరువాయి

ఎన్నికల సమయంలో హామీ ఇచ్చామని గుర్తుచేశారు. ఆ మాట ప్రకారమే, అధికారం చేపట్టిన వెంటనే ధరణిని రద్దు చేసి 'భూ భారతి' అనే కొత్త విధానాన్ని అమలులోకి తెచ్చామని ఆయన వివరించారు. ఉద్యోగ నియామకాల విషయంలోనూ గత ప్రభుత్వంపై సీఎం విమర్శలు గుప్పించారు. వారి హయాంలో టీజీపీఎస్సీ ఓ పునరావాస కేంద్రంగా మారిందని, ప్రశ్నాపత్రాలు జిరాక్స్ సెంటర్లలో లీక్ అయ్యేవని ఆరోపించారు. కానీ తమ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 60 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని తెలిపారు. కొందరు కావాలనే కోర్టుల్లో కేసులు వేసి నియామక ప్రక్రియను అడ్డుకుంటున్నారని, అయినప్పటికీ న్యాయపోరాటం చేసి అభ్యర్థులకు ఉద్యోగాలు ఇస్తున్నామని చెప్పారు. త్వరలోనే గ్రూప్-3, గ్రూప్-4 నియామకాలు కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా, లైసెన్సులు పొందిన కొత్త సర్వేయర్లను సీఎం అభినందించారు. చరిత్రలో భూమి కోసమే ఎన్నో యుద్ధాలు జరిగాయని, సర్వేలో చిన్న తప్పు జరిగినా ప్రజలు తిరగబడతారని హెచ్చరించారు. సర్వేయర్లందరూ బాధ్యతాయుతంగా పనిచేసి, రైతులకు అండగా నిలవాలని ఆయన సూచించారు.

### హైదరాబాద్ అభివృద్ధికి యాదవుల చేయూత అవసరం: సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ అభివృద్ధిలో యాదవులకు సముచిత స్థానం కల్పించడంతో పాటు, వారికి రాజకీయంగా మరింత ప్రాతినిధ్యం కల్పించేందుకు తన ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దశాబ్దాలుగా యాదవ సోదరులు ఎదురుచూస్తున్న సదర్ ఉత్సవాన్ని తమ ప్రభుత్వం అధికారికంగా రాష్ట్ర పండుగగా గుర్తించిందని ఆయన ప్రకటించారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఎన్‌టీఆర్ స్టేడియంలో ఘనంగా నిర్వహించిన సదర్ ఉత్సవ వేడుకలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హైదరాబాద్ నగర అభివృద్ధిలో యాదవ సమాజం పోషిస్తున్న పాత్ర ఎంతో కీలకమని అన్నారు. వారి సహకారంతోనే నగరాన్ని మరింత ముందుకు తీసుకెళ్లగలమని అభిప్రాయపడ్డారు. గత పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం సదర్ ఉత్సవాన్ని రాష్ట్ర పండుగగా గుర్తించడంలో విఫలమైందని ఆయన విమర్శించారు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే యాదవుల ఆకాంక్షను నెరవేర్చిందని తెలిపారు. "తెలంగాణ ప్రభుత్వంలో యాదవులది అత్యంత కీలకమైన పాత్ర. వారికి మరిన్ని అవకాశాలు కల్పించేందుకు పార్టీ అధిష్ఠానానికి సిఫార్సు చేస్తాను" అని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి యాదవులకు రాజకీయ అవకాశాలు కల్పించడంలో ముందుందని గుర్తుచేశారు. హైదరాబాద్ అభివృద్ధి, తెలంగాణ ప్రగతికి యాదవుల సహకారం ఎంతో అవసరమని, అందరం కలిసికట్టుగా ముందుకు సాగుదామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘాల నాయకులు, ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి ప్రకటనతో సదర్ ఉత్సవ ప్రాంగణంలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.

# మావోయిస్టులతో సంబంధాలు వెంటనే తెంచుకోవాలని స్పష్టీకరణ

మొదటి పేజీ తరువాయి



తెలంగాణలోని కొందరు రాజకీయ నాయకులకు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రమైన హెచ్చరిక జారీ చేశారు. మావోయిస్టులతో ఉన్న సంబంధాలను వెంటనే తెంచుకోవాలని, లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు ఆదివారం 'ఎక్స్' వేదికగా ఆయన ఓ పోస్ట్ చేశారు. "తెలంగాణ రాజకీయ నాయకులు దీనిని ఒక హెచ్చరికగా పరిగణించండి. వేదికలపై ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతూ, తెరవెనుక సాయుధ గ్రూపులకు అండగా నిలుస్తున్నారని ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు వెంటనే తమ సంబంధాలను వదులుకోవాలి. లేదంటే వారిని బట్టబయలు చేస్తాం. కేంద్ర దర్యాప్తు సంస్థల చర్యలు కేవలం మావోయిస్టు కేడర్‌తోనే ఆగిపోవు" అని బండి సంజయ్ తన పోస్ట్‌లో గట్టిగా హెచ్చరించారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా మార్గదర్శకత్వంలో అవినీతి, నేరాలు, తీవ్రవాద సంబంధాలను కాపాడుతున్న శక్తులను కేంద్రం కనికరం లేకుండా అణిచివేస్తుందని ఆయన తెలిపారు. "సమస్యలో భాగమైన వారు ఎంత పెద్దవారైనా సరే.. పక్కకు తప్పుకోండి. దేశ అంతర్గత భద్రత విషయంలో తప్పు వైపు నిలబడితే ఎంతటి ఉన్నత నాయకులైనా పతనం కాక తప్పదు" అని స్పష్టం చేశారు. ఇటీవల మహారాష్ట్రలో లొంగిపోయిన సీనియర్ మావోయిస్టు నేత, పొలిట్‌బ్యూరో సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ భూపతి చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో బండి సంజయ్ ఈ హెచ్చరిక చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. రూ.6 కోట్ల రివార్డు ఉన్న భూపతి, మరో 60 మంది కేడర్‌తో కలిసి అక్టోబర్ 15న మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఎదుట లొంగిపోయారు. తెలంగాణలోని కొందరు రాజకీయ నాయకుల రహస్య అండతో మావోయిస్టు పార్టీలోని ఒక వర్గం పనిచేస్తోందని భూపతి పోలీసులకు వెల్లడించినట్లు సమాచారం. అంతర్గత కలహాల వల్లే మావోయిస్టు పార్టీ విచ్ఛిన్నమవుతోందని, గిరిజనులు, పేదల కోసం పనిచేయాలన్న ప్రాథమిక సిద్ధాంతం నుంచి పార్టీ పక్కకు జరిగిందని కూడా ఆయన పేర్కొన్నారు. నక్సలిజం పతనమవుతోందని బండి సంజయ్ గతంలోనే వ్యాఖ్యానించారు. 2024 జనవరి నుంచి ఇప్పటివరకు 2,100 మంది మావోయిస్టులు లొంగిపోయారని, 1,785 మందిని అరెస్టు చేశామని, 477 మందిని మట్టుబెట్టామని ఆయన తెలిపారు. 2026 మార్చి 31 నాటికి దేశం నుంచి నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించడమే తమ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

# బిహార్ పాలిటిక్స్‌లో వారసుల జోరు- అన్ని పార్టీలది అదే పంథా!

బిహార్ రాజకీయాల్లో కీలకంగా మారిన వారసత్వ రాజకీయాలు- ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్న వారసులు ఎవరెవరో తెలుసా?

ఏ రాష్ట్రం చూసినా ఏమున్నది గర్వ కారణం !! ఎన్నికలు వచ్చాయంటే చాలు రాజకీయ నాయకులు తమ వారసులు లేదా కుటుంబ సభ్యులను పోటీలో నిలుపుతారు. వారసత్వ రాజకీయాలకు తెరలేపుతారు. త్వరలో అసెంబ్లీ పోల్స్ జరగనున్న బిహార్?లో కుటుంబ రాజకీయాల ప్రభావం కాస్త ఎక్కువే. అందుకు ఏ రాజకీయ పార్టీ అతీతం కాదని చెప్పాలి. కండబలం, ధనబలం కలిగిన నేతల వారసులకు అసెంబ్లీ టికెట్లను అన్నీ రాజకీయ పార్టీలు ఇచ్చాయి. బిహార్?లోని ప్రధాన పార్టీలకు కుటుంబ రాజకీయాలే ముఖ్య ఆధారంగా నిలుస్తోంది. ప్రముఖ రాజకీయ కుటుంబాల వారసులు ఈ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమయ్యారు. ఆ క్రమంలో బిహార్ ఎన్నికల బరిలోకి దిగుతున్న రాజకీయ వారసులు ఎవరు? ఈ విషయం గురించి ప్రధాన రాజకీయ పార్టీలు ఏం అంటున్నాయి? తదితర విషయాలు తెలుసుకుందాం.

రాఘోపూర్ నుంచి తేజస్వీ, తారాపూర్ నుంచి సామ్రాట్ చౌదరి

రాఘోపూర్ నుంచి ఆర్జేడీ తరపున తేజస్వి యాదవ్ (రాష్ట్రీయ జనతాదళ్ చీఫ్ లాలూ ప్రసాద్ చిన్న కుమారుడు, రాజకీయ వారసుడు), తారాపూర్ నుంచి బీజేపీకి చెందిన సామ్రాట్ చౌదరి (మాజీ మంత్రి శకుని చౌదరి కుమారుడు), రఘునాథ్ పుర్ నుంచి ఆర్?జేడీకి చెందిన ఒసామా షాహబ్ (గ్యాంగ్ స్టర్ నుంచి రాజకీయ నాయకుడిగా మారిన దివంగత మహ్మద్ షాబుద్దీన్ కుమారుడు) బరిలోకి దిగారు. ససారం నుంచి రాష్ట్రీయ లోక్ మోర్చాకు చెందిన స్నేహలత (ఆర్ఎల్ఎం అధినేత ఉపేంద్ర కుష్వాహా భార్య), ఝంఝార్ పుర్ నుంచి బీజేపీ తరఫున నీతీశ్ మిశ్రా (మాజీ సీఎం జగన్నాథ్ మిశ్రా కుమారుడు), ఇమామ్ గంజ్ నుంచి హెచ్ఏఎం తరఫున దీపా మాంఝీ (కేంద్రమంత్రి జితన్ రామ మాంఝీ కోడలు) పోటీలో ఉన్నారు. జన్? సురాజ్ పార్టీ తరఫున మోర్వా నుంచి జాగృతి ఠాకూర్ (లెజెండరీ సోషలిస్ట్ నాయకుడు కర్పూరి ఠాకూర్ మనవరాలు) పోటీలో ఉన్నారు. జేడీయూ తరఫున గైఘాట్ నుంచి కోమల్ సింగ్ (ఎల్?జేపీ ఎంపీ వీణా దేవి కుమార్తె) ఎన్నికల బరిలో దిగారు. జేడీయూ తరఫున నబీనగర్ నుంచి చేతన్ ఆనంద్ (ఎంపీ లవ్లీ ఆనంద్ కుమారుడు) తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. బీజేపీ తరఫున బంకిపుర్ నుంచి నితిన్ నబిన్ (బీజేపీ దివంగత నేత నబిన్ కిషోర్ సిన్హా కుమారుడు) బరిలో దిగారు. కమలం పార్టీ తరఫున దిఘా నుంచి సంజీవ్ చౌరాసియా (బీజేపీ సీనియర్ నేత గంగా ప్రసాద్ చౌరాసియా కుమారుడు) పోటీలో ఉన్నారు. ఆర్?జేడీ తరఫున షాపుర్ నుంచి రాహుల్ తివారీ (ఆర్?జేడీ సీనియర్ నాయకుడు శివానంద్ తివారీ కుమారుడు) తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. బీజేపీ తరఫున షాపుర్ నుంచి రాకేశ్ ఓజా (బీజేపీ సీనియర్ నేత విశేశ్వర్ ఓజా కుమారుడు), మొకామా నుంచి వీణా దేవి (ఆర్?జేడీ నేత సూరజ్ భాన్ సింగ్ భార్య), లాల్ గంజ్ నుంచి శివాని శుక్లా (ఆర్?జేడీ నేత మున్నా శుక్లా కుమార్తె) పోటీ చేస్తున్నారు. 'అన్ని పార్టీలు సైద్ధాంతిక, రాజ్యాంగ విలువలను పట్టించుకోవట్లేదు' రాజకీయ నేతల వారసులు, కుటుంబ సభ్యులు పాలిటిక్స్?లోని ప్రవేశించే విధానాన్ని చూస్తే, ఇప్పుడు అన్ని పార్టీలు సైద్ధాంతిక నిబద్ధతలు, రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య సూత్రాల గురించి పెద్దగా పట్టించుకోలేదని తెలుస్తోందని పట్నాలోని ఏఎన్ సిన్హా ఇన్ స్టిట్యూట్ ఆఫ్ సోషల్ స్టడీస్?కు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ వికాశ్ అభిప్రాయపడ్డారు. "తమవారు రాజకీయాల్లో స్థిరపడి ఉంటారు కాబట్టి వారసులు ఈజీగా పాలిటిక్స్?లోకి వచ్చేస్తున్నారు. వారసత్వ రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజలు తమ గొంతుకను వినిపించాలి. గత 77 ఏళ్లుగా బిహార్?లో విద్యకు ఎప్పుడూ ప్రాధాన్యత ఇవ్వకపోవడం వల్ల కూడా ఇది జరుగుతోంది" అని వికాస్ పేర్కొన్నారు. "రాజకీయ నేతల వారసులు రాజకీయాల్లోకి ప్రవేశించే

# వికలాంగుల సమస్యలకు అండగా.. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..



**అక్షర విజేత షాద్నగర్ :** షాద్ నగర్ ప్రభుత్వ హాస్పిటల్ లో వికలాంగులకు చికిత్స నిర్వహించుటకు కృషి వికలాంగులు స్థానిక ఎమ్మెల్యే ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు వికలాంగుల సదరం క్యాంపు ను షాద్ నగర్ ప్రభుత్వ హాస్పిటల్ లో నిర్వహించుటకు కృషి చేసిన మన స్థానిక ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ శంకర్ ను కలిసి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియచెయ్యడం జరిగింది . నియోజకవర్గ వికలాంగులు , మరియు డిఆర్డీఏ సిబ్బంది. ఇంతకు ముందు వికలాంగులు మీ. సేవలో స్లాట్ బుక్ చేసుకుంటే ఏరియా ఆస్పత్రికి కొండాపూర్ కు లేదా వనస్థలిపురం వెళ్లాల్సి ఉండేది ఇకనుండి ఆ ఇబ్బందులు ఉండవు . ఇక్కడనే షాదనగర్ ప్రభుత్వ హాస్పిటల్ లో నే స్లాట్ బుక్ చేసుకుని హాజరు కావచ్చును. ఇది నిరంతర ప్రక్రియ ప్రతి వారం వారం సదరం క్యాంపు ఉంటుంది.

# ఐకేపీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని దాసాయిగూడెం లో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఐకెపి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.రైతులు ప్రభుత్వ నిబంధన ప్రకారం తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ఏవైనా ఇబ్బందులు ఉంటే రైతులు తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగెళ్ల కర్ణాకర్ రెడ్డి, పిసిసి ఎస్సి సెల్ వైస్ చైర్మన్ చింతమల్ల రమేష్, టిఎంసి శ్వేత, సి ఓ ఉమారాణి, అధ్యక్షులు శిరీష, ఆర్ పి సైదమ్మ, కమిటీ సభ్యులు పద్మ, శాంతమ్మ, నిర్మల, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చీకటిని పారద్రోలే వెలుగుల పండుగ దీపావళి..

దీపాల కాంతులవలె ప్రతి ఇంటా వెలుగులు నిండాలి..

ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు

మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి..



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** చీకటిని పారద్రోలే వెలుగుల పండుగ దీపావళి అని.. దీపాల కాంతులవలె తెలంగాణలోని ప్రతి ఇంటా వెలుగులు నిండాలని ఆకాంక్షిస్తూ దీపావళి పండుగ సందర్భంగా ప్రజలందరికీ మాజీమంత్రి వర్యులు, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటామన్నారు. చీకటిని పారద్రోలే వెలుగుల పండుగతో తెలంగాణ లోనూ చీకట్లు తొలగి మళ్లీ అభివృద్ధితో వెల్లివిరియాలన్నారు. అగ్ని కొలువైన దీపాల వెలుగులు మనలో అజ్ఞానాంధకారాన్ని తొలగించి, చైతన్యాన్ని రగిలించాలన్నారు. అలాగే బాణసంచా పేల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని.. చిన్నపిల్లలను బాణాసంచాకు దూరంగా ఉంచాలని సూచించారు.

# పోలీస్ శాఖ తరపున దీపావళి శుభాకాంక్షలు

బాణసంచా పేల్చి సమయంలో జాగ్రత్తలు పాటించాలి.

అనుమతులు లేకుండా ఎక్కడపడితే అక్కడ క్రాకర్స్ అమ్మవద్దు.

ఎస్పి నరసింహ ఐపిఎస్, సూర్యాపేట జిల్లా



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** దీపావళి పండుగ పురస్కరించుకొని జిల్లా ప్రజలందరికీ పోలీస్ శాఖ తరపున పండగ శుభాకాంక్షలు తెలుపుతున్నాను సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ అన్నారు. ప్రజలు సంతోషంగా ఉత్సవాలు జరుపుకోవాలని సంప్రదాయ పండుగలు అందరూ కలిసిమెలిసి నిర్వహించుకోవాలని కోరారు. ఉత్సవాల పేరుతో ఇతరులను ఇబ్బందులకు గురి చేయొద్దని, మహిళలను గౌరవించాలని తెలిపారు. అధికారుల అనుమతి లేకుండా ఎక్కడపడితే అక్కడ బాణాసంచా విక్రయాలు చేయవద్దు అని కోరారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రమాదకర సంఘటనలను నివారించడంలో భాగంగా ఈ చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ పేర్కొన్నారు. బాణాసంచా తయారీదారులు, సరఫరాదారులు, విక్రయదారులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. జిల్లా ప్రజలందరూ కలిసిమెలిసి ప్రమాదాలకు దూరంగా ఉంటూ ఉత్సవాలు సురక్షితంగా, శాంతియుతంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ కోరారు.

# నా హయాములో వనపర్తి పట్టణాన్ని ప్రగతిపథం

రాబోయేది బి.ఆర్.ఎస్ ప్రభుత్వం.

ప్రతి పేదవారికి సొంతింటి కల నెరవేర్చడమే నా లక్ష్యం.

యువత అన్ని రంగాలలో ఎదిగేందుకు ప్రోత్సాహం.

మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి.



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** బి.ఆర్.ఎస్ పార్టీలో భారీగా చేరిన యువతకు స్వాగతం పలికిన మాజీ మంత్రి.సునీల్ వాల్మీకి ఆధ్వర్యములో 20వ వార్డు నుండి 50మంది యువకులు(కొంతమంది బి.జె.పి,కాంగ్రెస్)స్వచ్ఛందంగా బి.ఆర్.ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలలో బి.ఆర్.ఎస్ పార్టీకి అపూర్వ స్పందన లభిస్తుందని రాబోవు కాలములో బి.ఆర్.ఎస్ పార్టీ అధికారంలోకి రానుందని ఆయన స్పష్టం చేశారు.నా హయాములో పట్టణాన్ని ప్రగతిపథంలో నడిపించామని దశాబ్దాలుగా పెండింగ్లో ఉన్న రోడ్ల విస్తరణ పూర్తి చేశామని నేడు రోడ్లు ఆక్రమించుకుంటున్న పట్టించుకున్న నాథుడు లేకుండా పోయాడని మౌలిక వసతులు మంచినీటి,డ్రైనేజీ,విద్యుత్తు,అంతర్గత రోడ్లు,పార్కులు,చెరువులు అభివృద్ధి చేశామని వాటిని పరిరక్షించుకోలేని స్థితిలో నేటి పాలకులు ఉన్నారని అన్నారు. రాబోయే మన ప్రభుత్వంలో జాగలేని,ఇల్లు లేని పేదవారు ఉండకుండా కృషి చేస్తామని అన్నారు. 3200డబుల్ బెడ్ రూమ్స్ నిర్మిస్తే అందులో 1500బెడ్ రూమ్స్ పట్టణములో నిర్మించామని గుర్తు చేశారు.యువతకు స్వయం ఉపాధి,ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో ఎదిగేందుకు ప్రోత్సాహం అందిస్తామని అన్నారు.ప్రజల జీవన ప్రమాణాలు పెంచి కె.సి.ఆర్ సామాన్యులను హీరోలు చేస్తే రేవంత్ రెడ్డి విధ్వంస పాలనలో సామాన్యులు జీరోగా మిగిలారని ఆవేదన వ్యక్తం చేశారు.రాబోయే కాలంలో బి.ఆర్.ఎస్ ప్రభుత్వం వస్తుందని మళ్ళీ కె.సి.ఆర్ సంక్షేమ పాలన కొనసాగిస్తామని అన్నారు. పార్టీలో కోమరి.రాజశేఖర్ నాయుడు,శ్రీనివాసులు,అరుణ్,ఉందేకోటి. పరుష రాము,నాగరాజు,గోపి,తదితరులతో పాటు 50మంది యువకులు చేరారు. ఈ కార్యక్రమములో గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్ పలుస రమేష్ గౌడ్ నందిమల్ల అశోక్,నాగన్న యాదవ్, సూర్య వంశం.గిరి,హేమంత్ ముదిరాజ్,జోహెబ్ హుస్సేన్,రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీల రిజర్వేషన్స్ అమలు కాకపోవడానికి బిజెపి కారణం....

## సిపిఐ జిల్లా కార్యదర్శి జాతీయ కౌన్సిల్ సభ్యులు పాలమాకుల జంగయ్య



**అక్షర విజేత షాద్నగర్ :** బీసీల 42 శాతంరిజర్వేషన్స్ అమలు కాకపోవడానికి బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వమే కారణమని పాలమాకుల జంగయ్య విమర్శించారు. జిల్లేడు చౌదరిగుడా సిపిఐ విస్తృత కౌన్సిల్ సమావేశం తూంపల్లి చౌరస్తా లోని సిపిఐ మండల ఆఫీసులో మండల కార్యదర్శి జిల్లెల్ల వెంకటేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి సిపిఐ జిల్లా కార్యదర్శి జాతీయ కౌన్సిల్ సభ్యులు పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ బీసీలను మోసం చేస్తున్నది, హక్కులను కాలరాస్తున్నది బిజెపి ప్రభుత్వమేనని ఆయన మండిపడ్డారు. నాడు వీపీ సింగ్ ప్రధానమంత్రి గా ఉన్నప్పుడు మండల కమిషన్ ఏర్పాటు చేస్తే దాన్ని వ్యతిరేకంగా ఎల్ కే అద్వానీ దేశవ్యాప్తంగా ప్రచార యాత్ర చేపట్టి దాని అమలు కాకుండా నిలుపుదల చేయించాడని, నేడు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల కోసం 42% రిజర్వేషన్స్ అమలు చేయాలని అసెంబ్లీలో బిల్లు పెట్టి గవర్నర్ ఆమోదం కోసం పంపితే గవర్నర్ రాష్ట్రపతి ఆమోదానికి పంపితే రాష్ట్రపతి ఆమోదించకపోగా కేంద్రం నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలు కాకుండా నిలుపుదల చేసిందని ఇది జగమెరిగిన సత్యం అని ఆయన తెలియజేశారు. ఈ విషయం మేధావులకు రాజకీయ పార్టీలకు అన్నిటికీ కూడా అర్థమైంది కాని క్షేత్రస్థాయిలో ప్రజానీకానికి అర్థం కాని పరిస్థితి అన్నారు. ఈ యొక్క విషయంలోనే కాదు ఓబీసీ అభివృద్ధి విషయాలలో చాలా మేరకు బిజెపి ప్రభుత్వం ఇలాంటి వైఖరి ప్రదర్శిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పేరుకే బీసీ ప్రధానమంత్రి అని కానీ ఆయన పరిపాలన అంతా ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో సాగుతుందని ఆయన తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా 9వ షెడ్యూల్ చేర్చి జీవో విడుదల చేసి అమలు పరచాలని చూసిన బీసీలకు అది ఆశగానే మారిందని అందుకోసమే నిన్న రాష్ట్ర బంద్ బీసీ సంఘాలు పిలుపునిచ్చాయని దానికి సిపిఐ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించి ప్రత్యక్షంగా కూడా పాల్గొన్న పరిస్థితులు ఉన్నాయని ఆయన తెలిపారు. భవిష్యత్తులో బిజెపి ఆలంబిస్తున్న విధానాలపై క్షేత్రస్థాయిలో ప్రజలకు అర్థమయ్యే విధంగా పార్టీ శ్రేణులు తెలియజేయాలని ఆయన కార్యకర్తలకు హితబోధ చేశారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిందని అందులో కొన్ని మాత్రమే అమలు అవుతున్నాయని మిగతావి అమలు కావడం కోసం పార్టీ పరంగా పోరాటాలు నిర్వహించాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు బుద్దుల జంగయ్య మాట్లాడుతూ కాంట్రాక్టు బేసిక్ లో పనిచేస్తున్న కార్మికులకు ఎవరికి కూడా వేతనాలు రావడం లేదని పండుగల పూట పస్తులు పెడుతుంది కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామపంచాయతీ కార్మికులకు మూడు నెలలుగా వేతనాలు రావడం లేదు రిటైర్మెంట్ అయినా టీచర్లకు ఆయాలకు బెనిఫిట్స్ లేవు ఇక ఆశ వర్కర్ల పరిస్థితి అలాగే ఉంది ఏ రంగం కార్మికులను చూసుకున్న ఆగమ్య గోచరంగా ఉన్న పరిస్థితి, ఎమ్మెల్యేల జీతాల ఆపి అయినా పర్వాలేదు వెంటనే కాంటాక్ట్ బేసిక్ లో పనిచేస్తున్న కార్మికులకు అందరికీ వేతనాలు ఇవ్వాలని ఆయన రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 23న గ్రామపంచాయతీ కార్మికుల వేతనాల కోసం ఎంపీడీవో ఆఫీస్ దగ్గర ధర్నా నిర్వహించబోతున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బుద్దుల జంగయ్య కొందుర్గు మండల కార్యదర్శి భాగళ్ల నరసింహ జిల్లేడు చౌదరిగుడా మండల సహాయ కార్యదర్శులు కాళ్ల పురం బాలరాజ్, ఎండి షబ్బీర్ మండల కార్యవర్గ సభ్యులు వీరేశం, గోపాల్ అనిత, అనంత, ఎం కృష్ణ మండల కౌన్సిల్ సభ్యులు పద్మ రమేష్, సి యాదయ్య, రత్నయ్య జనసేన దల్ నాయకులు జి యాదయ్య జంగయ్య తదితరులు పాల్గొన్నారు...

# చెకపోస్ట్ లో అర్ధరాత్రి ఏసీబీ దాడులు



**అక్షర విజేత కృష్ణ :** రాష్ట్ర సరిహద్దు లో ఉన్న గుడెబాల్లూరు గ్రామ ఆర్టీవో చెక్ పోస్ట్ పై ఏసీబీ దాడులు జరిగినట్లు సమాచారం అధికారులు తనిఖీ చేసేటప్పుడు చెక్ పోస్ట్ లో లైట్లన్నీ ఆర్పేసి వెంట తెచ్చుకున్న టార్చ్ లైట్ వెలుతురులో కార్యాలయాన్ని తనిఖీలు నిర్వహించినట్లు తెలుస్తోంది. ఆ సమయంలో మోటార్ వెహికల్ అధికారి ప్రవీణ్ విధుల్లో ఉన్నట్లు సమాచారం. ఈ తనిఖీల్లో లేక్క చూపని దాదాపు రూ.30 వేల నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది అసమయంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ విధులు నిరహిస్తున్నారని అయితే ఏసీబీ అధికారులు తనిఖీలో పట్టుబడ్డ నగదు ఇతర వివరాలు తమకు చెప్పలేదు అని వారు తెలిపారు ఏసీబీ అధికారులు చెకపోస్ట్ కు కొద్దిగా దూరంగా వారు వచ్చిన వాహనాలను దూరంగా పార్కింగ్ చేసి నడిచి వచ్చినట్లు సమాచారం

# ఉప్పల్ డివిజన్ సమగ్ర అభివృద్ధికి కృషి

భరత్ నగర్ బురుజు గల్లి రూ.92లక్షలు తో జరుగుతున్న డ్రైనేజ్ నిర్మాణ పనులు..

పనులను పరిశీలించిన కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి..





**అక్షర విజేత, ఉప్పల్ :** మేడ్చల్ జిల్లా ఉప్పల్ మండల్ ఉప్పల్ డివిజన్ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నట్టుగా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.ఉప్పల్ డివిజన్ భరత్ నగర్ బురుజు గల్లి లో రూ. 92 లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు మరియు డ్రైనేజీలను నిర్మాణాలను పనులను ఆదివారం కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు.డివిజన్ లోని అన్ని కాలనీలలో సీసీ రోడ్లు, డ్రైనేజీలను నిర్మాణాలను చేస్తున్నట్టుగా ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి చెప్పారు.ఉప్పల్ డివిజన్ ను సమస్యలు లేని డివిజన్ గా, ఆదర్శ డివిజన్ గా తీర్చి దిద్దుతున్నట్టుగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈ రాజ్ కుమార్, సల్లా ప్రభాకర్ రెడ్డి,పాలడుగు లక్ష్మణ్ ,యేరా శ్రీనివాస్ ,సోమ బాలమణి,మోత్కూరి శ్రీహిత్ బాబీ ,జిత్తు రెడ్డి , కొత్త వంశీ , మేకల రామ్ రెడ్డి ,మేకల మధుసూదన్ రెడ్డి ,పిన్నిటి భూపాల్ రెడ్డి , కొత్త మలేష్ గౌడ్ , ధర్మ రెడ్డి ,దశరత్ కురుమ ,తమ్మాలి రాజు ,తమ్మాలి కిషోర్ ,పుల్ల ప్రభాకర్ , గొండి ప్రశాంత్ రెడ్డి , సుదుగు నవీన్ రెడ్డి ,ముత్తంగరి రామ్ , హరి యాదవ్ ,సోమ మలేష్ ,అడపా గౌతమ్ , బజార్ నవీన్ గౌడ్ , టైసిన్ ,బురుజు రవి , కేమిడి ఇంద్ర,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు:కలెక్టర్



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** దీపావళి పండుగను పురస్కరించుకుని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరి జీవితాల్లో కష్టాల కారుచీకట్లు తొలగిపోయి, చిరుదివ్వెల వెలుగుల వలే అనునిత్యం సుఖ సంతోషాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు. చిన్నా పెద్దా తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ ఎంతో ఉత్సాహంగా నిర్వహించుకునే దీపావళి పండుగను ప్రమాదాలకు ఆస్కారం లేకుండా తగిన జాగ్రత్తలు పాటిస్తూ, ఇంటిల్లిపాది ఆనందంగా జరుపుకోవాలని అభిలషించారు.

# దీపావళి సందర్భంగా మహిళలకు స్వీట్లు పంపిణీ



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** దీపావళి పండుగ సందర్భంగా లక్ష్మీపేట్ చిన్నారావు ఆధ్వర్యంలో మూసాపేట్ డివిజన్ గాంధీ బొమ్మ సమీపంలో మహిళా సోదరీమణులకు స్వీట్లు మరియు దీపాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టి. పి. సి. సి ఉపాధ్యక్షులు మరియు కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్ హాజరై మాట్లాడారు. సమాజం కోసం చిన్నారావు తన వంతు కృషి చేస్తూ పేద ప్రజలకు సహాయం చేయడం నిజంగా అభినందనీయమైన విషయం, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మార్పుకు దారి తీస్తాయి అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి అందేలా చూసే బాధ్యత కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలందరిదనీ అన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కాంగ్రెస్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు, తూము రజినీకాంత్, సప్పిడి భాస్కర్, ఎండీ చున్ను పాషా, తూము కొండల్, తూము సంతోష్, జోజమ్మ, పాషా తదితరులు పాల్గొన్నారు.

# చనిపోయిన మానస కుటుంబానికి ఎమ్మెల్యే భరోసా

10 లక్షల రూపాయలు ఆర్థిక సాయం చేయిస్తానని హామీ.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** లింగంపల్లి గ్రామంలో పంతంగి మానస 7 నెలల గర్భవతి మంచాల ప్రభుత్వ ఆసుపత్రిలో ఐరన్ ఇంజక్షన్ డాక్టర్లు నిర్లక్ష్యంగా ఇవ్వడంతో ఉస్మానియా ఆసుపత్రిలో తుది శ్వాస వదిలిన విషయము అందరికీ తెలిసిన విషయమే. ఆదివారం బాధ్యత కుటుంబము పంతంగి మధు తండ్రి బాలయ్య ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యేని కలవడంతో వెంటనే ఎమ్మెల్యే ఆ కుటుంబాన్ని ఓదార్చి అన్ని విధాల మీ కుటుంబానికి నేనున్నా అని బాధతో ఆ కుటుంబాన్ని ఓదార్చారు. వెంటనే మానస కుటుంబానికి రంగారెడ్డి జిల్లా కలెక్టర్, ఆర్డీవో సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే ప్రభుత్వము నుండి తప్పనిసరిగా ఆ బాధిత కుటుంబానికి 10 లక్షల రూపాయలు ఆర్థిక సాయం చేయిస్తానని హామీ ఇచ్చారు. ఆ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు, డబల్ బెడ్ రూమ్ ఇల్లు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగము పంతంగి మధుకు ఇస్తూ చనిపోయిన మానస కుమారుడికి చదువు నిమిత్తము పూర్తిగా సహాయ సహకారాలు ఎమ్మెల్యే రంగారెడ్డి చూసుకుంటానని చనిపోయిన కుటుంబాన్ని ఓదార్చి భరోసా ఇచ్చాడు.

# అంగరంగ వైభవంగా శ్రీ శృంగేరి శంకరమఠం శ్రీ లలితా చంద్రమౌళీశ్వర ఆలయ ప్రతిష్టాపన

ఘనంగా శిఖర మహా కుంభాభిషేక మహెూత్సవం

హాజరైన నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే, ముధోల్ ఎమ్మెల్యే







**అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి :** శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఆశ్వీయుజ కృష్ణ ఏకాదశి నుండి త్రయోదశి వరకు ఈనెల 17 నుండి 19వరకు బాసరలోని శ్రీ శృంగేరి శంకరమఠం వారిచే నిర్వహించబడిన శ్రీ లలితా చంద్రమౌళీశ్వర ఆలయ ప్రతిష్ఠా శిఖర మహా కుంభాభిషేక మహెూత్సవం భక్తి, ఆధ్యాత్మికత సాంస్కృతిక వైభవంతో ఘనంగా ముగిసింది. ఆదివారం ఉదయం 8:30 గంటలకు, శ్రీశ్రీశ్రీ జగద్గురు విధుశేఖర భారతీ మహాస్వామి సన్నిధానం వారు తమ అమృతహస్తములతో శ్రీ లలితా చంద్రమౌళీశ్వర స్వామి వారి ప్రతిష్ఠా శిఖర మహా కుంభాభిషేకం నిర్వహించారు. ఈ పవిత్ర ఘట్టం సందర్భంగా వేదఘోషాలు, మంత్రోచ్చారణలు, హెూమాలు, పూర్ణాహుతులతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మికతతో నిండిపోయింది. ఈ మహెూత్సవంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ ముధోల్ ఎమ్మెల్యే శ్రీ రామారావు పటేల్ ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొని జగద్గురువుల దివ్య ఆశీర్వచనాలను స్వీకరించారు. ఈ మూడు రోజుల మహెూత్సవంలో రాష్ట్రం నలుమూలల నుండి వేలాది మంది భక్తులు పాల్గొని దైవదర్శనం పొందారు. ఈ సందర్భంగా శృంగేరి శంకరమఠం – బాసర ట్రస్ట్ సభ్యులు, వేదపండితులు, ప్రజాప్రతినిధులు వివిధ ప్రాంతాలనుంచి విచ్చేసిన భక్తులు, మహిళలు, స్థానిక భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి పాల్గొన్నారు. ట్రస్ట్ సభ్యులు ఈ మహెూత్సవాన్ని విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన అన్ని వర్గాల వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. నిర్వహించబడిన శ్రీ లలితా చంద్రమౌళీశ్వర ఆలయం బాసర పుణ్య క్షేత్రమైన శ్రీ సరస్వతి దేవి ఆలయం సమీపంలో గోదావరి నదీ తీరాన వెలసిన ఈ ఆలయం భక్తలను ఎంతగానో ఆకట్టుకుంది. బాసర గోదావరి నది పరిసరాలు పచ్చదనం గోదావరి నదీ భక్తులకు ఆకట్టుకుంటోంది.

# ఎంబీబీఎస్ సీటు సాధించిన మేకల లిఖితకు ఘన సన్మానం

పిట్టల నాగేశ్వరరావు గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా ప్రెసిడెంట్.







**అక్షర విజేత ఖమ్మం:-** గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం సభ్యుడు మేకల శంకర యాదవ్ కూతురు మేకల లిఖిత ఎంబిబిఎస్ సీటు సాధించిన సందర్భంగా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఖమ్మం కార్యాలయం లో జిల్లా అధ్యక్షులు పిట్టల నాజేశ్వరరావు ఆద్వర్యంలో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఎగ్జిక్యూటివ్ "గోల్కొండ. వీరన్నా జిల్లా ఉపాధ్యక్షులు . సుదర్శన్ కురవి మండల అత్మడోలు. పొన్నెబోయిన. సురేంద్ రఘూల్ మండల సెక్టటరీ రెడ్డిపాల్ల వెంకటేశ్వర్లు, మరియు ఉపేందర్, తిరపయ్య, మల్లేశ యాహూబ్ నల్లెల్ల, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** రైతులు మార్కెట్‌కు తీసుకువచ్చిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని దుబ్బ తండలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐకెపి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. భారత దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో శ్రీరాంసాగర్ గోదావరి జలాలు వస్తున్నాయి అంటే అది కేవలం దివంగత నేత రాంరెడ్డి దామోదర్ రెడ్డి వలనే రైతులకు గుర్తు చేశారు. రైతులు తేమలేని ధాన్యాన్ని తీసుకొచ్చే విధంగా నిర్వాహకులు చూడాలని తెలిపారు.కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగెళ్ల కర్ణాకర్ రెడ్డి, పిసిసి ఎస్సి సెల్ వైస్ చైర్మన్ చింతమల్ల రమేష్, 4వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరావత్ నాగు నాయక్,టిఎంసి శ్వేత, సి ఓ ఉమారాణి, ఆర్ పి ఎల్లోరా, రైతులు రవి, రమేష్, వెంకన్న, పాండు, చందు, వీరు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద శంకరంపేట్ సర్పంచ్ బరిలో గంగారెడ్డి



**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్ :** మెదక్ జిల్లా పెద్ద శంకరంపేటలో సర్పంచ్ పదవికి కదలికలు వేగం పుంజుకున్నాయి. ఈ సారి సాధారణ మహిళా విభాగం కింద సర్పంచ్ స్థానం జనరల్ మహిళా రిజర్వ్ కావడంతో, కాంగ్రెస్ పార్టీలో అంతర్గత చర్చలు చురుకుగా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ మండల టౌన్ అధ్యక్షులు గంగారెడ్డి బరిలోకి దిగేందుకు సన్నాహాలు ప్రారంభించారు. ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం అహర్నిశలు కష్టపడిన కార్యకర్తలకు అవకాశం ఇవ్వకుండా, కొత్త వారిని ముందుకు తేవడం సరైంది కాదని ఆయన వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీకి నా ఆత్మీయ నమ్మకం ఉంది. ఎన్నో ఏళ్లుగా గ్రామస్థాయిలో పార్టీ జెండా ఎగరేస్తూ, కష్టకాలంలో కూడా వెనుకడుగు వేయలేదు. ఈసారి కూడా పార్టీ ఆశీసులతో, ఎంపీ సురేష్ షెట్కర్ మద్దతుతో సర్పంచ్ బరిలో నిలుస్తాను, అని గంగారెడ్డి తెలిపారు. కాంగ్రెస్ నాయకత్వం తన నిబద్ధతను గుర్తించి, పార్టీ టికెట్ ఇవ్వాలని ఆయన ఆకాంక్ష వ్యక్తం చేశారు. గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు గంగారెడ్డి అభ్యర్థిత్వానికి ఇప్పటికే మద్దతు తెలుపుతున్నట్లు సమాచారం.స్థానిక రాజకీయ వర్గాలు చెబుతున్నట్లుగా, గంగారెడ్డి బరిలోకి రావడం వల్ల కాంగ్రెస్ పార్టీకి కొత్త ఊపిరి పోసే అవకాశం ఉంది. గత ఎన్నికల్లో గంగారెడ్డి చూపిన చురుకుదనం, ప్రజల్లో ఉన్న పరిచయం ఈసారి ఆయనకు బలం కానుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## మొరం టిప్పర్ పట్టివేత



**అక్షర విజేత కృష్ణ :** కృష్ణ మండలకేంద్రంలో ఎస్సై నవీద్ మరియు సిబ్బంది అంతర్జాతీయ రహదారి పై వాహనాలను తనిఖీ చేస్తుండగా హిందూపూర్ శివారు లో ఒక టిప్పర్ TS06UC5096 అనుమానాస్పదంగా తిరుగుతుండగా ఆపి తనిఖీ చేయగా ఆ టిప్పర్ నిండా మొరం ఉన్నది, అనుమతులు లేకుండగా మొరం తరలిస్తుండగా అట్టి టిప్పర్ ను స్టేషన్ కు తరలించి,డ్రైవర్ మరియు ఓనర్ మద్దూరు వెంకటేష్ సన్నాఫ్ మారెప్ప గ్రామం గూడెబల్లూరు మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు కృష్ణ ఎస్ ఐ నవీద్ తెలిపారు ఈ కార్యక్రమం లో ఎ ఎస్ ఐ సురేందర్ బాబు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం శ్రీనగర్ కాలనీలోని పోలింగ్ స్టేషన్ నంబర్లు 304 మరియు 305 పరిధిలో ఉన్న శాలివాహన నగర్ విష్ణు స్పెండర్ అపార్ట్‌మెంట్‌లో మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అపార్ట్‌మెంట్ వాసులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మాగంటి గోపీనాథ్ సేవలను కొనసాగించేందుకు ఆయన సతీమణి మాగంటి సునీత గోపీనాథ్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్నారని గుర్తుచేశారు. ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి ఆమెను గెలిపించాలని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విష్ణు స్పెండర్ అపార్ట్‌మెంట్ వాసులు ధీరజ్, సురేంద్రనాథ్, మురళి, అమరేష్, రోహిత్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు జేపీసీ వెంకన్న, మేకల రాము యాదవ్, చిన్న యాదవ్, జనార్ధన్, నవీన్ యాదవ్, పిట్టల శ్రీనివాస్, రాజు, ప్రసన్న రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డిసిఎంఎస్ ఆధ్వర్యంలో

### ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**అక్షర విజేత: చిగురుమామిడి :** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని ముదిమాణిక్యం గ్రామంలో రైతు వేదిక వద్ద డిసిఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసిల్దార్ ముద్దసాని రమేష్,ఎంపీడీవో విజయ్ కుమార్ ,హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కొనుగోలు కేంద్రనికి నాణ్యమైన వడ్లను తీసుకొచ్చి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలన్నారు. ఏ గ్రేడ్ వరిధాన్యం ధర 2389, సాధారణ వడ్డకు 2369 సన్న వడ్లకు 500రూపాయల బోనస్ ప్రభుత్వం అందిస్తుందని వారు తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని నిర్వాకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి కుతుబుద్దీన్,డిసిఎంఎస్ నిర్వాహకులు చీల లక్ష్మారెడ్డి ,పాల కేంద్రం అధ్యక్షులు బండి అది రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇతర రైతులు,హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

## బండ్ల గణేష్ ఇంట దీపావళి సెలబ్రేషన్స్..

### చిరంజీవి, వెంకటేష్, హరీష్ శంకర్, అనిల్ సందడి..



**అక్షర విజేత షాద్నగర్ :** ప్రతీ ఏడాదిలాగే ఈసారి కూడా బండ్ల గణేష్ తన ఇంట్లో 'బండ్ల దివాళీ 2025' పేరుతో గ్రాండ్ పార్టీ ఇచ్చారు. మెగాస్టార్ చిరంజీవి, విక్టరీ వెంకటేష్ తో పాటు పలువురు స్టార్ హీరోలు, దర్శకులు హాజరయ్యారు. దర్శకుడు హరీష్ శంకర్, అనిల్ రావిపూడి రాక అందరినీ ఆశ్చర్యపరిచింది. దాదాపు 20 మంది డైరెక్టర్ అనేకమంది ఆర్టిస్టులు ఈ కార్యక్రమానికి హాజరవడం విశేషం. టాలీవుడ్ నటుడు, నిర్మాత బండ్ల గణేష్ ప్రతీ ఏడాది దీపావళి పండగను చాలా గ్రాండ్ గా సెలబ్రేట్ చేసుకుంటారు. ఎప్పటిలాగే ఈ సంవత్సరం కూడా తన ఇంట దీపావళి వేడుకలు నిర్వహించారు. 'బండ్ల దివాళీ 2025' పేరుతో పార్టీ ఏర్పాటు చేసి ఈసారి ఇండస్ట్రీ మొత్తాన్ని ఆహ్వానించారు. ఆయన ఆహ్వానం మేరకు పలువురు సినీ ప్రముఖులు సంబరాల్లో పాల్గొన్నారు. స్టార్ హీరోలు, అగ్ర దర్శకులు, కుర్ర హీరోలు, అగ్ర నిర్మాతలు బండ్ల ఇంట్లో సందడి చేశారు. మెగాస్టార్ చిరంజీవి, విక్టరీ వెంకటేష్ వంటి ఇద్దరు టాలీవుడ్ సీనియర్ హీరోలు బండ్ల గణేష్ దీపావళి సెలబ్రేషన్స్ లో పాల్గొన్నారు. చిరుకి ఎదురెళ్లి ఆయన కాళ్లకి నమస్కరించారు బండ్ల గణేష్..

## డీసీసీ అధ్యక్షుల ఎన్నికకు ప్రజాభిప్రాయ సేకరణ సమావేశం





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని తూలిప్స్ గ్రాండ్ హోటల్ లో డీసీసీ అధ్యక్షుల ఎన్నిక నేపథ్యంలో ప్రజాభిప్రాయ సేకరణ సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చల్ల నరసింహారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ ఇంచార్జ్ రాబర్ట్ బ్రూస్ హాజరయ్యారు. ప్రత్యేక అతిథిగా టీజీ క్యాబ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య హాజరై సభను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరచడంలో ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త సక్రియంగా ముందుకు రావాలి. గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతం చేయడమే ప్రధాన లక్ష్యం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ తీగల అనిత రెడ్డి, నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రధాన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ



**అక్షర విజేత ఖమ్మం:-** రాష్ట్ర ప్రజలకు బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా దీపావళి జరుపుకోవడం మన సంప్రదాయమన్నారు. కుల, మత, వర్గాలకు అతీతంగా అందరినీ ఏకం చేసే పండుగ దీపావళి అని పేర్కొన్నారు. ప్రతి ఇంటా ఈ దీపావళి ఆనంద దీపావళి కావాలని అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని నామ ఆకాంక్షించారు. దీపావళి సందర్భంగా టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రజలకు నామ సూచించారు. ఈ దీపావళి ప్రజలందరికీ సర్వ శుభాలు, శాంతి సౌభాగ్యాలు ప్రసాదించాలని నామ ఆ భగవంతుని ప్రార్థించారు.

## లక్ష్మపూర్ మాజీ సర్పంచ్ కొలిచెలిమే స్వామిని పరామర్శించిన మాజీ మంత్రి హరీష్ రావు



**అక్షర విజేత గజ్వేల్ :** గజ్వేల్ పట్టణంలోని ఆర్ అండ్ ఆర్ కాలనీ లక్ష్మపూర్ మాజీ సర్పంచ్, కొలిచెలిమే స్వామి తండ్రి మల్లయ్య 78 గత వారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర మాజీ మంత్రి హరీష్ రావు, ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి పరామర్శించారు.మల్లయ్య మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. వారితోపాటు మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి,ఏఎంసి మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మార్కంటి కనకయ్య, బొగ్గుల చందు, లక్ష్మా పూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు కుంటికూర చంద్రం సీనియర్ నాయకులు వంగ బిక్షపతి గౌడ్, పి.పర్శరాములు, బి.పర్శరాములు, చెన్నై యాద గౌడ్,దావత్ శ్రీనివాస్, పి.నవీన్ టీ.కిష్టయ్య పి.నాగరాజ్ పి.స్వామి, పి.మల్లేశం,జె.రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఊటుకూరు - గాదేపాడు ఆర్టీసీ సర్వీసును కొనసాగించాలి




**అక్షర విజేత కామేపల్లి:-** కామేపల్లి ఊటుకూరు ఎర్రబోడు మాణిక్యారం గాదేపాడు టి ఎస్ ఆర్ టి సి బస్ సర్వీస్ గత రెండు నెలలుగా సర్వీస్ బస్ కొనసాగడం లేదు దీనివలన ఈ గ్రామ ప్రజలు మహిళలు స్కూల్ విద్యార్థులు కాలేజీ స్టూడెంట్స్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళ ఉచిత బస్ సర్వీసును మహిళా ప్రయాణికులు వినియోగించుకోలేక పోతున్నారు కావున ఆర్టీసీ అధికారులు సకాలంలో స్పందించి ఊట్కూరు గాదేపాడు సర్వీసు కొనసాగించాలని కోరుకుంటున్నారు. ఇట్టి ఆర్టీసీ సర్వీస్ ను తక్షణమే పరిష్కరించాలని ఎం ఎస్ ఎస్ డిమాండ్ చేశారు.

## మంగళ గూడెం స్మశాన వాటికలో ఏర్పాటు చేసిన చేతిపంపును ప్రారంభించిన కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్ం



**అక్షర విజేత ఖమ్మం :** రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి. సూచనలతో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి నిధులతో మంగళ గూడెం గ్రామంలోని హిందూ స్మశాన వాటికలో ఏర్పాటు చేసిన చేతిపంపును కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా..స్థానిక కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలతో కలిసి మాట్లాడుతూ.. మంత్రి పొంగులేటి , ఎంపీ రఘురాం రెడ్డి స్థానిక సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ.. పల్లెలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వీరెల్లి ప్రసాద్, కన్నేటి అనిల్, భోజడ్ల వెంకటయ్య, ఉసికల కాటయ్య, కొప్పుల నాగేశ్వరరావు, వేము శ్రీను, వీరెల్లి సత్యనారాయణ, చంద్ర గాని వెంకన్న, రావుల నరసింహారావు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## రేజ్లింగ్ క్రీడాకారులకు సన్మానం



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** 69వ హైదరాబాద్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జియాగూడలో నిర్వహించిన అండర్-17 రేజ్లింగ్ పోటీల్లో న్యూ బోయినపల్లి విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ చైర్మన్, బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ విజేతలను ఘనంగా సన్మానించారు. రజత పతకం సాధించిన జ్యోతి రాజ్, కాంస్య పతకాలు సాధించిన రాంచరణ్, ప్రణీత్ కుమార్ లకు శాలువాలు కప్పి సత్కారం అందజేశారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ రేజ్లింగ్ క్రీడలో ప్రతిభ కనబరుస్తున్న యువ క్రీడాకారులు భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించి తెలంగాణకు గౌరవం తీసుకురావాలని ఆశిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో రేజ్లింగ్ కోచ్ సాయిబాబా యాదవ్, దుర్గయ్య, వాసు గౌడ్, కరణ్ సింగ్, వెంకటేష్, సత్యనారాయణ, యాదగిరి, మధు, సురేష్, బచ్చన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### నూతన అక్రిడేషన్ల జారీ ప్రక్రియ వెంటనే చేపట్టాలి


### మెదక్ జిల్లా టీఎస్ జెఏ ప్రెస్ క్లబ్ లో పాల్గొని మాట్లాడిన

### రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి




**అక్షర విజేత మాసాయిపేట :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మీడియా రంగంలో కొనసాగుతున్న జర్నలిస్టుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అదేవిధంగా నూతన అక్రిడేషన్ల జారీ ప్రక్రియ జాప్యం చేయకుండా వెంటనే ఇవ్వాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూర్ యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మెదక్ జిల్లా కేంద్రంలో (టీఎస్ జెఏ మెదక్ జిల్లా (ప్రెస్ క్లబ్) కార్యాలయంలో ఏర్పాటు చేసిన అసోసియేషన్ సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రస్తుతం 24 వేల మందికి మాత్రమే అక్రిడేషన్లు కార్డులు ఉన్నాయని ఇంకా పదివేల మందికి పైగా అక్రిడేషన్లు ఇవ్వాల్సి ఉందని వాటిని వెంటనే జారీ చేయాలని కోరారు.అర్హులైన ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకు ప్రభుత్వ గుర్తింపు కార్డులతో పాటు పోలీస్ భరోసా కార్డులు ఇందిరమ్మ ఇండ్లు ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరారు.గత నాలుగు సంవత్సరాలుగా తాము జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తున్నామని రాష్ట్రంలో ఉన్న ప్రతి జర్నలిస్టు యూనియన్లకు అతీతంగా సమస్యల పరిష్కారం కోసం ఐక్యమత్యంగా ఉండి ఉద్యమించాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా అన్ని జిల్లా కేంద్రాలలో నియోజకవర్గ కేంద్రాలలో జర్నలిస్టుల ఆత్మగౌరవ భవనాలు ప్రెస్ క్లబ్ భవనాలు నిర్మించాలన్నారు. జర్నలిస్టులపై దాడులు జరగకుండా ప్రభుత్వం చూడాలని కోరారు.మెదక్ జిల్లా అధ్యక్షుడు చేపూరి సాయిబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొగ్గుల శివశంకర్ కార్యవర్గ సభ్యులు నాగరాజు తిరుమలేష్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ తీగలకి తగలడంతో వ్యక్తి మృతి



**అక్షర విజేత,చేవెళ్ల :** చేవెళ్ల మండలం, బస్తెపూర్ గ్రామంలో కరంటు షర్ట్ తగిలి వ్యక్తి మృతి చెందిన ఘటన చేవెళ్ల ఎస్ఐ శిరీష తెలిపిన వివరాల ప్రకారం మొహమ్మద్ యూసఫ్ తండ్రి లేట్ జైనోద్దీన్ వయసు 52 సం. గ్రామం పులుసు మామిడి వికారాబాద్ జిల్లా తన కొడుకు క్లినర్పనిచేస్తూ గత కొంతకాలంగా చేవెళ్ల లో ఉంటు మొహమ్మద్ జహంగీర్ డ్రైవర్ దగ్గర బొలెరో బండి క్లీనర్గా పని చేస్తున్నాడు అయితే తేదీ శనివారం నాడు సాయంత్రం సుమారు 06: 30 నిముషాల సమయంలో డ్రైవర్ జాంగిర్ కి బస్తేపూర్ గ్రామం నుండి కొత్తిమీర తీసుకుపోవడానికి గిరాకీ వచ్చినది దాంతో డ్రైవర్ జహంగీర్ మరియు క్లీనర్ జహంగీర్ ఇద్దరు కలిసి బస్తీపూర్ లో గల అంబారెడ్డి యొక్క పొలంలో కత్తిరించిన కొత్తిమీర బాక్స్ ల లో నింపి బొలెరో %ు+07ు% 6414 లో లోడ్ చేసిన తర్వాత బొలెరో బండిపై క్లీనర్ అయిన మొహమ్మద్ జాంగిర్ ప్లాస్టిక్ కవర్ కప్పుతుండగా అక్కడ ప్రమాదవశత్తు జాంగిర్ యొక్క చెయ్యి కరెంట్ తీగలకి తగలడంతో కరెంట్ షాక్ కి గురిఅయినాడు వెంటనే అప్రమత్తం అయిన డ్రైవర్ క్లీనర్ జహంగీర్ ని తక్షణమే చేవెళ్ల గవర్నమెంట్ హాస్పిటల్ కి చికిత్స నిమిత్తం తరలించగా అక్కడ డ్యూటీ డాక్టర్లు పరిశీలించి చనిపోయాడని నిర్ధారించడం జరిగిందని. తన కొడుకు ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి చనిపోయినాడు అని తెలిపారు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వటంతో పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు

# గ్రామీణ వైద్యుని కూతురు లిఖితకి ఘన సన్మానం

గ్రామీణ వైద్యుడు మేకల శంకర్ కూతురు లిఖిత ఎంబీబీఎస్ లో సీట్ సాధించటం హర్షనీయం

ఎంబీబీఎస్ లో సీట్ సాధించిన లిఖితను సన్మానించిన గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం నేతలు

లిఖిత ఒక గొప్ప పేరుగాంచిన డాక్టర్ కావాలని ఆకాంక్ష

ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు.





**అక్షర విజేత ఖమ్మం:-** గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం సభ్యుడు మహబూబాబాద్ జిల్లా సీరోల్ మండల పరిధిలోని కాంపల్లి గ్రామ గ్రామీణ వైద్యుడు మేకల శంకర్ కుమార్తె చిరంజీవి లిఖిత ఎంబిబిఎస్ లో సీట్ సాధించిన సందర్భంగా ఖమ్మం పట్టణంలోని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో ఆదివారం ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు పిట్టల నాగేశ్వరావు ఆధ్వర్యంలో చిన్నారి లిఖిత కు శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరావు మాట్లాడుతూ మారుమూల పల్లెలో ఒక సాధారణ కుటుంబంలో జన్మించి కష్టపడి చదువుకొని ఎంబిబిఎస్ లో సీట్ సాధించటం హర్షించదగ్గ విషయం అన్నారు. కుమారి లిఖిత భవిష్యత్తులో మరెన్నో గొప్ప చదువులు చదివి ఉన్నత స్థితికి ఎదగాలని ఆకాంక్షించారు.అలాగే కూతురిని ఆహార్నిశలు శ్రమించి చదివించిన తల్లిదండ్రుల సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు. నారపోగు సుదర్శన్, జిల్లా కమిటీ సభ్యులు గోల్కొండ వీరన్న,కురవి మండల అధ్యక్షులు పొన్నేబోయిన సురేందర్, మండల నాయకులు కొత్తూరు యాకుబ్,నల్లెల్ల శ్రీనివాస్ వెంకటేశ్వర్లు,మల్లేష్, ప్రశాంతి మధు ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# కారు దిగి హస్తం గూటికి చేరిన బిఆర్ఎస్ నాయకులు

బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం కల్పిస్తాం కె ఎల్ ఆర్

పేదల సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యం , బీసీ రిజర్వేషన్లపై బిజెపి ని నిలదీయండి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి





**అక్షర విజేత మహేశ్వరం :** బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదనలు పంపిస్తే,ఢిల్లీ బీజేపీ నాయకత్వం అడ్డుకుంటుందని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, ఆరోపించారు. తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో లేమూరు గ్రామం నుంచి బీఆర్ఎస్ కు చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్ లో చేరారు. వారందరికీ సముచిత స్థానం కల్పిస్తామని. కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు కేఎల్ఆర్.ఈ సందర్భంగా కిచ్చన్నగారు మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం కల్పిస్తే,బీజేపీ కుట్రలు చేస్తోందని మండిపడ్డారు. గ్రామాల్లో బీజేపీ నాయకులు తిరిగితే బీసీ రిజర్వేషన్లపై నిలదీయాలని లక్ష్మారెడ్డి,ఆయా సంఘాలను కోరారు. కందుకూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లేమూరు గ్రామ ప్రశాంత్ రెడ్డి, గుర్రం పద్మ జంగయ్య, ఢిల్లీ శ్రీధర్, ఆధ్వర్యంలో హస్తం గూటికి చేరారు బీఆర్ఎస్ నాయకులు. బీఆర్ఎస్ నుంచి సీనియర్ నాయకులు దప్పు పోచయ్య, యాదాం జంగయ్య, మున్నర శ్యామ్ కుమార్, గంగిరి గణేష్, చిన్నగల యాదగిరి, మంచాల ప్రశాంత్ సహా కాంగ్రెస్ లో చేరారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల నాయకులు బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ చాకలి యాదయ్య, ప్రభాకర్ రెడ్డి సహా పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# దుష్ట శిక్షణ, శిష్ట రక్షణకు ప్రతీక దీపావళి

జగతిని జాగృతం చేసే చైతన్య దీపుల శోభావళి...

ప్రతి ఇంటా ఆనంద దివ్వెలు వెలగాలి...

ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి...



**అక్షర విజేత, ఉప్పల్ కాప్రా :** మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలుపుతూ దీపావళి పండుగ దుష్ట శిక్షణకు, శిష్ట రక్షణకు ప్రతీకగా నిలుస్తుందని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు.నరకాసురుని ఆగడాలను భరించలేక దేవతలు శ్రీకృష్ణ సత్యభామలను ఆశ్రయించగా, సత్యభామ సమేతంగా శ్రీకృష్ణుల వారు అశ్వయుజ చతుర్ది నాడు యుద్ధంలో నరకాసురుని వధించి లోకానికి వెలుగులు నింపారన్నారు. నరకాసురుని అంతమొందించిన చతుర్దశిని నరకచతుర్దశి గా సంతోషంగా వ్రజలు జరుపుకుంటారన్నారు. జ్ఞానానికి, ఆనందానికి, వికాసానికి, విజయానికి ప్రతిరూపం దీపావళి అని అన్నారు. జగతును జాగృతం చేసే చైతన్య దీపుల శోభావళిగా దీపావళి నిలుస్తోందన్నారు. ఎన్నో విజయోత్సవ చరిత్రలను కలిగిన దివ్య చరితావళి ఇది అని, ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం, సకల శుభాలు కలగాలని ఆయన ఆకాంక్షించారు. ప్రతి ఇంటా ఆనందపు కాంతులు వెదజల్లాలని, అజ్ఞానాంధకారాలు తొలగి విజ్ఞాన దీపులు వెలగాలని ఆయన ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఉప్పల్ ప్రజలందరికీ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హృదయపూర్వకంగా దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

# శ్రీ శోభ డెంటల్ ఇంప్లిమెంట్ సెంటర్ ను ప్రారంభించిన అందెల శ్రీరాములు యాదవ్



**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ శోభ డెంటల్ %c% ఇంప్లిమెంట్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు, హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీరాములు యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి గంగాపురం వెంకట్ రెడ్డి , మాజీ కౌన్సిలర్లు రాజామోని రాజు మదిరాజ్, జాపాల సుధాకర్, బోధ యాదగిరి రెడ్డి, మాజీ సర్పంచులు చంద్రయ్య గౌడ్, రఘుపతి గౌడ్, శ్రీశైలం గౌడ్, శ్రీనివాస్ యాదవ్, బడంగ్ పేట్ కార్పొరేషన్ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, బిజెపి నాయకులు ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల అదుపులో రౌడీ షీటర్ రియాజ్









**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ ఆరోగాన్ పరిధిలో సారంగపూర్ ప్రాంతంలో రియాజ్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు. ఈ మేరకు ఆదివారం ప్రకటన విడుదల చేశారు. ఈనెల 17న సీసీఎస్ పోలీసులు రియాజ్ ను అదుపులోకి తీసుకుని విచారణ నిమిత్తం తరలిస్తుండగా వారిపై కత్తితో దాడి చేసి పరారైన విషయం తెలిసిందే. రియాజ్ దాడిలో గాయపడిన కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. ఇద్దరు ఎస్ఐలకు కూడా గాయాలపై విషయం తెలిసిందే. అప్పటినుంచి పరారీలో ఉన్న రియాజ్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

**సారంగపూర్ శివారులో వ్యక్తిపై దాడి చేసిన రియాజ్..**

పోలీసులు రియాజ్ కోసం రెండు రోజులుగా తీవ్రంగా గాలిస్తున్నారు. అతని ఆచూకీ తెలిపిన వారికి రూ.50వేల క్యాష్ రివార్డును ప్రకటించారు. శనివారం రాత్రి నుంచి రియాజ్ కదలికలు నగర శివారులో ఉండటంతో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. శనివారం అర్ధరాత్రి పోలీసులను తప్పించుకుని రియాజ్ మరోసారి పరారయ్యాడు. అతను ప్రయాణించిన బైక్ ను గుర్తించిన పోలీసులు తెల్లవారుజాము వరకు సోదాలు నిర్వహించారు. ఆదివారం ఉదయం సారంగపూర్ సీఆర్పీఎఫ్ ల్యాండ్ ప్రాంతంలో రియాజ్ ఉన్నట్లు గుర్తించి అతన్ని పట్టుకునేందుకు పోలీసులు ప్రయత్నించారు. ఆ క్రమంలో అక్కడ ఉన్న వ్యక్తి పోలీసులకు సహాయం చేసేందుకు రియాజ్ ను పట్టుకునేందుకు ప్రయత్నించాడు. రియాజ్ అతనిపై కత్తితో దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి రియాజ్ ను పట్టుకున్నారు. ఈ పెనుగులాటలో రియాజ్ కు కూడా గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు సీపీ సాయి చైతన్య వెల్లడించారు.

**రియాజ్ ఎన్ కౌంటర్ అని జోరుగా ప్రచారం..**

కానిస్టేబుల్ పై కత్తితో దాడి చేసి హతమార్చిన రియాజ్ ను ఎన్ కౌంటర్ చేశారని పుకారులు షికారులు చేశాయి. అయితే పోలీసులు ఆ వాదనను ఖండించారు. నగరంలో రియాజ్ ను అదుపులోకి తీసుకున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. చివరకు పోలీస్ కమిషనర్ రియాజ్ తమ అదుపులోనే ఉన్నాడని ప్రకటనతో ప్రచారానికి తెరపడింది.

# తుక్కుగూడ లో డెంటల్ ఆస్పత్రిని ప్రారంభించిన కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి







**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండలం తుక్కుగూడ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ శోభా డెంటల్ ఇంప్లాంట్ సెంటర్ ను ప్రారంభించారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జ్ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. చిరుతిండ్లు, చాక్లెట్లతో చిన్నారులకు దంత సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని. వాటిపై అవగాహన కల్పించాలని దంత వైద్యులకు సూచించారు. ఫ్యూచర్ సిటీ సహ ఓఆర్ఆర్, ఫ్యాబ్ సిటీ వల్ల తుక్కుగూడ ప్రాంతం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని కేఎల్ఆర్, అన్నారు. ఈ కార్యక్రమంలో బొక్క జంగారెడ్డి , సిహెచ్ యాదయ్య , మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా రాకాసి అరవింద్ రెడ్డి నియామకం



**అక్షర విజేత గోపాల్పేట్, రేవల్లి :** అరవింద్ రెడ్డి గతంలో బిజెపి గోపాల్ పేట్ మండల అధ్యక్షుడిగా చాకల్ పల్లి గ్రామ ఉప సర్పంచ్ గా అనేక బాధ్యతలు పార్టీ కోసం నిర్వహించి పార్టీ ఎదుగుదలకు కృషి చేసినందువలన ఆదివారం ఆయన సేవలను గుర్తించి భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా వనపర్తి జిల్లా అధ్యక్షులుగా నియామక పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు శాలువాలతో సన్మానించి, మిఠాయిలు తినిపించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ జిల్లా అధ్యక్షులు నారాయణ అందుకు సహకరించిన రాష్ట్ర స్థాయి, అలాగే జిల్లా కోర్ కమిటీ సభ్యులకు మండల స్థాయి మరియు బూత్ స్థాయినాయకులందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలుతెలియజేయడం జరిగింది. పార్టీ నాయకులు నా మీద విశ్వాసం ఉంచి ఈ గురుతర బాధ్యత నాకు అప్పగించినందుకు పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి నా యొక్క బాధ్యతను పూర్తిస్థాయిలో నిర్వహించేందుకు పార్టీ బలోపేతం కోసం నా వంతు కృషి చేస్తానని జిల్లాలో అన్ని మండలాల రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడంలో నా వంతు కృషి చేస్తానని అందుకు ప్రతి కార్యకర్త మరియు రైతు సోదరులు అందరూ సహకరించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి గారు,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నాయిని మున్నూరు రవీందర్, మాజీ జెడ్పి వైస్ చైర్మన్ వర్ధన్ రాకాసి లోక్ నాథ్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ మరియు పెద్దిరాజు, రాష్ట్ర ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి శ్రీశైలం, జిల్లా ఉపాధ్యక్షులు బాసెట్టి శ్రీనివాసులు,రామన్న వెంకటేశ్వర్ రెడ్డి, అక్కల రామన్ గౌడ్,శివారెడ్డి, బండారు కుమారస్వామి, మండల ఇన్చార్జ్ కదిరే మధు, కిసాన్ మోర్చా మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరామారెడ్డి, నారాయణ యాదవ్, మాధవ రెడ్డి నాగేశ్వరరావు, అశోక్ రెడ్డి, పల్లె మహేష్,తిరుపతి తదితరులు పాల్గొనడం జరిగింది.

# వృద్ధ దంపతుల ఇంటిపై ఆక్రమణ జవహర్ నగర్ లో ఘటన



**అక్షర విజేత, కాప్రా జవహర్ నగర్ :** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వృద్ధ దంపతుల ఇంటిని ఆక్రమించిన ఘటన కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ౦ జవహర్ నగర్‌లోని లక్ష్మీ నరసింహ కాలనీలో నివసిస్తున్న వల్లాది కార్తీక్ (24) అనే యువక, 2022లో హరికృష్ణ వద్ద నుంచి రూ.10 లక్షలకు 100 గజాల స్థలాన్ని కొనుగోలు చేసింది. ఆ స్థలంలో చిన్న గృహాన్ని నిర్మించి తాతయ్య యాదయ్య, అమ్మమ్మ లక్ష్మమ్మ, అత్తమామలతో కలిసి నివసిస్తోంది.ఇటీవల ఆ భూమి ప్రభుత్వ స్థలంలో ఉందని గుర్తించిన రెవెన్యూ అధికారులు రెండు నెలల క్రితం కొంత భాగాన్ని కూల్చివేశారు. అనంతరం బాధితులు మరమ్మతులు చేసి తిరిగి నివాసం కొనసాగించారు.ఈ నేపథ్యంలో అంబేద్కర్‌నగర్‌కు చెందిన సందీప్ గౌడ్, నేరేడ్‌మెట్‌కు చెందిన లక్ష్మీ అనే మహిళ ఆ ఇంటిపై కన్నేశారు. వీరి వెనుక శ్రీ లక్ష్మీనరసింహస్వామి కాలనీలో హత్య కేసులో నిందితులుగా ఉన్న లక్ష్మణ్, పవన్ తండ్రి-కొడుకులు ఉన్నారని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. వీరు కాలనీలో పలు చోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని స్థానికులు పేర్కొన్నారు. ఈ నెల 15న సందీప్, లక్ష్మీతో కలిసి వృద్ధ దంపతులను గెంటేసి ఇంటిని ఆక్రమించినట్లు సమాచారం. తాము ఆ స్థలాన్ని లక్ష్మణ్ అనే వ్యక్తి వద్ద నుంచి కొనుగోలు చేశామని వారు పేర్కొన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు జవహర్ నగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ఇక ఈ ఘటనకు సంబంధించిన ఒక ఆడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. అందులో పోలీసులు లక్ష్మీతో ఫోన్‌లో మాట్లాడుతూ, ఇదివరకే కేసు ఉంది. రెవెన్యూ అధికారులతో మాట్లాడి ఇల్లు ఖాళీ చేయిస్తాం. అని చెప్పినట్లు వినిపిస్తోంది. ఈ ఆడియోపై కూడా పోలీసులు స్పందించి దర్యాప్తు కొనసాగుతున్నట్లు తెలిపారు.

# తలుపునూరు గ్రామ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నూతన కమిటీ ఎన్నిక



**అక్షర విజేత గోపాల్పేట ,రేవల్లి :** వనపర్తి జిల్లా రేవల్లి మండల పరిధిలోని తల్పునూర్ గ్రామ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం నూతనంగా ఎన్నుకోబడింది నూతన అధ్యక్షులు:- గూరాల కుర్మయ్య, ఉపాధ్యక్షులు:- బోడ శ్రీను, ప్రధాన కార్యదర్శి:- బూడిద దేవేందర్, కోశాధికారి:- కేతుపల్లి రాజు, సలహాదారులు:- వి. చిన్న రాములు, కుంటి మధు, ప్రచార కార్యదర్శులు:- బీ. వేణు, కల్వూరి కిరణ్, వీ.రాజేందర్ ఎన్నుకొని కమిటీని పూర్తి చేయబడి, ప్రమాణ స్వీకారం పూర్తి చేసుకుని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం బాధ్యతలు స్వీకరించారు.

# శ్రీ ధర్మశాస్త్ర శబరిమల అయ్యప్ప స్వామి వరకు మహా పాదయాత్ర



**అక్షర విజేత, చేవెళ్ల :** చేవెళ్ల మున్సిపాలిటీ వార్డు పలుగుట్ట అంజనేయస్వామి దేవస్థానం నుండి శబరిమల అయ్యప్పస్వామి సన్నిధి వరకు శ్రీనివాసులు గురుస్వామి ఆధ్వర్యంలో ఎనిమిదవ రోజు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం సంద్యాల జిల్లా మిడుతూరు మండల కేంద్రానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా చేవెళ్ల మండలం కందవాడ గ్రామానికి చెందినటువంటి గౌండ్ల మహేశ్వరి వెంకటేష్ గౌడ్ , గౌండ్ల శాలిని లక్ష్మీ నరసింహ గౌడ్ అనసూయ ఇక్కడికి వచ్చి పాదయాత్ర చేస్తున్న స్వాములకు యోగక్షేమాలు తెలుసుకొని భిక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు మాట్లాడుతూ ఇంత దూరం వచ్చి మాకు భిక్ష కార్యక్రమం ఏర్పాటు చేసిన ఈ స్వాములకు శ్రీ ధర్మశాస్త్ర హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని వీరికి వీరి కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని అయ్యప్ప దీక్షాపరులు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో కందవాడ వెంకటేష్ గురుస్వామి ఊరేళ్ల రాంప్రసాద్ గురుస్వామి లక్ష్మణ్ సెట్ గురు స్వామి దోస్వాడ సాయినాథ్ స్వామి కడుమూరు అరుణ్ స్వామి చేవెళ్ల గురురాజు స్వామి మల్లేష్ గురు స్వామి నారాయణదాసు విజయ్ స్వామి

# టీయూడబ్ల్యూజే ఐజేయు

తెలకపల్లి మండల అధ్యక్షుడు చింత కృష్ణయ్య



**అక్షర విజేత తెలకపల్లి :** విలేకరులకు టీయూడబ్ల్యూజే ( ఐజేయు ) ఆధ్వర్యంలో ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తూ, మెడికల్ కిట్టును అందజేశారు, తెలకపల్లిలో ఐజేయు మండల అధ్యక్షుడు చింత కృష్ణయ్య ఆధ్వర్యంలో తెలకపల్లి లో సంఘం మండల విలేకరులకు మందుల కిట్లను పంపిణీ చేశారు, ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు చింత కృష్ణయ్య మాట్లాడుతూ ఐజేయూ జిల్లా అధ్యక్షుడు పి. విజయకుమార్ నేతృత్వంలో నాగర్ కర్నూల్ లోని జయ కృష్ణ ప్రైవేట్ ఆస్పత్రి లో విలేకరులకు వివిధ జబ్బులకు సంబంధించి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు, అందులో భాగంగానే తెలకపల్లిలో ఏర్పాటుచేసిన సమావేశంలో అధ్యక్షుడు చింత కృష్ణయ్య చేతుల మీదుగా సంఘం విలేకరులకు మెడికల్ కిట్లను పంపిణీ చేశారు, అవకాశాన్ని ఐజేయు విలేకరులు సద్వినియోగం చేసుకోవాలని అధ్యక్షుడు చింత కృష్ణయ్య కోరారు. సమావేశంలో మండల విలేకరులు గౌరవ అధ్యక్షులు జిలకర శంకర్ కార్యదర్శి భోగరాజు శివ భాషమోని రమేష్ ఉపాధ్యక్షులు రెడ్డపాకుల మల్లేష్ కోట్ల శ్రీనివాసులు సల్వాది వెంకటేష్ సాయ కార్యదర్శులు మూలం సాంబశివుడు మదన్ శెట్టి రాఘవేందర్ కార్యవర్గ సభ్యులు భరత్ కుమార్ రెడ్డపాకుల రమేష్ పరమేష్ కొమ్ము ఎల్లస్వామి సాల్వాచారి మీసాల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు

# కమ్మ రంగారావుకు నివాళులు

శెట్టి రంగారావు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు.



**అక్షర విజేత ఖమ్మం :** ఖమ్మం మామిళ్లగూడెంకు సంబంధించిన ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయ్ కమ్మ రంగారావు దశదిన కర్మలో పాల్గొని నివాళులు అర్పించిన కాంగ్రెస్ జిల్లా నాయకులు శెట్టి రంగారావు, సిపిఎం రాష్ట్ర నాయకురాలు కె హిమబిందు, జానీబేగం, జి శ్రీదేవి, కె మల్లిక మరియు వారి కూతురు జె స్వర్ణ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# గోండు గూడ విద్యార్థులకు స్కూలు బ్యాగులు టపాసుల పంపిణీ





**అక్షరవిజేత మామడ:** మండలంలోని గోండుగూడ గ్రామంలో ఆదివారం గ్రామీణ సపోర్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పిల్లలకు బ్యాగులు, టపాసులు పంపిణీ చేశారు.. ఆ సంస్థ మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాలుగా నిరుపేద కుటుంబాలైనటువంటి ఆదివాసి పిల్లల్లో ఆనందాన్ని చూసే లక్ష్యంతో దీపావళి వేడుకలు నిర్వహించడానికి టపాసులు స్వీట్లు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. గత సంవత్సరం లో బాల సదన్,మానసిక వికలాంగుల తో ఆదివాసి గిరిజన నిరుపేద పిల్లలతో జరుపుకోవడం సంతోషంగా ఉందని అలాగే తల్లిదండ్రులు యువత ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని మద్యపానం,ధూమపానం,మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అలా ఉంటే ప్రతిరోజు దీపావళి పండగే అని వారికి తమ జీవితాల్లో ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యతను తెలిపారు. ఈ కార్యక్రమాలు పీపుల్ హెల్పింగ్ హ్యాండ్ అవాల్ రూరల్ డెవలప్మెంట్ సంస్థల సౌజన్యంతో ఈ కార్యక్రమాలు విజయవంతం చేస్తున్నానని తెలిపారు దీనిలో సంతోష్ బండారు రమేష్ ,అడిదెల రాజేశ్వర్ ,అంగన్వాడీ టీచర్ సీత వెంకట్ ,గ్రామస్తులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నక్షత్ర టౌన్షిప్ బ్రౌచర్ ఆవిష్కరించిన తుమ్మల యుగంధర్







**అక్షర విజేత ఖమ్మం :** ఖమ్మం లోని ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ ఐన శ్రీనిధి ఎంక్లేవ్ వారి నూతన వెంచర్ నక్షత్ర టౌన్షిప్ బ్రౌచర్ ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయులు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ ఆవిష్కరించి శ్రీనిధి సంస్థ వారు అనేక ప్రాంతాల్లో వేసిన వెంచర్లకు మంచి స్పందన లభించిందని అలాగే కస్టమర్లకు మంచి ఆదాయం వచ్చే విషయంలో శ్రీనిధి వారి ఆలోచించించి ఏ ఏ ప్రాంతంలో అభివృద్ధి కి అవకాశం ఉందో అక్కడ వెంచర్లు వేసి కస్టమర్లకు మంచి లాభాలు తెచ్చే విధంగా తమ ప్రణాళికను సిద్ధం చేసుకుంటారని ఇలాంటి వెంచర్లు ఖమ్మం మొత్తం విస్తరించి రియల్ ఎస్టేట్ లోనే ఖమ్మం జిల్లా మొదటి స్థానం లో ఉండాలని ఆకాక్షించారు. సంస్థ వారు డాక్టర్ తుమ్మల యుగంధర్ ని శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు వారితో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వళ్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వర రావు మార్కెట్ యార్డ్ చైర్మన్ యరగర్ల హనుమంతరావు ముదిగొండ సొసైటీ చైర్మన్ తుపాకుల ఏడుకొండలు శ్రీనిధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వున్నం జగన్ సంక్రాంతి నాగేశ్వర రావు అక్కినేని పూర్ణ 15 వ డివిజన్ కార్పొరేటర్ రావూరి సైదాబాబు తాళ్లూరి గిరి పాల్గొన్నారు.

# ఖమ్మంలో జరిగిన బీసీ బందుకు సహకరించిన అందరికీ ధన్యవాదములు

బీసీ కుల ప్రజాసంఘాల ఐక్యవేదిక ఖమ్మం జిల్లా.





**అక్షర విజేత ఖమ్మం:-** తెలంగాణా రాష్ట్రము లో బీసీ లకు 42%రిజర్వేషన్స్ సాధన లో భాగంగా ఖమ్మం లో జరిగిన బంద్ లో పాల్గొని బంద్ ను జయప్రదం చేసిన సిపిఐ, సిపిఐ (మ్), సిపిఐ ఎంఎల్(ఎన్ డి)%ఒ%(ఎంఎల్), కాంగ్రెస్ తెరాస , టీడీపీ , జేష్, ఎం ఆర్ పి ఎస్ , మస్పాప్స్, మాదిగ హక్కుల దండోరా, ఎల్ హెచ్ పి ఎస్ , జాగృతి పొలిటికల్, అన్ని బీసీ కుల సంఘాలు, మాలమహానాడు, అన్ని ఎ స్సీ, ఎ స్ట్, ఆదివాసీ, ఎంబీసీ, ముస్లీమ్స్, క్రిస్టియన్స్ దూదేకుల, ఉద్యోగ, వ్యాపార, విద్యా, వ్యాపార, కార్మిక, కర్శకులు, బడుగు బలహీన బహుజన బంధువులందరు మాకు మా బీసీ బంద్ కు సహకరించిన వారందరికీ మా హృదయ పూర్వకంగాఅభినందనలు, మరియు ధన్యవాదములు తెలుపుతున్నాం బీసీ కుల ప్రజా సంఘాల ఐక్య వేదిక ఖమ్మం జిల్లాపెళ్ళూరి విజయ కుమార్ కత్తి నెహ్రూ మేకల సుగుణ రావు పెరుగు వెంకటరమణ.

# గోదావరిలో వ్యక్తి గల్లంతు



**అక్షర విజేత. వెంకటాపురం. నూగురు :** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని ఆలు బాగా పంచాయతీ గ్రామానికి చెందిన. షేక్ పాషా. ఆదివారం ఉదయం కూలి పని నిమిత్తం, వెళ్లి తిరిగి వస్తున్న సమయములో డ్యామ్ మడుగు లో వ్యక్తి గల్లంతయ్యాడు. గమనించిన రైతు. వెంటనే గ్రామస్తులకు తెలియపరిచారు. గ్రామస్తుల సహాయంతో గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. కానీ పాష ఆచూకీ ఇంతవరకు తెలియలేదు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# కేటీఆర్‌ను కలిసిన బోయినపల్లి కార్పొరేటర్ నరసింహ యాదవ్



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో ం:** ఓల్డ్ బోయినపల్లి 119వ డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి.రామారావు ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యలు, డివిజన్ అభివృద్ధి అంశాలపై ఇరువురి మధ్య చర్చ జరిగింది. కేటీఆర్, ముద్దం నరసింహ యాదవ్ కృషిని, ప్రజలతో కలిసిమెలసి పనిచేసే తీరును ప్రశంసించారు. కార్పొరేటర్ నరసింహ యాదవ్ కేటీఆర్ కి తన కృతజ్ఞతలు తెలుపుతూ, భవిష్యత్తులోనూ పార్టీ బలోపేతం కోసం మరింత శక్తివంతంగా పనిచేస్తానని తెలిపారు.

# మానవత్వం చాటుకున్న బండరాయిపాకుల గ్రామస్తులు

36,000 రూ" మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**అక్షర విజేత గోపాల్పేట్, రేవల్లి :** వనపర్తి జిల్లా రేవల్లి మండల పరిధిలోని శానాయిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎత్తపు మురళి చనిపోయిన విషయం అందరికీ తెలిసిందే దీంతో బండరాయపాకుల గ్రామానికి చెందిన కొందరు 36వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఆ కుటుంబానికి అందజేయడం జరిగింది. అనంతరం వారు ఎత్తపు మురళి ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా వారు కోరుకున్నారు.

# దీపావళి పండుగ రోజు

పలు జాగ్రత్తలు వహించాలి





**అక్షర విజేత కృష్ణ :** దీపావళి పండుగను చిన్నపిల్లలు మహిళలు యువకులు పెద్దలు టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని పలు ముందు జాగ్రత్త చర్యలు పాటించాలని కృష్ణ పోలీస్ ఎస్ ఐ నవీద్ ఒక ప్రకటనలో తెలిపారు ముందస్తు చర్యలలో భాగంగా ప్రజలకు కొన్ని ముందు జాగ్రత్త చర్యలను సూచించాలి అని టపాసులు కాల్చుతున్నప్పుడు ఇంటికి బయట దూరంగా పేల్చాలి, ధ్వని అధికంగా వచ్చే టపాసులు కల్చకపోవడం మంచిది అని టపాసులు వెలుస్తున్నప్పుడు శరీరానికి వదులుగా ఉండే నూలు దుస్తులను ధరించాలి, కాళ్లకు చెప్పులు ధరించాలి, కంటి అద్దాలు మాస్కును, ధరించాలి, చేతులలో టపాసులు పేలకుండా జాగ్రత్త వహించాలి వారు తెలిపారు

# స్టార్ క్యాంపైనర్గా మొగిలి సునీతా రావు నియామకం

తెలంగాణ మహిళా కాంగ్రెస్ కు దక్కిన అరుదైన గౌరవం

రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షులు జ్యోతి భీమ్ భరత్



**అక్షర విజేత, చేవెళ్ల :** రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ను వెన్నంటి నడిపిస్తున్న అధ్యక్షురాలు సునీతా రావు ను జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో స్టార్ కాంపైనర్ నియముంచడం యావత్ తెలంగాణా మహిళా కాంగ్రెస్ కు దక్కిన గౌరవంలా భావిస్తున్నామని రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీజ్యోతి బీమ్ భరత్ పార్టీ అధినాయకత్వానికి, కృతజ్ఞతలు తెలిపారు. తమని నిత్యం పార్టీ కార్యక్రమాల్లో తోడుగా నిలబడి నడిపిస్తున్న సునీతా రావు కష్టాన్ని, క్రమ శిక్షణను గుర్తించి కల్పించిన ఈ గౌరవం ఎప్పటికీ నిలబెట్టుకుంటామని ఆమె తెలిపారు. రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షులను స్టార్ క్యాంపైనర్ గా పార్టీ నాయకత్వం నియమించిన నేపథ్యంలో ప్రతి మహిళా కాంగ్రెస్ కార్యకర్త, నాయకురాళ్లు రెట్టించిన ఉత్సాహంతో కదం తొక్కి పనిచేసి కాంగ్రెస్ అభ్యర్థిని అఖండ మెజార్టీ తో గెలిపించే దిశగా పోరాడతామని జ్యోతి భీమ్ భరత్ తెలిపారు. జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలో ప్రతి మహిళకు రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధికి చేస్తున్న పథకాలను, వారికి ప్రభుత్వం గౌరవాన్ని వివరిస్తామని తెలిపారు. ఇప్పటికే మహిళా సాధికారికత దిశగా , మహిళా అభివృద్దే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న కార్యక్రమాలను ప్రతి మహిళకు అందించేందుకు చేసే కృషిని తెలిచేస్తామని వారు తెలిపారు. సునీతా రావుకి స్టార్ క్యాంపెయినర్ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పి సి సి అధ్యక్షులు మహేష్ గౌడ్ కి, రాష్ట్ర పార్టీ నాయకత్వానికి ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు పత్రికా ముఖంగా తెలియచేస్తున్నట్లు జిల్లా అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్ తెలిపారు.

# చేవెళ్లలో ఘనంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది వేడుకలు

భారత దేశ అభివృద్ధే ఆర్ఎస్ఎస్ లక్ష్యం



**అక్షర విజేత, చేవెళ్ల :** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) శతాబ్ది ఉత్సవాలు చేవెళ్లలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని రచ్చబండ నుంచి పురవీధుల గుండా కెవిఆర్ గ్రౌండ్ వరకు స్వయం సేవకులు కవాతు నిర్వహించగా, బృందాలుగా నడుస్తూ దేశభక్తి నినాదాలతో ఊరంతా మార్మోగింది. అనంతరం కెవిఆర్ గ్రౌండ్‌లో జరిగిన శతాబ్ది వేడుకల్లో ప్రధాన వక్త అన్నదానం సుబ్రహ్మణ్యం పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువులు ఏకతాటిపై ఉండాలి. భారతదేశ అభివృద్ధి ఆర్ఎస్ఎస్ ప్రధాన లక్ష్యం. ప్రతి గ్రామంలో శాఖలు విస్తరించి దేశభక్తి భావనను పెంపొందించాలి అన్నారు. స్వయం సేవకులు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన చరిత్ర ఉందని, పవిత్ర హిందూ ధర్మం, సంస్కృతి, సమాజ రక్షణే ఆర్ఎస్ఎస్ ధ్యేయమని పేర్కొన్నారు. భారత్ హిందూ దేశమని, హిందూ సమాజాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా సుబ్రహ్మణ్యం స్పష్టం చేశారు. ప్రపంచ శాంతి కోసం కృషి చేసే సంస్థ ఆర్ఎస్ఎస్ ఒక్కటే. దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు క్రమశిక్షణ, నిబద్ధతతో పని చేస్తున్నాం అని అన్నారు. ఆర్ఎస్ఎస్ అనుబంధంగా మహిళల కోసం రాష్ట్రీయ సేవిక సమితి పనిచేస్తోందని, ప్రపంచవ్యాప్తంగా 42 దేశాల్లో హిందూ స్వయం సేవక సంఘాలు సేవలు అందిస్తున్నాయని తెలిపారు. కులవ్యవస్థలతో సంబంధం లేకుండా సమానతా భావంతో ఆర్ఎస్ఎస్ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ, అంబేద్కర్ వంటి మహనీయులు కూడా ఆర్ఎస్ఎస్ విధానాన్ని మెచ్చుకున్నారని గుర్తు చేశారు. సంఘం నిశ్శబ్ద విప్లవాన్ని తెస్తుంది. జాతి విద్రోహ శక్తులను తరిమి కొట్టడమే లక్ష్యం. ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద సేవా సంస్థగా ఆర్ఎస్ఎస్ గుర్తింపు పొందింది అని అన్నదాన సుబ్రహ్మణ్యం వివరించారు. చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం ఆర్ఎస్ఎస్ చేవెళ్ల ఖండ సంఘ చాలక్ బిల్లపాటి కృష్ణారెడ్డి, చిరుమని మహిపాల్ రెడ్డి, మల్లేశం, అతెల్లి అనంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబానికి అండగా నిలిచి ఒడితల ప్రణవ్ బాబు





**అక్షర విజేత, కమలాపూర్ :** కమలాపూర్ మండల పరిధిలోని ఇటీవల ఉప్పల్ గ్రామానికి చెందిన గుడెల్లి అంజి, మర్రిపల్లిగూడెం గ్రామానికి చెందిన ఇనుగాల లచ్చుమ్మ కుటుంబాలకు హుజరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు వారి కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీ రైస్ తో పాటు 5 వేల రూపాయలు అందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మౌటం కుమారస్వామి మాట్లాడుతూ మృతుల నిరుపేద కుటుంబాలకు అండగా యువ నాయకుడు ప్రణవ్ బాబు అండగా నిలబడుతూ ఆర్థిక సాయం అందిస్తున్నాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాట్ల రమేష్, పుల్ల శోభన్, ఉప్పల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మొండెద్దుల నాగరాజు, పూసల గణేష్ మిల్కూరి రాజు అంకుశావళి, చంద్రమౌళి, ఇనగాల బిక్షపతి, బండి రాజేష్, చ%శీ% దబోయిన రాజు, గడ్డం రాజేష్, ఎరుకల సాయి, దువ్వ ప్రభాకర్, ఇనుగాల కాళీ, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

# మర్కూక్ మండల క్రికెట్ ప్రీమియం లీగ్స్ ప్రారంభం



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల పరిధిలోని ఎర్రవల్లి గ్రామంలో మర్కూక్ మండల ప్రీమియర్ లీగ్ ను ఆదివారం రోజు ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా జగదేపూర్ మండల మాజీ ఫ్యాక్స్ వైస్ చైర్మన్ కమ్మరి బాలరాజు,మర్కూక్ మండల స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ చెన్ రాజ్ కృష్ణ హాజరయ్యారు. అనంతరం పోటీ పడుతున్న జట్లకు టాస్ వేసి మ్యాచ్ ను ప్రారంభించారు. అన్నంతరం వారు మాట్లాడుతూ క్రీడలలో గెలుపు ఓటములు సహజమని,గెలిచిన వారు గర్వపడకుండా,ఓడిన వారు కుమిలిపోకుండా ఉండాలని అన్నారు. క్రీడాకారులు మండల స్థాయిలో ఆడి జిల్లా,రాష్ట్ర స్థాయిలో మన మండల క్రీడాకారులు ఆడి గెలుపొంది మండలానికి మంచి పేరు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు పొట్టొల్ల ప్రభాకర్,రాజు,హేమంత్,శరత్, శ్రీకాంత్, స్వామి, శ్రీను, అరవింద్, కిరణ్, ఐలేని, రవీందర్, కర్ణాకర్, శేఖర్, స్వామి, దుర్జన్, తదితర క్రీడాకారులు పాల్గొన్నారు.

# దీపాల కాంతులవలె ప్రతి ఇంటా వెలుగులు నిండాలి

మండలప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు..

తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా...



**అక్షర విజేత, శివంపేట :** చీకటిని పారద్రోలే వెలుగుల పండుగ దీపావళి అని.. దీపాల కాంతులవలె తెలంగాణలోని ప్రతి ఇంటా వెలుగులు నిండాలని ఆకాంక్షిస్తూ దీపావళి పండుగ సందర్భంగా శివంపేట మండలప్రజలందరికీ తాజా మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూచెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటామన్నారు. చీకటిని పారద్రోలే వెలుగుల పండుగతో తెలంగాణ లోనూ చీకట్లు తొలగి మళ్లీ అభివృద్ధితో వెల్లివిరియాలన్నారు. అగ్ని కొలువైన దీపాల వెలుగులు మనలో అజ్ఞానాంధకారాన్ని తొలగించి, చైతన్యాన్ని రగిలించాలన్నారు. అలాగే బాణసంచా పేల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా చిన్నపిల్లలను బాణాసంచాకు దూరంగా ఉంచాలని సూచించారు.

## రేణుక ఎల్లమ్మ గుడి వద్ద అన్నప్రసాద వితరణ



**అక్షర విజేత ఇల్లంతకుంట :** మండల కేంద్రానికి చెందిన సుదగోని గౌడ వంశస్థులు ప్రతి నెల పౌర్ణమి రోజు రేణుక ఎల్లమ్మ గుడి వద్ద అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించారు. ఈ నిర్ణయాన్ని ఆదివారం గ్రామంలోని గౌడ సంఘ సభ్యుల సమక్షంలో తీసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి పౌర్ణమికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తామని కావున గ్రామస్తులందరూ అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుదగోని మల్లయ్య గౌడ్, సుదగోని పరశురాం గౌడ్, సుదగోని ఆంజనేయులు గౌడ్, సుదగోని హనుమాండ్లు, సుదగోని నాగేంద్ర గౌడ్, సుదగోని సత్యనారాయణ, సుదగోని రాంబాబు, సుదుగోని సత్యనారాయణ, సుదగోని కమలాకర్ గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## కేశంపేట పాత తండాలో 80 మంది బిజెపి పార్టీలో చేరిక

పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు తిరుపతి నాయక్, రేవల్లి మండల అధ్యక్షులు బాలు నాయక్





**అక్షర విజేత గోపాల్పేట్, రేవల్లి :** వనపర్తి జిల్లా రేవల్లి మండల పరిధిలోని కేశంపేట పాత తండాలో భారతీయ జనతా పార్టీ జెండాను మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఎగరవేయడం జరిగింది అనంతరం వారు ర్యాలీతో సభ సమావేశానికి హాజరయ్యారు అనంతరం పలు పార్టీల నుండి దాదాపు 80 మంది బిజెపి పార్టీలో గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు తిరుపతి నాయక్ అలాగే మండల అధ్యక్షులు బాలు నాయక్ ఆధ్వర్యంలో చేరడం జరిగింది. వీరిని మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. స్థానిక ఎన్నికలలో అధికార పార్టీ కన్నా ఎక్కువ సీట్లు మనమే గెలుస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే అది బిజెపితోనే సాధ్యం అవుతుందని ఆయన అన్నారు. నా చివరి శ్వాస వరకు నేను బిజెపితోనే ఉంటానని ఆయన ఈ సభాముఖంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నారాయణ, వివిధ పార్టీ జిల్లా ముఖ్య నేతలు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ లకు 42% రిజర్వేషన్లు అమలు చేసేవరకు పోరాడుతాం వడ్డేబోయిన



**అక్షర విజేత ఖమ్మం:-** రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు వడ్డేబోయిన సారధ్యంలో. శనివారం బీసీ జేఏసీ పిలుపునిచ్చిన రాష్ట్ర బంద్ సందర్భంగా రాజ్యాంగ బద్దంగా చట్ట సవరణ చేసి 42% బీసీ రిజర్వేషన్ ఇవ్వాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలపై ఉందని అన్నారు విద్యా ఉపాధి రంగాల్లో కూడా రిజర్వేషన్ ఇవ్వాలని కోరారు 25 వ డివిజన్ లో జరిగిన ర్యాలీ లో పాల్గొని బంద్ ని పర్యవేక్షించారు ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు దాసరి పూర్ణ నాగిశెట్టి రాధాకృష్ణ నగరా బీసీ నాయకులు బండారు శ్రీను అనిశెట్టి గిరి రాకొండే కృష్ణ కందికొండ శ్రీను పెంటి లక్ష్మయ మైనారిటీ నాయకులు కాజ తదితరులు పాల్గొనారు.

## గాలికుంటు వ్యాధి నివారణపై జాగ్రత్తలు చేపట్టాలి



**అక్షరవిజేత,కమ్మర్ పల్లి :** నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో గాలికుంటు (మౌత్ అండ్ ఫుట్ డిసీజ్) వ్యాధి నియంత్రణ నివారణ చర్యలపై పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పశుసంవర్ధక అధికారి డాక్టర్ ఎం రాజశేఖర్ రావు మాట్లాడుతూఈ వ్యాధి దేశవాళీ పశువుల కంటే సంకరజాతి పశువుల్లో ఎక్కువగా కనిపిస్తుందని దేశవాళీ జాతిలో ప్రాణనష్టం తక్కువగా ఉండే అవకాశం ఉందని మార్చి,ఏప్రిల్,ఆగస్టు నెలల్లో ఈ వ్యాధి అధికంగా వ్యాపిస్తుందని తెలిపారు. ఈ వ్యాధి పీకోర్నావిరిడే కుటుంబానికి చెందిన ఆఫ్థోస్ వైరస్ వల్ల వస్తుందని తెలిపారు. ఆ వ్యాధి సోకిన ఆవులు, గేదెలు తమ పాల ద్వారా దూడలకు వ్యాధిని వ్యాపింపజేస్తాయని చెప్పారు. వ్యాధి లక్షణాలు పశువుకు జ్వరం,నోటిలో చిగుళ్లపై పొక్కులు, ఎర్రబడి మేత తినలేకపోవడం,నీరు తాగలేకపోవడం,నోరు మరియు గిట్టల వద్ద బుడగలు ఏర్పడటం జరుగుతుందని వివరించారు. రెండు మూడు వారాల్లో ఈ బుడగలు చిట్లి పుండ్లుగా మారుతాయి. నోటి నుండి చొంగ కారడం,పాల ఉత్పత్తి తగ్గిపోవడం, గిట్టల పుండ్ల వల్ల ఎద్దులు వ్యవసాయ పనులు చేయలేకపోవడం వంటి సమస్యలు వస్తాయి. దూడలు పాలు తాగడం వలన ప్రాణ నష్టం సంభవించే ప్రమాదం ఉంది అని ఆయన అన్నారు. నివారణ చర్యలుగా వ్యాధి సోకిన పశువులను వేరు చేయాలి పశువుల పాకను క్రిమిసంహారక మందులు,వాషింగ్ సోడాతో శుభ్రం చేయాలి. చనిపోయిన పశువులను సున్నం కలిపిన గోతుల్లో పూడ్చాలి. వ్యాధి సోకిన పశువుల పాలను దూడలకు త్రాగించకూడదు. వ్యాధి కనిపించిన వెంటనే పశువైద్యుడి సలహా తీసుకుని చికిత్స చేయించుకోవాలి సూచించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సిబ్బంది స్థానిక రైతులు పాల్గొన్నారు.

# విద్యపై రాజీ లేదు







రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు.

అంతర్జాతీయ ప్రమాణాలతో నాణ్యమైన విద్య.

బోనకల్ మండలం లక్ష్మీపురంలో యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణ పనులు పరిశీలించిన డిప్యూటీ సీఎం.

**అక్షర విజేత ఖమ్మం:-** విద్య విషయంలో ఎటువంటి రాజీ లేదని, అంతర్జాతీయ ప్రమాణాలతో నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. ఆదివారం బోనకల్ మండలం లక్ష్మీపురం లో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, నిర్మాణంలో ఎక్కడ రాజీ పడవద్దని అధికారులకు సూచించారు. యంగ్ ఇండియా స్కూల్ ను అనుసంధానం చేస్తూ నిర్మించే రహదారులపై అధికారులతో డిప్యూటీ సీఎం చర్చించారు. యంగ్ ఇండియా స్కూల్ కోసం సూచించిన ప్లాన్ ప్రకారం నిర్మాణాలు జరగాలని అన్ని వసతులతో కూడిన సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. నిర్మాణం కోసం ఉపయోగించే మెటీరియల్ విషయంలో కూడా ఎక్కడ రాజీ పడొద్దని తెలిపారు. నిర్మాణ పనుల్లో మరింత వేగాన్ని పెంచాలని అందుకు అవసరమైన కూలీలను వెంటనే ఏర్పాటు చేసుకోవాలని గుత్తేదారులకు సూచించారు. యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణ దశలో ఉన్న పునాదులను దగ్గరుండి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా యంగ్ ఇండియా స్కూల్ కన్ స్ట్రక్షన్ ప్లాన్ ని డిప్యూటీ సీఎం పరిశీలించారు. నిర్మాణ దశలో ఉన్న పాఠశాల ప్రాంగణాన్ని కలిగి తిరుగుతూ అధికారులతో కలిసి పరిశీలన చేశారు. విద్య అనేది భవిష్యత్తు తరాలకు మనం అందించే ఒక అతిపెద్ద ఆస్తి అని అన్నారు. తెలంగాణ బిడ్డలకు అంతర్జాతీయ స్థాయిలో నాణ్యమైన విద్యను అందించాలని సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ పాఠశాలలకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. విద్య విషయంలో ప్రజా ప్రభుత్వం ఎక్కడ రాజీ పడబోదని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ట్రాన్స్కో ఎస్ఇ శ్రీనివాసాచారి, మిషన్ భగీరథ ఎస్ఇ శేఖర్ రెడ్డి, విద్యాశాఖ ఇఇ బుగ్గయ్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, వ్యవసాయ శాఖ ఏడి విజయచందర్, బోనకల్ మండల తహసీల్దార్ రమాదేవి, ఎంపిడివో రమాదేవి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు









ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ పీ వీ శ్రీనివాసరావు.

**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం జిల్లా కేంద్రంలో జిల్లా పరిషత్ మీటింగ్ హాల్ లో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా ( టీఎంహెచ్డీ ) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సమాచార హక్కు చట్టం కమిషనర్ పీవి శ్రీనివాసరావు ముందుగా అంబేద్కర్ సెంటర్లో ఉన్న , అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి , అవగాహన సదస్సు హాజర్కె ఆయన మాట్లాడారు . 2005లో ఏర్పాటు చేసిన సమాచార హక్కు చట్టం ప్రతి పౌరుడి చేతిలోని వజ్రాయుధం అని , ప్రతీ పౌరుడు సమాచార హక్కు చట్టంపై అవగాహనతో ఉపయోగించుకోవాలని కోరారు , సమాచార హక్కు చట్టం పై అన్ని శాఖలలో అవగాహన కల్పిస్తూ , భారత రాజ్యాంగంలో పొందుపరచబడిన పౌరుల హక్కులను ఉపయోగించుకోవాలని కోరారు . అదేవిధంగా సమాచారం కోసం , సమాచార హక్కు చట్టం 2005 సెక్షన్ 6(1) ప్రకారం దరఖాస్తు చేసుకున్న ప్రతి పౌరుడికి , పౌర సమాచార అధికారి నిర్ణీత గడువులోగ , సమాచారాన్ని అందజేయాలని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పియస్ రాష్ట్ర నాయకులు బానోత్ భద్రు నాయక్ , బీసి జెఏసీ జిల్లా నాయకులు పెరుగు వెంకటరమణ యాదవ్ , మహాత్మా జ్యోతిరావు పూలే సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పెళ్ళురూ విజయ్ కుమార్ , మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ , అంబేద్కర్ ప్రజాసేవ సంఘం జాతీయ నాయకులు లింగాల రవికుమార్ , దక్కలి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు డేవిడ్ రాజ్ , బహుజన ఉద్యమకారుడు గర్జన , ఎంఎంఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బెల్లంకొండ శ్యామల మరియు తెలంగాణ మాదిగ హక్కుల దండోర రాష్ట్ర , జిల్లా , నియోజకవర్గ నాయకులు మరియు సమాచార హక్కు చట్ట సమన్వయ కర్తలు పాల్గొన్నడం జరిగింది . ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ప్రజాసేవ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవి కుమార్ ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ బద్రి నాయక్ , బీసీ జేఏసీ నాయకులు పెరుగు వెంకటరమణా యాదవ్ , మహాత్మ జ్యోతిరావు పూలే వ్యవస్థాపకులు పెళ్లూరు విజయకుమార్ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ దక్కలి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు డేవిడ్ రాజ్ , డిఎంహెచ్డీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేళ్లచెరువు కృష్ణ బాబు , టిఎంఆర్పిఎస్ జాతీయ ఉపాధ్యక్షులు లంక వెంకటేశ్వర్లు , బహుజన ఉద్యమకారుడు గర్జన ఎంఎంఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బెల్లంకొండ శ్యామల మాదిగ సామాజిక ఉద్యమకారుడు కిన్నెర ప్రవీణ్ టీఎంహెచ్డీ జిల్లా ఉపాధ్యక్షులు పడిశాల వెంకన్న టీఎంహెచ్డీ జిల్లా అధ్యక్షులు దుప్పిల్లి శ్రీను టీఎంహెచ్డీ జిల్లా ఉపాధ్యక్షులు కనక పూడి వీరస్వామి మధిర నియోజకవర్గ బాధ్యులు బొడ్డు వెంకయ్య బాబు పాలేరు నియోజకవర్గ బాధ్యులు కొర్ని వెంకటనారాయణ ఇల్లందు నియోజకవర్గ బాధ్యులు మునగలేటి వీరస్వామి సత్తుపల్లి నియోజకవర్గ ఇన్చార్జి ఆదూరి బాలకృష్ణ కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జి , దుప్పటి బాబురావు హెచ్డి జిల్లా నాయకులు మంద కుమార్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు కొండపల్లి మధు మాదిగ తంబర్ల వెంకట కర్ణ అంబేద్కర్ నాగరాజు కిన్నెర శ్రీను మెట్టు నవీన్ కుమార్ వెంకన్న కనక రత్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు . తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో రైటర్ సింగర్ ఫక్రుద్దీన్ సింగర్ కొమ్మురమ్మ సింగర్ పెద్దపాక విజయ్ రవి తదితరులు పాల్గొన్నారు

# సమస్యల గూర్చి మంత్రుల దృష్టికి తీసుకెళ్లాలని మండల లీడర్లకు నిర్వాసితుల డిమాండ్



**అక్షర విజేత, చిన్నంబావి :** ఉమ్మడి జిల్లాల శ్రీశైలం నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి పెబ్బేరు వద్ద ప్రియదర్శిని జూరాల ప్రాజెక్ట్ కార్యాలయం నందు అత్యవసర సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మూడు జిల్లాల నిర్వాసితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీశైలం నిర్వాసితులు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి గత మూడు నెలల క్రిందట జటప్రోల్ బహిరంగ సభలో ఇచ్చిన హామీపై ప్రభుత్వం వెంటనే అములు చేపట్టాలని కోరారు. గత మూడున్నర దశాబ్దాలుగా అమలు కాని జీఓ. 98 ప్రకారం తక్షణ చర్యలు తీసుకోవాలి. అర్హత మేరకు ప్రతి నిర్వాసిత కుటుంబానికి ఒక ఉద్యోగం ఇవ్వాలనీ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలి అని నిర్వాసితులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిర్వాసితులు చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులను కలిసి, మూడు జిల్లాల కలెక్టర్లతో నిర్వాసితుల సమస్యలపై ప్రత్యేక సమావేశం నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే మంత్రి జూపల్లి కృష్ణారావు, ఇన్చార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఎంపీ మల్లు రవి వీళ్లందరూ కలిసి నిర్వాసితుల సమస్యల గురించి ముఖ్యమంత్రిని కల్పించేలా ప్రయత్నాలు చేయాలని కోరారు. చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్పందిస్తూ, నిర్వాసితుల సమస్యలు చాలా కాలంగా పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నారని . మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు ఈ అంశంపై సానుకూలంగా ఉన్నారు. త్వరలోనే ఉన్నతస్థాయి సమావేశం ఏర్పాటు చేసి పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటాం అని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో డాగో జీరావు, ఎస్. శ్రీనివాసులు, గోవిందు, వెంకటంపల్లి నరసింహ, చెల్లెపాడు శ్రీనివాసులు తదితర నిర్వాసితులు, స్థానిక నాయకులు, యువకులు పాల్గొన్నారు. నిర్వాసితుల దీర్ఘకాలిక సమస్యలకు త్వరిత పరిష్కారం లభించాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో నిర్వాసితుల భవిష్యత్ కార్యచరణపై చర్చించి, మంత్రులను ఎలా కలవాలన్న దానిపై నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మూడు తాలూకాల కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. కొల్లాపూర్ తాలూకా నుండి: మంచాలకట్ట. బాలయ్య, బెక్కెం కాంతయ్య, పెద్ద మారూర్ యస్. శ్రీనివాసులు, కొప్పునూర్ కాశన్న, జటప్రోల్ షబ్బీర్, చెల్లెపాడు చిన్న నరసింహ. వనపర్తి తాలూకా నుండి: గుమ్మడం హరి కుమార్ రెడ్డి పురుషోత్తం, మహేష్, యాపర్ల దామోదర్,అల్లంపూర్ తాలూకా నుండి కూడవెల్లి ఎం కృష్ణ బైరంపల్లి శ్రీనివాసులు గుందిమల్ల నుండి ఆనంద్ క్యాతూర్ నుండి రామకృష్ణ మారు మునగాల డాక్టర్ రఫిక్ పెంచికలపాడు కురుమూర్తి అనిల్ కుమార్ పల్లెపాడు ఈ సమావేశానికి నిర్వాసితులు మూడు జిల్లాల నిర్వాసితులు పాల్గొన్నారు నిర్వాసితుల కమిటీ డాగోజి గోవిందు శ్రీనివాసులు సుధాకర్ ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకోవడం జరిగింది

# 68 వ ఆవిర్భావ దినోత్సవాలు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో జెండా ఆవిష్కరణలు

కల్లుగీత అమరుల స్ఫూర్తితో హక్కులకై పోరాటం

ముఖ్యమంత్రి కల్లు గీత కార్మికులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించాలి.

కేజీకేస్ నాయకులు పులి నర్సయ్య గౌడ్

గుండెబోయిన రవిగౌడ్. బుర్ర శ్రీనివాస్ గౌడ్







**అక్షర విజేత, ములుగు ప్రతినిధి :** ములుగు : కల్లుగీత కార్మిక సంఘం 68 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ములుగు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో కలుగీత కార్మిక సంఘం జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది . ఈ సందర్భంగా కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షులు పులి నర్సయ్య గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్ జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ లు మాట్లాడుతూ 68 సంవత్సరాలుగా కల్లుగీత కార్మికుల హక్కుల కోసం రాజకీయాలకు అతీతంగా నిరంతరం పోరాటం చేసే సంఘం కల్లు గీత కార్మిక సంఘం అని ఈ సంఘం కల్లుగీత అమరుల స్ఫూర్తితో పనిచేస్తుందని వారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.. 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి టు వీలర్ బైక్ లు ఇవ్వాలని అన్ని సొసైటీలకు 10 ఎకరాల భూమి కొనుగోలు పథకం తక్షణమే కొని ఇవ్వాలని ఏజెన్సీ గీత సొసైటీలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో ఇచ్చిన మాటను ఇప్పుడు నిలబెట్టుకొని సొసైటీలను పునరుద్ధరణ చేసి అన్ని రకాల సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని వారు అన్నారు ఏజెన్సీ గీత కార్మికులందరికీ సెఫ్టి మొకులు తక్షణమే అందించాలని వారు డిమాండ్ చేశారు. ములుగు జిల్లా కేంద్రంలో సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహం ప్రభుత్వం ఏర్పాటు చేయాలని అలాగే సర్దార్ సర్వాయి పాపన్న కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. కల్లుగీత కార్మిక న్యాయమైన సమస్యల పరిష్కారం కొరకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని ఈ సందర్భంగా వారు గీతా కార్మికులకు పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమం లో జిల్లా గౌరవ అధ్యక్షులు పంజాల శ్రీనివాస్ గౌడ్ వచ్చావాయి సారయ్య గౌడ్. మద్దెలఐలు మల్లు గౌడ్. ధోనికేలా రాఘువులుగౌడ్. కందుల బాబు గౌడ్.. ధోనికేలా మల్లికార్జున్ గౌడ్. గడ్డం శ్రీధర్ గౌడ్. రంగు సత్యనారాయణ గౌడ్. కక్కెర్ల అశోక్ గౌడ్.. తాటి నవీన్ గౌడ్ చిక్క అశోక్ గౌడ్. గట్టు శంకర్ గౌడ్. మునిగాల వెంకటేష్ గౌడ్. గాజుల ఈశ్వర్ గౌడ్. రామగోని నరేందర్ గౌడ్. లోడే శ్రీనివాస్ గౌడ్. కక్కెర్ల వెంకటేష్ గౌడ్. తాటి లచ్చులు. శ్రీధర్ గౌడ్. మారగోని రాజు గౌడ్. తాటి రాజశేఖర్ గౌడ్. తాటి కనకసేన గౌడ్ మొక్క రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దండారి ఉత్సవాలు





**అక్షర విజేత:అదిలాబాద్ జిల్లా బ్యూరో :** అదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల కేంద్రంలోని బలన్ పూర్ గ్రామంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ప్రతి సంవత్సరం, సంప్రదాయంగా జరుపుకునే, ఈ దండారి పండుగకు గ్రామంలోని గుస్సాడి బృందం, ఎల్లయ్య పల్లి, గ్రామం, నుండి బలన్ పూర్,గ్రామానికి అతిథులుగా వచ్చినటువంటి గ్రామ పెద్దలు, యువతి యువకులు, భక్తి శ్రద్ధలతో భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, దండారి ఉత్సవాలు ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలు, అని పూజారులు మాత గంగమ్మ, మహాలక్ష్మి దేవతలకు ప్రత్యేక పూజలు చేసి, గ్రామ పెద్దలంతా కలిసి ప్రత్యేక పూజలు చేసి, భక్తి శ్రద్ధాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. అనంతరం గ్రామస్తులు అన్నదాత కార్యక్రమం నిర్వహించి భక్తులకు అన్న ప్రసాదం వడ్డించారు. గ్రామ పెద్దల్లోని పెద్దలు, మహిళలు, చిన్నారులు, యువతీ, యువకులు, అందరూ ఉత్సాహంతో పాల్గొన్నారు. దండారి స్వామి గ్రామం ఐక్యత, ఆదివాసి సంస్కృతి ప్రతిబింబం నుంచే విశిష్టత వేడుకలు నిలిచాయి.

# ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా అయితే అది ఫ్యాటీ లివర్ సమస్య కావచ్చు



మన శరీరంలో లివర్ అనేక ముఖ్య విధులను నిర్వహిస్తుంది. సుమారుగా 800 జీవక్రియలు సక్రమంగా నిర్వర్తించేందుకు లివర్ అవసరం అవుతుంది. అయితే లివర్ చేసే పనుల వల్ల అందులో కొవ్వు పేరుకుపోతుంది. దీంతో ఫ్యాటీ లివర్ సమస్య వస్తుంది. దీన్ని రెండు రకాలుగా చెబుతారు. నాన్ ఆల్కహాలిక్, ఆల్కహాలిక్ అని ఫ్యాటీ లివర్ రెండు రకాలుగా ఉంటుంది. మద్యం ఎక్కువగా సేవించడం వల్ల ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ వ్యాధి వస్తుంది. మద్యం సేవించకపోయినా తీసుకునే ఆహారాల వల్ల శరీరంలో కొవ్వు పేరుకుపోయి నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ వ్యాధి వస్తుంది. అయితే రెండింటిలోనూ లక్షణాలు సమానంగా కనిపిస్తాయి. వాటిని గుర్తించడం ద్వారా ఫ్యాటీ లివర్ సమస్య వచ్చిందని అర్థం చేసుకోవచ్చు.

# మానుకోటలో కాళ్లగజ్జల హిమ్మతి



'మా భూములు మాగ్గావాలే' అంటూ లగచర్లలో లంబాడీ బిడ్డల లడాయి మట్టిబిడ్డల పంతానికి అద్దం పట్టింది. భూమి కోసం జరిగిన అన్ని పోరాటాల్లో భూమిపుత్రులే గెలిచారు తప్ప, రాజ్యం ఎన్నడూ పైచేయి సాధించలేదు. ఉన్న ఊరు కన్న తల్లితో సమానమని అంటారు. ఏ కన్నతల్లి తన సొంత బిడ్డకు శాపనార్థాలు పెట్టదు. కానీ, తన సొంత నియోజకవర్గ ప్రజలే 'నీ అధికారం కాలిపోను' అని శపించే దారుణ పరిస్థితికి దిగజారిన తర్వాత ముఖ్యమంత్రిగా ఉండి ఏం లాభమో ఆలోచించుకోవాలి. రాజకీయ వ్యవస్థలో ఏ నాయకుడికైనా తన సొంత నియోజకవర్గమే మొదటి ప్రాధాన్యంగా ఉంటుంది. అందుకే అంటారు వడ్డించేవాడు మనవాడైతే ఏ మూల న కూర్చున్నా డోకా ఉండదని. కానీ, ఆ వడ్డిం చే వాడే నడ్డి విరిచే వాడయ్యాడని కొడంగల్ ప్రజలు కన్నీళ్లు పెట్టే దుస్థితి నెలకొన్నది. ఫార్మా కంపెనీలకు తమ భూములను ధారాదత్తం చెయ్యబోమని, 'మా భూములు మాకే'నని మర్లబడ్డ లగచర్ల రైతుల లడాయిని బెదిరింపులతో, అక్రమ కేసులతో, తన రాజ్యహింసతో, పోలీసుల అణచివేతతో కప్పిపుచ్చాలని రేవంత్‌రెడ్డి చూస్తున్నారు. కానీ, మండే సూర్యుడిని గొంగడిలో దాచడం, నిప్పు రవ్వలను బట్టలో మూలకట్టడం, పారే ఏరును వలలో బంధించడం సాధ్యం కాదని తెలియ దు పాపం. పోరాటాల పురిటిగడ్డలో ప్రశ్నించడానికి అనుమతి తీసుకోవాల్నా? తల్లిపాలు తాగడానికి బిడ్డకు అనుమతి కావాల్నా? గిరిజనులకు, రైతు బిడ్డలకు భూమితో విడదీయరాని అనుబంధం ఉంటుంది. అది తల్లిపాలలాంటి పేగు బంధం. తల్లి నవమాసాలు మోసి అన్నం మెతుకులు అలవాటు అయ్యేదాకా పాలిచ్చి సాకితే, నేల తల్లి, వ్యవసాయ భూమి మాత్రం కట్టె కాలే దాకా అన్నం పెడుతూ తల్లిలా సాకుతుంది. ఆ తల్లిలాంటి భూమిని లాక్కుంటామంటే లడాయి చెయ్యక లొంగిపోతారా? పాలకులకు సైతం పరిమితులుంటాయని మర్చిపోవద్దు. లగచర్ల లడాయికి సంఘీభావంగా మానుకోటలో ధర్నా పెడితే అనుమ తి లేదన్న కాంగ్రెస్ ప్రభుత్వం.. గిరిజనుల భూములు లాక్కోవడానికి ఎవరి అనుమతి తీసుకున్నది? భూమి అంటే కేవలం రియల్ ఎస్టేట్ సరిహద్దులుగానే కనిపించే రేవంత్‌కు భూమి బంధం విలువ తెలుసా? ఈ నేలపై జరిగిన అనేక తిరుగుబాటులు భూమి కోసం, భుక్తి కోసం, తాడిత, పీడిత ప్రజల విముక్తి కోసం జరిగినవే. నాడు భారత స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్‌వారితో జరిగిన పోరు, నిజాం నవాబు రజాకార్లకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం%ొ% ఏవైనా భూమి కోసం జరిగినవే. నాడు జల్, జంగల్, జమీన్ నినాదంతో కొమురం భీం పోరుసల్పిన నేల ఇది. దేశ్‌ముఖ్ దొరలను ఉరికిచ్చిన చాకలి ఐలమ్మ నడయాడిన నేల ఇది. జైలు గోడల మధ్య మగ్గుతూ ఆ గోడలపైనే బొగ్గుతో 'నా నిజాము తరతరాల బూజు' అని రాసి సంకెళ్ల మధ్య సైతం సమరం సాగించిన ధీశాలి దాశరథి పుట్టిన గడ్డ ఇది. 'అన్యాయాన్నెదిరిస్తే నా గొడవకు సంతృప్తి. అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తి ప్రాప్తి. అన్యాయాన్నెదిరించినోడు నాకు ఆరాధ్యుడు' అన్న ధిక్కార స్వరం కాళోజీని కన్న నేల ఇది. పోరాటాలకు పుట్టినిల్లు అయిన ఓరుగల్లు నుంచే కాంగ్రెస్ ప్రభుత్వంపై భారత రాష్ట్ర సమితి పోరుకు సిద్ధమైంది. మా జాతి బిడ్డలకు జరిగిన అన్యాయంపై గర్జించడానికి మానుకోట గడ్డకు బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన బలగంతో వస్తున్నారన్న మతలబును అందుకొని నలుమూలల నుంచి వేలాదిమంది ప్రజలు మానుకోట నడిబొడ్డుకు చేరుకున్నారు. అడుగడుగునా సర్కారు పెట్టిన నిర్బంధం, కోర్టు విధించిన పరిమితికి మించి గిరిజన బిడ్డలు మానుకోట గడ్డకు తరలిరావడం విశేషం. లగచర్లలో లడాయి జరిగితే మానుకోటకు ఏం సంబంధం? అన్న ప్రభుత్వ ప్రశ్నకు ప్రజా స్పందనే సమాధానమైంది. మానుకోట రాళు _ నాడు తెలంగాణ ఉద్యమ సత్తా ప్రపంచానికి చాటాయి. నేడు అదే మానుకోట రాళ్లను ముద్దాడి ఆ స్ఫూర్తిని నరనరాన నింపుకొని కాంగ్రెస్ కోటను బద్దలు కొట్టడానికి ప్రతీ తెలంగాణ బిడ్డ కంకణబద్ధులు కావడం.

# మెగా జాబ్ మేళా పై విస్తృత ప్రచారం

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** ఎక్కువ మంది నిరుద్యోగ యువత జాబ్ మేళాకు హాజరై సద్వినియోగం చేసుకునేలా ఫ్లెక్సీ బ్యానర్లు,హోర్డింగులు,గోడపత్రికలు ఏర్పాటు చేయండి. మెగా జాబ్ మేళా ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఒక గొప్ప అవకాశం- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ ఈనెల 25న హుజూర్నగర్ లో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా పై విస్తృత ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు . ఆదివారం ఆయన మెగా జాబ్ మేళా నిర్వహణపై అదనపు కలెక్టర్ కె. సీతారామారావు తో కలిసి సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి,కోదాడ ఎం ఎల్ ఏ ఉత్తమ్ పద్మావతి లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఈ నెల 25 న హుజూర్నగర్ లోని పెర్ల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్ ( సబ్ రిజిస్టర్ కార్యాలయం వెనక) లో ఉదయం 8 గంటలనుండి జాబ్ మేళా ను నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు.ఈ జాబ్ మేళాకు రాష్ట్రంలోని 150 పెద్ద, పెద్ద కంపెనీలు రానున్నాయని, 5000 వరకు నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నాయని ఆయన వెల్లడించారు. ఈ జాబ్ మేళాకు ఎస్ఎస్ సి,ఇంటర్,డిగ్రీ,పి జి,ఐటి ఐ,డిప్లొమా,ఎం బి ఏ,బి టెక్,ఫార్మసీ,తదితర కోర్సులలో ఉత్తీర్ణత కలిగిన, 18 నుండి 40 సంవత్సరాల మధ్య వయసున్న నిరుద్యోగ యువత అర్హులని వివరించారు. అందువల్ల ఈ జాబ్ మేళాలను జిల్లాలోని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకునే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. ఇందుకుగాను ఫ్లెక్సీలు, బ్యానర్లు, హోర్డింగులు, కరపత్రాలను పెద్ద ఎత్తున ముద్రించాలని , అన్ని పట్టణాలలో జన సమ్మర్థం ఎక్కువగా ఉండే ప్రదేశాలలో ఫ్లెక్సీ బ్యానర్లు, హోర్డింగులు ఏర్పాటు చేయాలని, గోడపత్రికలను బస్సులు కళాశాలల వద్ద అతికించాలని చెప్పారు. జాబ్ మేళాకు వచ్చే నిరుద్యోగ యువతకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, జాబ్ మేళా



నిర్వహించనున్న పెర్ల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్ పక్కనే ఉన్న స్వర్ణ వేదిక ఫంక్షన్ హాలులో ఉదయం అల్పాహారం మొదలుకొని, మధ్యాహ్న భోజనము, అన్ని వసతులు ఏర్పాటు చేస్తామని చెప్పారు నిరుద్యోగ యువత జాబ్ మేళాకు వచ్చి ఉద్యోగాలు పొందే విధంగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, జాబ్ మేళా హాజరయ్యే వారు 5 సెట్ల రెజ్యూమ్ తో పాటు , ఇటీవలి కాలంలో తీసుకున్న రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోగ్రాఫ్ తో సహా హాజరుకావాలని కోరారు. నిరుద్యోగ యువత ఉన్న చోటు నుండే క్యూ ఆర్ కోడ్ ద్వారా ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని స్పష్టం చేశారు జాబ్ మేళా నిర్వహణపై ఈ నెల 22 న రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఉదయం 11 గంటలకు సూర్యాపేటలో ఉమ్మడి నల్గొండ జిల్లాలోని కళాశాలల ప్రిన్సిపాల్ లు, తదితరులతో సమావేశం నిర్వహించనున్నారని,, అందువల్ల ఈ సమావేశానికి ప్రిన్సిపల్స్ అందరూ హాజరుకావాలని, సూర్యపేట తో పాటు, నల్గొండ ,యాదాద్రి భువనగిరి జిల్లాల ఇంటర్మీడియట్ విద్యాధికారులతో సమన్వయం చేసుకొని అందరు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు జాబ్ మేళా నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ,ప్రత్యేకించి వారి పరిధిలోని అన్ని కూడళ్ళు, బస్టాండ్లు ,జన సమర్థం ఎక్కువగా ఉన్న ప్రదేశాలలో ఫ్లెక్సీలు, హోర్డింగ్ లు ఏర్పాటు చేయించాలన్నారు.




అన్ని బస్సులకు పోస్టర్లు అతికించేలా చూడాలని, ఆర్టీసీని రీజినల్ మేనేజర్ ను ఆదేశించారు.అదనపు కలెక్టర్ కె. సీతారామారావు ,ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, డిఆర్డిఓ, జిల్లా పరిశ్రమల మేనేజర్, జిల్లా ఇంటర్ వైద్యాధికారి,జిల్లా విద్యాశాఖ అధికారి,జిల్లా ఉపాధి కల్పనాధికారి, ఆర్ టి సి ఆర్ ఎం, తదితరులు, హాజరయ్యారు జారీ చేసిన వారు జిల్లా పౌర సంబంధాల అధికారి,

# నో కింగ్స్: అమెరికాలో నిరంకుశ పాలనకు వ్యతిరేకత

**అక్షర విజేత :** డోనాల్డ్ ట్రంప్ విధానాలను వ్యతిరేకిస్తూ అమెరికాలో "నో కింగ్స్" (రాజులు లేరు) నిరసనలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. ఈ నిరసనలు అమెరికా తోబాటు యూరప్ దేశాలలో కూడా వ్యాపించినాయి. వేలాది మంది ప్రజలు వీధుల్లోకి దిగి ట్రంప్ పాలనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.

**"నో కింగ్స్" నిరసనలు ఎందుకు?**

అమెరికాఅధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయాలు ప్రజలలో తీవ్ర అసంతృప్తిని రేపాయి. విద్య, భద్రత, వలస విధానం వంటి అనేక రంగాల్లో ఆయన చర్యలు నిరంకుశ స్వభావాన్ని ప్రదర్శిస్తున్నాయని ప్రత్యక్ష సాక్షుల భావన. ట్రంప్ కేవలం పది నెలల పాలనలోనే అనేక నిబంధనలను కఠినతరం చేశారు. ఇది విద్యార్థుల నుంచి పౌరహక్కుల కార్యకర్తల వరకు అనేకరకాల ప్రజలను ప్రభావితం చేసింది. అమెరికాలో డోనాల్డ్ ట్రంప్ పట్ల ప్రస్తుతం వ్యక్తమైన విమర్శలు మరియు నిరసనలు అనేక కారణాల వల్ల ఉద్భవించాయి. ఈ వ్యాసంలో, ట్రంప్ యొక్క వివాదాస్పద చర్యలు, న్యాయ వ్యవస్థతో ఘర్షణ మరియు అంతర్జాతీయ ప్రతిస్పందనలు ప్రధాన కారణాలుగా చెప్పవచ్చు.

**అధికార విస్తరణ ప్రయత్నాలు:**

ట్రంప్ యొక్క పాలనా చర్యలు తరచుగా అధికార విస్తరణా లక్షణాలను ప్రదర్శిస్తున్నాయి, ఇది నిరసనలకు ముఖ్య కారణం. స్వయంచాలకంగా లభించే పౌరసత్వ హక్కును (బర్త్ రైట్ సిటిజన్షిప్ హక్కు ను) ట్రంప్ ప్రభుత్వం రద్దు చేయడానికి ప్రయత్నించింది. ఈ నిర్ణయాన్ని సియాటిల్ ఫెడరల్ కోర్టు రాజ్యాంగ విరుద్ధంగా పేర్కొని తాత్కాలికంగా నిలిపివేసింది.ఇది అమెరికా రాజ్యాంగంలోని 14వ సవరణకు వ్యతిరేకమైనదని కోర్టు భావించింది.

**నిరసనల స్వరూపం:**

ఈ నిరసనలుఅమెరికాలోని వివిధ నగరాలతోపాటు లండన్ వంటి యూరపియన్ నగరాల్లో కూడా జరిగాయి. దాదాపు 2,500 మందికి పైగా ప్రజలు ఈ నిరసనల్లో పాల్గొన్నారు. నిరసనకారులు తమ చేతుల్లో "నో కింగ్స్" అని వ్రాసిన ప్లకార్డును పట్టుకుని, "మా దేశానికి రాజు లేడు" అనే సందేశాన్ని స్పష్టం చేశారు. సాన్ ఫ్రాన్సిస్కోలోని ఓషియన్ బీచ్ వంటి ప్రదేశాల్లో నిరసనకారులు "నో కింగ్స్ ఎస్ కింగ్స్ ఆన్- 50" అనే సందేశాన్ని మానవులతో రూపొందించి, ట్రంప్ ఫాసిస్ట్ పాలనకు వ్యతిరేకంగా నిలబడ్డారు.

**సామాజిక మాధ్యమాల ప్రభావం:**

సోషల్మీడియా ఈ ఉద్యమాన్ని వేగంగా వ్యాపింపజేసింది. " నో కింగ్స్" హాష్ట్యాగ్ తో అనేక వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఒక సోషల్ మీడియా ప్రకటనలో, "నో కింగ్స్ " నిరసనలు ట్రంప్ కోసం కాదు, ఇబ్బందులలో ఉన్న వారికి వారు ఒంటరి కాదని తెలియజేయడానికి... ఫాసిజంపై గల అంధ విధేయతను సహించము అని రిపబ్లికన్లకు తెలియజేయడానికి" అని పేర్కొన్నారు. ఈ నిరసనలకు మాజీ విద్యాశాఖ మంత్రి హిల్లారీ క్లింటన్ తదితర ప్రముఖులు మద్దతు తెలిపారు.

**ట్రంప్ పాలనపై ఆందోళనలు:**

ట్రంప్ రెండొవ సారి పదవికి ఎన్నిక కావడంతో, అనేక ఆందోళనలు తలెత్తాయి. ఆయన తన మొదటి పదవికాలంలో రెండుసార్లు అభిశంసన తీర్మానానికి గురయ్యారు. మొదటిసారి ఉక్రెయిన్ విషయంలో అధికార దుర్వినియోగం, కాంగ్రెసును అడ్డుకున్నందుకు 2019లో అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టబడింది. రెండవసారి 2021లో జనవరి 6న కాపిటల్ పై దాడి జరిగిన తర్వాత, తిరుగుబాటును ప్రేరేపించినందుకు మరో అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టబడింది. రెండు సందర్భాల్లోనూ సెనేట్ ఆయనను నిర్దోషిగా ప్రకటించింది.

**వాణిజ్య విధానాలపై అసంతృప్తి:**

ట్రంప్ వాణిజ్య విధానాలు కూడా అంతర్జాతీయ అసంతృప్తికి కారణమయ్యాయి. ఏప్రిల్ 2025లో, ఆయన భారత్ తదితర దేశాలపై 10 నుంచి 50 శాతం దాకా సుంకాలు విధించారు. భారత్ పై 26 శాతం ప్రతీకార సుంకాలు విధిస్తామని ప్రకటించిన ట్రంప్, తర్వాత దాన్ని 27 శాతంగా సవరించారు. ఈ నిర్ణయం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో పెను కుదుపును సృష్టించింది. ట్రంప్ విధించిన టారిఫ్లు (సుంకాలు) ప్రపంచ వ్యాపారాన్ని బాగా ప్రభావితం చేశాయి . ఈ ఏకపక్ష నిర్ణయాలు అమెరికా వ్యాపార భాగస్వామ్యాలకు హాని కలిగించే అవకాశం ఉండడంతో, యూరపియన్ యూనియన్ దేశాలు వాటి వ్యతిరేకతను వ్యక్తం చేశాయి.

**జనాదరణ లేని విదేశాంగ విధానాలు:**

ట్రంప్ యొక్క విదేశాంగ విధానాలు, ప్రపంచ సహకారానికి బదులుగా అమెరికా ముందుండే విధానాన్ని ప్రోత్సహించడం వలన, యూరప్ లోని అనేక ప్రజల్లో అసంతృప్తిని రేపింది. ఇది యూరప్ నగరాలలో కూడా "నో కింగ్స్" నిరసనలకు దారితీసింది.

**రాజకీయ ప్రతిస్పందన:**

రిపబ్లికన్ పార్టీ లోనే కొంతమంది ట్రంప్ నుంచి దూరం వైపు కదిలారు. 2021లో జరిగిన రెండవ అభిశంసన తీర్మానంలో 57 సెనేటర్లు "దోషి"గా, 43 మంది "దోషి కాదు"గా వోటు చేశారు. ఇందులో 7 రిపబ్లికన్ సెనేటర్లు కూడా ట్రంప్ పై "దోషి" వోటు చేసి, ఆయన పట్ల తమ పార్టీలోనే అసంతృప్తి ఉందని సూచించారు. ఇటీవల, జూన్ 2025లో హౌస్ ఆఫ్ రిప్రెసెంటేటివ్ లో మరో అభిశంసన తీర్మానాన్ని ఓటమిని పొల్చడం, ట్రంప్ పట్ల రాజకీయ మద్దతు ఇంకా ఉందని తెలియజేస్తుంది.

**న్యాయ వ్యవస్థతో ఘర్షణ:**

ట్రంప్ తనపై నడుస్తున్న న్యాయపరమైన విచారణలను నిరంతరం అడ్డుకోడానికి ప్రయత్నించాడు.

**నేర నిర్ధారణ నుండి తప్పించుకోవడం:**

ఎన్నికలను తిప్పికొట్టే ప్రయత్నాల కేసులో, ప్రత్యేక సలహాదారు జాక్ స్మిత్ తన విచారణలో "నేర నిర్ధారణకు సరిపడిన ఆధారాలు" ఉన్నట్లు నివేదించాడు . కేవలం ట్రంప్ 2024లో మళ్లీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు కాబట్టి, ఒక పదవిలో ఉన్న అధ్యక్షుడిని ప్రాసిక్యూట్ చేయలేని నియమం వలన ఈ కేసు రద్దు చేయబడింది . ఇది అతను న్యాయ వ్యవస్థ నుండి తప్పించుకున్నాడనే భావనకు దోహదం చేసింది.

**పూర్వ అధ్యక్షుని నిర్బంధ హక్కు:**

2020 ఎన్నికలను తిప్పికొట్టే ప్రయత్నాలు కోసం ట్రంప్ పై ఫెడరల్ నేర కేసు వెల్లడైయింది . ఈ కేసులో, అతని అధికారిక చర్యలకు నిర్బంధ హక్కు (ఇమ్మునిటీ) ఉందా అనే ప్రశ్న సుప్రీంకోర్టుకు వచ్చింది. సుప్రీంకోర్టు, పూర్వ అధ్యక్షుడికి అతని "అధికారిక చర్యలకు" కనీసం "ప్రిసంప్టివ్ నిర్బంధ హక్కు" ఉంటుందని, కానీ "గైర-అధికారిక చర్యలకు" నిర్బంధ హక్కు ఉండదని తీర్పు ఇచ్చింది . ఈ తీర్పు వలన, ట్రంప్ యొక్క అనేక వివాదాస్పద చర్యలు అధికారికమైనవో కావో నిర్ణయించడం కష్టతరమైంది.



**ఎన్నికల సమగ్రతపై జోక్యం:**

ట్రంప్ యొక్క ఇతర చర్యలు ఎన్నికల ప్రక్రియపై అతని ప్రభావాన్ని పెంచుకోవడానికి ప్రయత్నించినట్లు కనిపిస్తుంది. సుప్రీంకోర్టు స్వతంత్ర ఫెడరల్ ఏజెన్సీల నేతలను "కారణం లేకుండా" పదవి నుండి తొలగించే అధికారం గురించి వినియోగిస్తున్న కేసును పరిశీలించనున్నది . ఫెడరల్ ఎలక్షన్ కమిషన్ పై నియంత్రణను పెంచుకోవడమే ఇందుకు ఉద్దేశ్యంగా కన్పిస్తుంది.

**నిరసనల అర్థం:**

"నోకింగ్స్" నిరసనలు కేవలం ట్రంప్ విధానాలకు వ్యతిరేకత మాత్రమే కాదు, ప్రజాస్వామ్య విలువల పట్ల గల నిబద్ధతను కూడా ప్రతిబింబిస్తున్నాయి. ఈ ఉద్యమం ప్రజల సామూహిక శక్తిని, అధికార వర్గాల చర్యలను ప్రశ్నించే సామర్థ్యాన్ని చూపుతుంది. అమెరికాలో ఇప్పుడు జరుగుతున్న రాజకీయ చర్చలకు ఈ నిరసనల కేంద్రంగా ఉన్నాయి. చివరిగా..."నోకింగ్స్" నిరసనలు అమెరికా ప్రజలలో నిరంకుశ పాలన పట్ల వ్యక్తమయ్యే అసంతృప్తికి నిదర్శనం. వివిధ రంగాల్లో ట్రంప్ చర్యలు, అభిశంసన తీర్మానాలు, వివాదాస్పద వాణిజ్య విధానాలు ఈ నిరసనలకు కారణమయ్యాయి. ప్రజాస్వామ్యం అనేది ప్రజల చేతుల్లోనే ఉందని, దానిని సురక్షితంగా ఉంచడం ప్రతి పౌరుని బాధ్యత అని ఈ ఉద్యమం స్పష్టం చేస్తుంది. ట్రంప్ పాలనకు వ్యతిరేకంగా ఏకమైన ప్రజల సంఘాలు, ప్రజాస్వామ్య విలువల రక్షణ కోసం వారి నిబద్ధతను ప్రదర్శిస్తున్నాయి.అమెరికా ప్రజలు మరియు యూరప్ నివాసులు చట్టం పాలన మరియు ప్రజాస్వామ్య విలువల పట్ల గల నిబద్ధతను ట్రంప్ విధానాలు మరియు చర్యలు హాని చేస్తున్నాయని భావిస్తున్నారు. న్యాయ వ్యవస్థపై దాడులు, అధికార విస్తరణ ప్రయత్నాలు, మరియు ప్రపంచ సహకారాన్ని తిరస్కరించడం వంటి చర్యలు ఈ నిరసనలకు ప్రధాన కారణాలు. ఈ నిరసన ఉద్యమం ప్రజలు తమ ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారనే స్పష్టమైన సందేశాన్ని ఇస్తుంది.

డాక్టర్. కోలాహలం రామ్ కిశోర్. 9849328496.

# వెర్రితలలు వేస్తున్న స్వేచ్ఛ

ఒక దినపత్రికలో ఇటీవల కేసీఆర్ గురించి ప్రచురితమైన తాటికాయంత శీర్షిక ఆయనపై దుష్ప్రచారానికి పరాకాష్ఠ. తెలంగాణ సాధకుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, ప్రజల ఆరాధ్య నాయకుడిపై ఆ వార్తా పత్రిక విషం కక్కిందనడానికి ఆ శీర్షికే నిదర్శనం. ప్రజాస్వామ్యంలో మీడియాను ఫోర్త్ ఎస్టేట్‌గా పరిగణిస్తుంటాం. అలాంటిది ఒక పత్రికకు ప్రజా జీవితంలో ఏ వార్త ప్రధానమో, ఏది కాదో అర్థం కాని పరిస్థితి నెలకొనడం శోచనీయం. ఆ పత్రికకు ఎంత కసి, కక్ష ఉంటే తప్ప ఇంతటి దుస్సాహస శీర్షికతో కూడిన ఒక వార్త ప్రచురిస్తుంది? ప్రజా సంక్షేమాన్ని కాంక్షిస్తూ, విలువలు పాటించవలసిన జర్నలిజం.. నిజనిర్ధారణ సిద్ధాంతాన్ని గాలికి వదిలేసి, విద్వేషపూరిత విష ప్రయోగం మనుషుల మస్తిష్కాల్లోకి జొప్పించజూడటం హేయనీయం. కేసీఆర్ వ్యక్తిత్వ హననానికి నిర్లజ్జగా, నిర్హేతుకంగా సదరు పత్రిక పూనుకోవడం అత్యంత దారుణం. మానసిక హీన దుర్బల ఉద్వేగంలో ఉచ్చరించిన పదజాలాన్ని సార్వజనీన ఆమోదమైందని, సత్యదూర భావనలను ప్రచురించడం ఏ పాటి జర్నలిజం నైతిక వర్తనమో అర్థం కావడం లేదు. దేశ కాలమాన పరిస్థితులను,



సమస్యల విషవలయంలో చిక్కుకున్న ప్రజలను కాపాడుకోవడానికి సువిశాల మానవీయ దృక్పథంతో విలువలకు కట్టుబడి భావనలను వ్యక్తపరచవలసిన పత్రిక చేయవలసిన పని ఇదేనా? పొద్దస్తమానం మానవ ఉద్వేగాలతో ఆటలాడుతూ జర్నలిజాన్ని పచ్చి వ్యాపారాత్మకంగా, స్వార్థపూరిత ప్రయోజనాల కోసం బలి చేస్తూ సంయమనం, సుహృద్భావం, ప్రజా సంక్షేమం.. ప్రమాణాలుగా విరజిల్లవలసిన మాధ్యమం పచ్చి ప్రకోపాల వ్యక్తీకరణకు వాహకమై ప్రజలను రెచ్చగొట్టి సమాజ కల్లోలానికి ప్రేరేపించడం విచారించదగిన దుష్పరిణామం. ఉద్రేకాలను పురిగొల్పుతూ తాము సంధించే విషపూరిత, విద్వేషపూరిత శీర్షికల వల్ల సాధించేదేముంది? ఏ రాజకీయ పక్షాన్నో, ఏ పార్టీ నాయకుడినో సమర్థించి తను పబ్బం గడుపుకోవడానికి జర్నలిజం వ్యవస్థనే సాధనంగా మలుచుకోవడం ఒక దుష్ట సాంప్రదాయం. భారత రాజ్యాంగం ప్రసాదించిన 'స్వేచ్ఛ' వెర్రితలలు వేస్తున్న జర్నలిజం నియంత్రణ కోల్పోయి ఇలాంటి శీర్షికలు పెడుతూ ప్రజలను మభ్యపెడుతున్నది. తమ స్వార్థపూరిత పరిధిలో సమాజాన్ని నియంత్రించాలనుకోవడం పరమ దుర్మార్గం. ఏది రాస్తే ప్రజలకు చేరుతుందనేది ప్రధానం కాదు. ఏది రాసినా చెల్లుబాటు అవుతుందని.. స్వేచ్ఛ పేరుతో ఇంతగా దిగజారిన పరిస్థితిని కల్పించే ఏ మాధ్యమమైనా ఖండనీయమే. రాష్ట్ర సాధనే ఏకైక లక్ష్యంగా అహరహం తపించి, రాష్ట్రాన్ని సాధించి, ప్రజా సంక్షేమానికి కట్టుబడి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన మహోన్నత వ్యక్తి కేసీఆర్. దేశంలో ఎవరికీ ఊహకందని నిర్మాణాత్మక ప్రగతి పథకాలను ప్రవేశపెట్టి, సర్వవిధాలుగా తెలంగాణను తీర్చిదిద్దిన మహా మనీషి కేసీఆర్. అలాంటి వ్యక్తిని కించపరుస్తూ అదే సెన్సేషనల్ వార్తగా ప్రచురిస్తూ పైశాచికానందాన్ని పొందడం జర్నలిజానికి ఒక మాయని మచ్చ.

# ప్రపంచంలో అత్యంత ప్రమాదకరమైన డ్రోన్.. భారత్ దగ్గర ఈ తిరుగులేని ఈ ఆయుధం ఉందా?





భారతదేశం- పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు గణనీయంగా పెరిగాయి. టర్కీ, ఇతర దేశాల ఆయుధాలపై ఆధారపడటం ద్వారా పాకిస్తాన్ భారతదేశాన్ని లక్ష్యంగా చేసుకుంటోంది. అయితే భారతదేశం వారి డ్రోన్లన్నింటినీ ధ్వంసం చేసింది. ప్రపంచంలో అత్యంత ప్రమాదకరమైన డ్రోన్ ఏదో మీకు తెలుసా? భారతదేశానికి అంత నమ్మదగిన ఆయుధం ఉందా? భారతదేశంలో ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన, ప్రమాదకరమైన డ్రోన్ %పీు%9 రీపర్ ఉందని తెలిస్తే ఆశ్చర్యపోతారు.

### ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన 9 రీపర్ డ్రోన్:

9 రీపర్ ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన, అధునాతన డ్రోన్‌గా పరిగణిస్తారు. దీనిని అమెరికా నిర్మించింది. శత్రువును పర్యవేక్షించడానికి, గూఢచర్యం చేయడానికి, దాడి చేయడానికి ఉపయోగిస్తారు. ఈ డ్రోన్ చాలా ఎక్కువసేపు, చాలా ఎత్తులో ఎగురుతుంది. అదనంగా ఇది రహస్యంగా, ఖచ్చితత్వంతో శత్రు స్థానాలపై దాడి చేయగలదు. అమెరికాకు చెందిన %పీు%-9 రీపర్ డ్రోన్ ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన, ప్రమాదకరమైన డ్రోన్‌గా పరిగణిస్తారు. 9 రీపర్‌ను అమెరికాకు చెందిన జనరల్ అటామిక్స్ ఏరోనాటికల్ సిస్టమ్స్ అభివృద్ధి చేసింది. ఈ డ్రోన్ గురించి అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే దాని శక్తి, పరిధి. 9 రీపర్ దాదాపు 1900 కి.మీ. విమాన పరిధిని కలిగి ఉంటుంది. 50,000 అడుగుల ఎత్తులో ఎగురుతుంది. దీని వేగం గంటకు దాదాపు 482 కిలోమీటర్లు. ఈ డ్రోన్ ఒకేసారి 1800 కిలోల ఇంధనంతో ఎగురుతుంది. అలాగే 1700 కిలోల ఆయుధాలను కూడా మోసుకెళ్లగలదు.

### దీనిని ఎలా నియంత్రిస్తారు?

9 రీపర్‌ను ఇద్దరు కంప్యూటర్ ఆపరేటర్లు నేలపై కూర్చుని వీడియో గేమ్ లాగా నియంత్రిస్తారు. దీని పొడవు 36.1 అడుగులు. రెక్కల వెడల్పు 65.7 అడుగులు, ఎత్తు 12.6 అడుగులు. దీని బరువు దాదాపు 2223 కిలోగ్రాములు. దీనికి 7 కఠినమైన పాయింట్లు ఉన్నాయి. ఇది 4 114 హెల్‌ఫైర్ క్షిపణులతో సాయుధమైంది. ఇవి ఖచ్చితమైన గాలి నుండి భూమికి దాడులను నిర్వహిస్తాయి. దీనితో పాటు, ఇది రెండు 12 పావ్‌వే లేజర్ గైడెడ్ బాంబులతో కూడా అమర్చబడి ఉంటుంది. ఈ ఆయుధాలు దానిని మరింత ప్రమాదకరంగా మారుస్తాయి.

### భారత్ వద్ద ఈ డ్రోన్ ఉందా?

అయితే ఈ డ్రోన్ భారత్ వద్ద ఉందా? ముమ్మందు అవును అనే చెప్పొచ్చు. ఎందుకంటే 9 రీపర్ డ్రోన్ కోసం భారతదేశం అమెరికా మధ్య ఇప్పటికే ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందం మొత్తం విలువ దాదాపు రూ.34,500 కోట్లు. డ్రోన్ల నిర్వహణ, మరమ్మత్తు కోసం భారతదేశంలో ఒక ప్రత్యేక సౌకర్యాన్ని కూడా ఏర్పాటు చేశారు. అంటే ఇది భారత్ వద్ద కూడా ఉండనుంది.

# తత్కాల్ టిక్కెట్లు బుక్ కావడానికి సులభమైన మార్గాలేంటో తెలుసా?

భారతీయ రైల్వేలు ప్రతిరోజూ కోట్లాది మంది ప్రయాణిస్తాయి. పండుగల సమయంలో రైలులో ప్రయాణికుల సంఖ్య అనేక రెట్లు పెరుగుతుంది. మీరు ధృవీకరించబడిన టికెట్ పొందడానికి చాలా కష్టపడాల్సి రావచ్చు. కన్ఫర్మ్ టికెట్ పొందడానికి మీకు తత్కాల్ బుకింగ్ చేసుకునే అవకాశం ఉంది. కానీ తత్కాల్ టికెట్ బుక్ చేసుకోవడం కూడా అంత సులభం కాదు. కానీ చింతించాల్సిన అవసరం లేదు. కొన్ని ట్రిక్స్ గురించి తెలుసుకుందాం. దీని ద్వారా మీరు ఇతరులకన్నా చాలా వేగంగా తత్కాల్ టిక్కెట్లను (తత్కాల్ రైలు టికెట్ నిర్ధారించండి) బుక్ చేసుకోవచ్చు. అలాగే మీరు చాలా సులభంగా కన్ఫర్మ్ టికెట్ పొందుతారు.

### మీ ఇంటర్నెట్ కనెక్షన్‌ను తనిఖీ చేయండి

రైలులో తత్కాల్ టిక్కెట్లు బుక్ చేసుకునే ముందు మీరు మీ ఇంటర్నెట్ కనెక్షన్‌ను తనిఖీ చేయాలి. తత్కాల్ బుకింగ్‌లో, మీకు సరైన సమయం 1-2 నిమిషాలు దొరకదు. అటువంటి పరిస్థితిలో ఈ సమయంలో మీ ఇంటర్నెట్ కనెక్షన్ డిస్‌కనెక్ట్ అవుతుంటే కష్టం అవుతుంది.

### లాగిన్ అవ్వడానికి సరైన సమయం ఏది?

తత్కాల్ బుకింగ్ చేయడానికి మీరు సరైన సమయంలో లాగిన్ అవ్వాలి. %ూజ% కోచ్ కోసం తత్కాల్ బుకింగ్ ప్రతి రోజు ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుంది. అలాగే స్లీపర్ కోచ్ కోసం తత్కాల్ బుకింగ్ ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుంది. బుకింగ్ ప్రారంభానికి 2-3 నిమిషాల ముందు మీరు లాగిన్ అవ్వాలి.

### మాస్టర్ జాబితాను సిద్ధం చేయండి

తన కస్టమర్లకు మాస్టర్ లిస్ట్ అనే ప్రత్యేక ఫీచర్‌ను అందిస్తుంది. దీనిలో వారు బుకింగ్ చేసే ముందు ప్రయాణీకుల అన్ని వివరాలను పూరించవచ్చు. ఇది బుకింగ్ సమయంలో మీ సమయాన్ని చాలా ఆదా చేస్తుంది.

### చెల్లింపును ఉపయోగించండి

తక్షణ బుకింగ్ సమయంలో మీరు క్రెడిట్ లేదా డెబిట్ కార్డ్‌కు బదులుగా ద్వారా కూడా చెల్లింపు చేయవచ్చు. ఇది మీ సమయాన్ని ఆదా చేస్తుంది.



### టికెట్స్ పొందే అవకాశం:

మీరు రెండు నగరాల మధ్య ప్రయాణించవలసి వస్తే ఈ స్టేషన్ల మధ్య రైళ్లలో దూర ప్రయాణ రైళ్ల కంటే టిక్కెట్లు పొందే అవకాశాలు పెరుగుతాయని గుర్తించుకోండి. బుకింగ్ సమయానికి ముందు తత్కాల్ టిక్కెట్లు పొందడానికి ఎక్కువ అవకాశం ఉన్న రైళ్లను మీరు ఎంచుకోవాలి.

# ఈపీఎఫ్‌వోలో ఈ ఐదు కీలక మార్పుల గురించి మీకు తెలుసా..?




ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ 2025 సంవత్సరంలో తన సభ్యుల కోసం అనేక ప్రధాన మార్పులను చేసింది. ఇది ప్రక్రియలను సులభతరం, డిజిటల్, పారదర్శకంగా మార్చడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మార్పులు ఉద్యోగులకు మాత్రమే అనుకూలమైనవి కావు. కానీ అది వారి పొదుపు, పెన్షన్ సంబంధిత విషయాలను కూడా ప్రభావితం చేస్తుంది. ఈ ఐదు ప్రధాన మార్పులను మనం అర్థం చేసుకుందాం.

### మీ ప్రొఫైల్‌ను అప్‌డేట్ చేయడం సులభతరం:

ఇప్పుడు మీ ప్రొఫైల్‌ను అప్‌డేట్ చేయడం చాలా సులభం అయింది. మీ యూనివర్సల్ అకౌంట్ నంబర్ ఆధార్‌తో లింక్ చేయబడి ఉంటే, మీరు మీ పేరు, పుట్టిన తేదీ, లింగం, జాతీయత, తల్లిదండ్రుల పేరు, వైవాహిక స్థితి, జీవిత భాగస్వామి పేరు, ఉద్యోగ ప్రారంభ తేదీ వంటి వివరాలను ఎటువంటి పత్రం లేకుండా ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయవచ్చు. అయితే, అక్టోబర్ 1, 2017 కి ముందు సృష్టించబడిన వారు, కొన్ని సందర్భాల్లో కంపెనీ నుండి అనుమతి తీసుకోవలసి ఉంటుంది. ఈ మార్పు ఉద్యోగుల సమయం, శ్రమను ఆదా చేయడంలో సహాయపడుతుంది.

### పీఎఫ్ బదిలీ ప్రక్రియ వేగవంతం:

గతంలో ఉద్యోగాలు మారేటప్పుడు పీఎఫ్ బదిలీ చేయడం సంక్లిష్టమైన, సమయం తీసుకునే ప్రక్రియ. దీనికి కంపెనీ ఆమోదం అవసరం. కానీ జనవరి 15, 2025 నుండి దానిని సులభతరం చేసింది. ఇప్పుడు చాలా సందర్భాలలో పాత లేదా కొత్త కంపెనీ ఆమోదం అవసరం ఉండదు. మీ ఆధార్‌తో లింక్ చేయబడి, వివరాలు (పేరు, పుట్టిన తేదీ, లింగం) సరిపోలితే, పీఎఫ్ బదిలీ వేగంగా జరుగుతుంది. ఇది మీ పొదుపు నిర్వహణ, కొనసాగింపును నిర్ధారిస్తుంది.

### కేంద్రీకృత పెన్షన్ చెల్లింపు వ్యవస్థ

జనవరి 1, 2025 నుండి కేంద్రీకృత పెన్షన్ చెల్లింపు వ్యవస్థను ప్రారంభించింది. ఇప్పుడు పెన్షన్ ప్లాట్‌ఫామ్ ద్వారా నేరుగా ఏదైనా బ్యాంకు ఖాతాకు పంపబడుతుంది. గతంలో పెన్షన్ చెల్లింపు కోసం పెన్షన్ చెల్లింపు ఆర్డర్ ఒక ప్రాంతీయ కార్యాలయం నుండి మరొక ప్రాంతీయ కార్యాలయానికి బదిలీ చేయాల్సి వచ్చేది. దీని వలన ఆలస్యం జరిగింది. ఇప్పుడు ఈ ప్రక్రియ ముగిసింది. అలాగే, పెన్షనర్లు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్‌ను సులభంగా సమర్పించగలిగేలా కొత్త లింక్ చేయడం తప్పనిసరి.

### అధిక జీతంపై పెన్షన్ కోసం స్పష్టమైన నియమాలు:

అధిక జీతం ఆధారంగా పెన్షన్ తీసుకోవాలనుకునే ఉద్యోగుల కోసం పెన్షన్ నియమాలను ?స్పష్టం చేసింది. ఇప్పుడు అందరికీ ఒకే ప్రక్రియ అనుసరించబడుతుంది. ఉద్యోగి జీతం నిర్దేశించిన పరిమితి కంటే ఎక్కువగా ఉండి, అతను అదనపు సహకారాలు చెల్లిస్తే అతను అధిక జీతంతో పెన్షన్ పొందవచ్చు. ప్రైవేట్ ట్రస్టులను నడుపుతున్న కంపెనీలు కూడా %జూఖీ% నియమాలను పాటించాల్సి ఉంటుంది. ఈ నియమం పెన్షన్ మొత్తాన్ని పెంచడంలో సహాయపడుతుంది.

### సరళీకృత ఉమ్మడి ప్రకటన ప్రక్రియ:

జనవరి 16, 2025న జాయింట్ డిక్లరేషన్ ప్రక్రియను సులభతరం చేయడానికి కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. ఇప్పుడు తప్పు లేదా అసంపూర్ణ సమాచారాన్ని సరిదిద్దడం సులభం అవుతుంది. క్లెయిమ్‌ల ప్రక్రియ వేగంగా, పారదర్శకంగా ఉంటుంది. ఈ మార్పులు ఉద్యోగులు, పెన్షనర్లకు సేవలను మరింత మెరుగుపరుస్తాయి.

# ఏసీ కంప్రెసర్ ఎందుకు పేలుతుంది..? ఈ జాగ్రత్తలు తప్పనిసరి.. లేకుంటే బ్లాస్టింగే!

ఈ రోజుల్లో వేడి ఎక్కువయ్యే కొద్దీ ఏసీ వాడకం అంతగా పెరుగుతోంది. దీనితో ఎయిర్ కండిషనర్లకు సంబంధించిన సంఘటనలు కూడా పెరుగుతున్నాయి. ఏసీ కంప్రెసర్ పేలుడు కారణంగా కూడా చాలా అగ్ని ప్రమాదాలు జరుగుతాయని టెక్ నిపుణులు చెబుతున్నారు.

### ఏసీ విషయంలో జాగ్రత్తలు అవసరం:

ఎయిర్ కండిషనర్ వాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే కొంచెం అజాగ్రత్తగా ఉన్నా %ూజ% బ్లాస్ట్ అయ్యే ప్రమాదం ఉంది. నిజానికి, ఏదైనా ఎలక్ట్రానిక్ వస్తువును సరిగ్గా నిర్వహించకపోతే అది పనిచేయకపోవడం సర్వసాధారణం. కానీ కొన్నిసార్లు ఈ సమస్య పెద్ద సమస్యగా మారవచ్చు. ప్రాణాలు పోయే సంఘటనలు కూడా జరగవచ్చంటున్నారు.

### కంప్రెసర్ ఎందుకు పేలుతుంది?

ఎయిర్ కండిషనర్ కంప్రెసర్ పేలడం అనేది ప్రాణనష్టం, ఆస్తి నష్టానికి కారణమయ్యే తీవ్రమైన సంఘటన. ఇది సాధారణంగా కొన్ని తప్పులు, అజాగ్రత్త కారణంగా జరుగుతుంది. దీనిని నివారించడానికి సరైన సంరక్షణ, నిర్వహణ చాలా ముఖ్యమని ఏసీ టెక్నీషియన్స్ చెబుతున్నారు. కంప్రెసర్ పగిలిపోవడానికి ఇవి కొన్ని కారణాలు కావచ్చు.

**వేడెక్కడం:** కంప్రెసర్ బ్లాస్ట్ కావడానికి అధిక ఉష్ణోగ్రత ఒక ప్రధాన కారణం కావచ్చు. కంప్రెసర్ నిరంతరం అధిక ఉష్ణోగ్రత వద్ద నడుస్తుంటే, అగ్ని ప్రమాదం లేదా పేలుడు సంభవించే అవకాశాలు పెరుగుతాయి.

**నిర్వహణలో నిర్లక్ష్యం:** ఏసీని క్రమం తప్పకుండా సర్వీసింగ్ చేయకపోవడం మరియు నిర్వహించడం వల్ల కంప్రెసర్‌లో దుమ్ము, ధూళి మరియు ఇతర శిథిలాలు పేరుకుపోతాయి, ఇది కంప్రెసర్‌పై ఒత్తిడిని పెంచుతుంది మరియు అది విఫలమయ్యేలా చేస్తుంది.

**గ్యాస్ లీకేజ్:** కంప్రెసర్‌లో రిఫ్రిజెరాంట్ గ్యాస్ లీకేజ్ కావడం వల్ల కూడా పేలుడు సంభవించవచ్చు. లీకేజీ ఉంటే గ్యాస్ పీడనం అసాధారణంగా మారవచ్చు. ఇది కంప్రెసర్‌కు నష్టం కలిగించవచ్చు.

**వోల్టేజ్ హెచ్చుతగ్గులు:** తరచుగా వోల్టేజ్ హెచ్చుతగ్గులు కంప్రెసర్ పనితీరును ప్రభావితం చేస్తాయి. దానిని దెబ్బతీస్తాయి. ఇది చివరికి పేలుడుకు దారితీయవచ్చు.

**కూలింగ్ ఫ్యాన్ పనిచేయకపోవడం:** కంప్రెసర్ కోసం కూలింగ్ ఫ్యాన్ పనిచేయకపోవడం వల్ల కూడా ఓవర్ హీటింగ్, బ్లాస్ట్ సంభవించవచ్చు.

### కంప్రెసర్ బ్లాస్ట్‌ను నివారించడానికి మార్గాలు:

**క్రమం తప్పకుండా సర్వీస్, నిర్వహణ:** మీ క్రమం తప్పకుండా సర్వీస్ చేయించుకోండి. ఇది కంప్రెసర్ శుభ్రపరచడం మంచిది. ప్రతి 6 నెలలకు లేదా కనీసం సంవత్సరానికి ఒకసారి ఒక ప్రొఫెషనల్ చేత సర్వీస్ చేయించుకోండి.

**సరైన వోల్టేజ్ ఉండేలా చూసుకోండి:** వోల్టేజ్ హెచ్చుతగ్గులు కంప్రెసర్ దెబ్బతినకుండా నిరోధించడానికి వోల్టేజ్ స్టెబిలైజర్‌ను ఉపయోగించండి.

**వోల్టేజ్ చెకింగ్:** వోల్టేజ్‌ని క్రమం తప్పకుండా తనిఖీ చేయండి. అది అనుకూలంగా ఉందో లేదో నిర్ధారించుకోండి.

**గ్యాస్ లీకేజీని తనిఖీ చేయండి:** రిఫ్రిజెరాంట్ గ్యాస్ లీకేజీని



ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోండి. ఏదైనా లీకేజీ సంభవిస్తే, వెంటనే దాన్ని మరమ్మతు చేయండి. సర్టిఫైడ్ టెక్నీషియన్ నుండి మాత్రమే గ్యాస్ రీఫిల్లింగ్ చేయించుకోండి.

**ఎయిర్ ఫిల్టర్, కూలింగ్ కాయిల్స్ శుభ్రం చేయడం:** ఎయిర్ ఫిల్టర్, కూలింగ్ కాయిల్స్ ను క్రమం తప్పకుండా శుభ్రం చేయండి. ఇది కంప్రెసర్‌పై అదనపు ఒత్తిడిని కలిగించదు. ఇది సరిగ్గా పనిచేస్తుంది

**సరైన వెంటిలేషన్:** కంప్రెసర్, కండెన్సర్ యూనిట్ వేడెక్కకుండా నిరోధించడానికి చుట్టూ సరైన వెంటిలేషన్ ఉందని నిర్ధారించుకోండి. కంప్రెసర్‌ను ప్రత్యక్ష సూర్యకాంతిలో లేదా చాలా వేడిగా ఉండే ప్రదేశంలో ఉంచవద్దు.

**కూలింగ్ ఫ్యాన్‌ను తనిఖీ చేయడం:** కూలింగ్ ఫ్యాన్‌ను క్రమం తప్పకుండా తనిఖీ చేయండి. అది సరిగ్గా పనిచేస్తుందో లేదో నిర్ధారించుకోండి. కూలింగ్ ఫ్యాన్‌లో ఏదైనా సమస్య ఉంటే, వెంటనే దాన్ని రిపేర్ చేయండి.

# మీరు అంబానీ ఇంటికి వెళ్లాలనుకుంటున్నారా? కేవలం రూ.2తోనే చూడొచ్చు!



మీరు కూడా ముఖేష్ అంబానీ ఇంటికి వెళ్లాలనుకుంటే ఇప్పుడు మీ కోరిక నెరవేర్చుకోవచ్చు. అది కూడా కేవలం 2 రూపాయలలోనే. ఇప్పుడు మీరు ముఖేష్ అంబానీ పూర్వీకుల ఇంటిని సందర్శించవచ్చు. గుజరాత్‌లోని చోర్వాడ్‌లో ఉన్న ధీరూభాయ్ అంబానీ మెమోరియల్ హౌస్. ఒకప్పుడు ముఖేష్ అంబానీ, అతని కుటుంబం పూర్వీకుల నివాసం. ఇప్పుడు ప్రజల కోసం అందుబాటులో ఉంది. ముఖేష్ అంబానీ, అనిల్ అంబానీ తమ బాల్యాన్ని గడిపిన ప్రదేశం ఇదే. దాదాపు 100 సంవత్సరాల నాటి ఈ ఇంటి ధర దాదాపు 100 కోట్ల రూపాయలు ఉంటుందని చెబుతున్నారు.

**పూర్వీకుల ఇల్లు గుజరాత్‌లో ఉంది:** గతంలో అంబానీ కుటుంబ వ్యక్తిగత నివాసంగా ఉన్న ధీరూభాయ్ అంబానీ మెమోరియల్ హౌస్ ఇప్పుడు మ్యూజియంగా మార్చారు. ఈ రెండంతస్తుల భవనం గుజరాతీ శైలిని ప్రతిబింబిస్తుంది. ఇంటిలోని ప్రతి మూల అంబానీ కుటుంబం విజయాల కథను చెబుతుంది. దీనికి చెక్కతో చెక్కబడిన కిటికీలు, ప్రాంగణం, అందమైన తోట ఉన్నాయి. ఈ ఇల్లు ధీరూభాయ్ అంబానీ తండ్రి హీరాచంద్ గోర్ధన్‌భాయ్ అంబానీకి చెందినది. అలాగే ఇక్కడి నుండే అంబానీ కుటుంబం తమ ప్రయాణాన్ని ప్రారంభించింది. 2011 సంవత్సరంలో ఈ ఇంటిని పబ్లిక్ మ్యూజియంగా మార్చారు. ఇక్కడ ధీరూభాయ్ అంబానీ ఛాయాచిత్రాలు, ఆయన జ్ఞాపకాలు, అవార్డులు భద్రపరచబడ్డాయి. అమితాబ్ టియోటియా డిజైన్స్ సహాయంతో ఈ ఇంటిని పునరుద్ధరించారు. సౌర లైట్లు, టేకు కలప, పాత ఫర్నిచర్‌ను కూడా ఇందులో చూడవచ్చు. మీరు కూడా ఈ చారిత్రాత్మక ఇంటిని చూడాలనుకుంటే మంగళవారం నుండి ఆదివారం వరకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అక్కడికి వెళ్ళవచ్చు. టికెట్ ధర కేవలం రూ. 2 మాత్రమే. ఇక్కడ మీరు అంబానీ కుటుంబం స్ఫూర్తిదాయకమైన కథను కూడా తెలుసుకోవచ్చు. వారి జీవితానికి సంబంధించిన పుస్తకాలను కొనుగోలు చేయవచ్చు.

# జియో అద్భుతమైన ప్లాన్.. 300% డేటాతో నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్ ఉచితం




రిలయన్స్ జియో అనేక ప్రీపెయిడ్, పోస్ట్‌పెయిడ్ ప్లాన్‌లను అందిస్తోంది. ఎంపిక చేసిన పోస్ట్‌పెయిడ్ ప్లాన్‌లు కూడా సేవలను అందిస్తున్నాయి. అంతర్జాతీయ ప్రయాణ సమయంలో ప్రీమియం సేవలు, కనెక్టివిటీని కోరుకునే వినియోగదారులకు కంపెనీ రూ.1549 పోస్ట్‌పెయిడ్ ప్లాన్ సరైనది. దాని ప్రయోజనాల గురించి తెలుసుకుందాం. ఈ ప్లాన్‌లో వినియోగదారులకు ప్రతి బిల్లింగ్ సైకిల్ కు 300% హై-స్పీడ్ డేటా అందిస్తోంది. వినియోగదారులు ఈ డేటా పరిమితిని మించిపోతే, అదనపు డేటాకు కి రూ.10 రుసుము వర్తిస్తుంది. దీనితో పాటు ఈ ప్లాన్ 500%వరకు డేటా రోల్‌ఓవర్ సౌకర్యాన్ని కూడా అందిస్తుంది. తద్వారా వినియోగదారులు వచ్చే నెలలో మిగిలిన డేటాను ఉపయోగించుకోవచ్చు.

### సేవలకు సబ్‌స్క్రిప్షన్

ఈ పోస్ట్‌పెయిడ్ ప్లాన్‌తో వినియోగదారులు రోజుకు 100 %వామీ%లు, అపరిమిత వాయిస్ కాలింగ్ ఎంపికను పొందుతారు. తద్వారా వారు ఎటువంటి అదనపు రుసుము లేకుండా తమ ప్రియమైనవారితో కనెక్ట్ అయి ఉండవచ్చు. దీనితో పాటు, ఈ ప్లాన్‌లో నెట్‌ఫ్లిక్స్ (మొబైల్), అమెజాన్ ప్రైమ్ లైట్ (రెండు సంవత్సరాల పాటు) సబ్‌స్క్రిప్షన్ కూడా ఉంది. తద్వారా వినియోగదారులు చాలా కంటెంట్‌ను ఆస్వాదించవచ్చు. ఈ ప్లాన్‌లో జియోటీవీ జియో సినిమా, జియోక్లౌడ్ వంటి సేవలకు యాక్సెస్ కూడా చేర్చబడింది. తద్వారా వినియోగదారులు లైవ్ టీవీ, సినిమాలు, క్లౌడ్ స్టోరేజ్‌ను సద్వినియోగం చేసుకోవచ్చు.

### విదేశాలకు వెళ్ళేటప్పుడు మీకు చాలా ప్రయోజనాలు లభిస్తాయి:

అంతర్జాతీయంగా ప్రయాణించే వినియోగదారుల కోసం ఈ ప్లాన్‌లో 5% హై-స్పీడ్ డేటా, 500 నిమిషాల కాలింగ్ ఉన్నాయి. వినియోగదారులు 1%డేటా, 300 నిమిషాల కాలింగ్ పొందుతారు. విదేశాలకు ప్రయాణించేటప్పుడు కూడా కనెక్ట్ అయి ఉండాలనుకునే ప్రయాణికులకు ఈ సౌకర్యం ప్రత్యేకంగా ఉపయోగపడుతుంది. జియో రూ.1549 పోస్ట్‌పెయిడ్ ప్లాన్ 5% నెట్‌వర్క్‌లలో అపరిమిత డేటా ప్రయోజనాన్ని అందిస్తుంది. దీనితో వినియోగదారులు హై-స్పీడ్ ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవచ్చు. స్ట్రీమింగ్, గేమింగ్, ఇతర ఆన్‌లైన్ కార్యకలాపాలను మరింత సులభతరం చేస్తుంది.

# మీ ఫోన్‌లో 1930 నంబర్‌ను సేవ్ చేసుకున్నారా? దీని ఉపయోగం ఏంటి?




నేటి డిజిటల్ యుగంలో సైబర్ మోసాల కేసులు వేగంగా పెరుగుతున్నాయి. కొన్నిసార్లు ఒకరి బ్యాంకు ఖాతా నుండి డబ్బు మాయమవుతుంది. అలాగే మరికొన్నిసార్లు లేదా వీడియో కాల్స్ ద్వారా ప్రజలు మోసపోతారు. అలాంటి సమయాల్లో చాలా మందికి వెంటనే ఏమి చేయాలో ఎక్కడ ఫిర్యాదు చేయాలో కూడా తెలియదు. ఈ సమస్య నుండి ప్రజలను కాపాడటానికి ప్రభుత్వం 1930 అనే ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్‌ను ప్రారంభించింది. ప్రజల సౌలభ్యం కోసం ఈ నంబర్ 24 గంటలూ, వారంలో 7 రోజులూ చురుకుగా ఉంటుంది. ఈ నంబర్ ద్వారా మీపై ఆర్థిక మోసం కేసును ఎలా నమోదు చేసుకోవచ్చో తెలుసుకుందాం.

### 1930 సంఖ్య ఏమిటి?

1930 అనేది జాతీయ సైబర్ నేరాల హెల్ప్‌లైన్ నంబర్. దీనిని భారత ప్రభుత్వం ప్రత్యేకంగా సైబర్ మోసానికి సంబంధించిన ఫిర్యాదుల కోసం ప్రారంభించింది. ఈ నంబర్‌కు కాల్ చేయడం ద్వారా మీకు జరిగిన ఎలాంటి ఆన్‌లైన్ మోసం గురించి అయినా మీరు సమాచారం ఇవ్వవచ్చు. ఈ నంబర్ దేశవ్యాప్తంగా పనిచేస్తుంది. అన్ని రాష్ట్రాల పోలీసులు దీనికి మద్దతు ఇస్తారు.

### 1930 నంబర్‌కు ఎప్పుడు డయల్ చేయాలి?

మీ బ్యాంక్ ఖాతా నుండి అకస్మాత్తుగా డబ్బు తీసివేసినప్పుడు, మీకు తెలియనప్పుడు మీరు ఈ నంబర్‌కు డయల్ చేయాలి. నకిలీ %ూూ% లేదా కాల్ ద్వారా మోసం జరగవచ్చు. ఎవరో వీడియో కాల్ చేసి మిమ్మల్ని బెదిరించి డబ్బులు అడిగి ఉండవచ్చు. ఏదైనా వెబ్‌సైట్ లేదా లింక్ ద్వారా మోసం జరుగుతుంది. మీరు సైబర్ మోసానికి గురయ్యారని మీకు అనిపించిన వెంటనే వెంటనే 1930 కు కాల్ చేయండి.

### ఏ సమాచారం ఇవ్వాలి?

కాల్ చేసిన తర్వాత మీ పూర్తి పేరు, మొబైల్ నంబర్, ఇంటి చిరునామా, జరిగిన మోసం వంటి మీ ప్రాథమిక వివరాలను అందించాలి. దీనితో పాటు, పోర్టల్‌లో మీ కేసును ఆన్‌లైన్‌లో నివేదించాలని కూడా కేంద్రం సలహా ఇస్తోంది. మీరు ఈ పోర్టల్‌లో కూడా మీ ఫిర్యాదును సులభంగా నమోదు చేయవచ్చు.

# ఈ ద్విచక్ర వాహనాలకు అధిక డిమాండ్.. దేశంలో అత్యధిక అమ్మకాలు!



భారతదేశం వరుసగా రెండవ సంవత్సరం ప్రపంచంలోనే అతిపెద్ద ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ల మార్కెట్‌గా నిలిచింది. గత సంవత్సరం భారతదేశంలో ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ల అమ్మకాలు దాదాపు 20 శాతం పెరిగి దాదాపు ఏడు లక్షల యూనిట్లకు చేరుకున్నాయి. ఈ సమాచారం అంతర్జాతీయ ఇంధన సంస్థ నివేదికలో అందించింది. ప్రపంచ ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ మార్కెట్లో భారతదేశం అత్యధిక వృద్ధిని సాధిస్తోందని పారిస్‌కు చెందిన ఎనర్జీ రెగ్యులేటర్ తన గ్లోబల్ ఔట్‌లుక్-2025లో తెలిపింది.

**2024లో డిమాండ్ 10 శాతం పెరిగింది:**

గత సంవత్సరంతో పోలిస్తే ప్రపంచవ్యాప్తంగా త్రీ-వీలర్ మార్కెట్ ఐదు శాతం క్షీణించినప్పటికీ, ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ అమ్మకాలు 2024 నాటికి 10 శాతం కంటే ఎక్కువ పెరిగి 1 మిలియన్ వాహనాలను దాటవచ్చని అంచనా. మొత్తం త్రీ-వీలర్ అమ్మకాలలో ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ అమ్మకాలు దాదాపు నాలుగింట ఒక వంతు వాటా కలిగి ఉన్నాయి. 2023 నాటికి ఇది 20 శాతానికి పైగా పెరుగుతుంది. ఈ మార్కెట్ చాలా కేంద్రీకృతమై ఉంది. వీటిలో చైనా, భారతదేశం కలిసి మొత్తం ఎలక్ట్రిక్, సాంప్రదాయ త్రిచక్ర వాహనాల అమ్మకాలలో 90 శాతానికి పైగా వాటా కలిగి ఉన్నాయి. గత మూడు సంవత్సరాలుగా చైనాలో మూడు చక్రాల వాహనాల విద్యుదీకరణ 15 శాతం కంటే తక్కువగా స్తబ్దుగా ఉందని నివేదిక పేర్కొంది. 2023లో భారతదేశం చైనాను అధిగమించి ప్రపంచంలోనే అతిపెద్ద ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ల మార్కెట్‌గా అవతరించింది. 2024లో ఈ స్థానాన్ని నిలుపుకుంది. అమ్మకాలు సంవత్సరానికి 20 శాతం పెరిగి దాదాపు 700,000 వాహనాలకు చేరుకున్నాయి.

**డ్రైవ్ పథకం నుండి ప్రయోజనం పొందండి:**

2024 లో విద్యుత్ అమ్మకాలు రికార్డు స్థాయిలో 57 శాతం వాటాను కలిగి ఉంటాయి. ఇది గత సంవత్సరం కంటే మూడు శాతం ఎక్కువ. కొత్త డ్రైవ్ పథకం కింద విధాన మద్దతు కారణంగా ఈ పెరుగుతున్న ధోరణి కొనసాగే అవకాశం ఉందని పేర్కొంది. ఈ పథకం కింద 2024లో వాణిజ్య ఉపయోగం కోసం 3,00,000 కంటే ఎక్కువ ఎలక్ట్రిక్ త్రీ-వీలర్లకు మద్దతు ఇవ్వడానికి బడ్జెట్ కేటాయించింది చైనా, భారతదేశం, ఆగ్నేయాసియా ప్రపంచంలోనే అతిపెద్ద ద్విచక్ర, త్రిచక్ర వాహన మార్కెట్లు అని, 2024 లో ఈ వాహనాల ప్రపంచ అమ్మకాలలో 80 శాతం వాటాను కలిగి ఉన్నాయని తెలిపింది.

## బంగారం ప్రియులకు షాక్.. మళ్లీ పెరుగుతున్న ధరలు.. తులం ఎంత ఉందంటే..



గతంలో ఎన్నడూ లేని విధంగా పసిడి ధరలు పరుగులు పెడుతున్నాయి.. ఇటీవల కాలంలో లక్ష మార్కు దాటేసిన బంగారం ధరలు.. ఆ తర్వాత ఆ దూకుడు కొనసాగించలేదు. ఆ తర్వాత ధరలు క్రమంగా తగ్గుతూ.. స్వల్పంగా పెరుగుతూ వచ్చాయి.. వాస్తవానికి అంతర్జాతీయ పరిణామాల ప్రకారం.. బంగారం, వెండి ధరల్లో ఎప్పటికప్పుడు మార్పులు, చేర్పులు జరుగుతుంటాయి. ఒక్కోసారి ధర పెరిగితే.. మరికొన్ని సార్లు తగ్గుతూ వస్తుంటాయి. 20 మే 2025 మంగళవారం ఉదయం ఆరు గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. బంగారం, వెండి ధరలు స్వల్పంగా పెరిగాయి.. 24 క్యారెట్ల పసిడి ధర రూ.95,520 గా ఉంది. 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.87,560 గా ఉంది. వెండి కిలో ధర రూ.98,100 లుగా ఉంది. తులం బంగారంపై రూ.10, కిలో వెండిపై రూ.100 మేర ధర పెరిగింది. కాగా.. ప్రాంతాల వారీగా బంగారం, వెండి ధరల్లో వ్యత్యాసం ఉంటుంది.

**దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకోండి..**

**బంగారం ధరలు..**

హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.87,560, 24 క్యారెట్ల ధర రూ.95,520 గా ఉంది.

విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.87,560, 24 క్యారెట్ల ధర రూ.95,520 గా ఉంది.

ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.87,710, 24 క్యారెట్ల ధర రూ.95,670 గా ఉంది.

ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.87,560, 24 క్యారెట్ల ధర రూ.95,520 గా ఉంది.

చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.87,560, 24 క్యారెట్ల రేటు రూ.95,520 గా ఉంది.

బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.87,560, 24 క్యారెట్ల ధర రూ.95,520 గా ఉంది.

## ఆర్థిక సంక్షోభం రాబోతుంది.. జాగ్రత్త పడండి! రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత హెచ్చరిక



రిచ్ డాడ్ పూర్ డాడ్ పుస్తక రచయిత రాబర్ట్ కియోసాకి రాబోయే ప్రపంచ ఆర్థిక సంక్షోభం గురించి తాజాగా హెచ్చరిక జారీ చేశారు. ఆర్థిక చరిత్రలో కీలకమైన క్షణాలను కియోసాకి ఎత్తి చూపారు. కియోసాకి ప్రకారం.. ఈ పెరుగుతున్న సమస్యలకు మూలం 1971 నాటిది. అప్పటి అమెరికా అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ యూఎస్ డాలర్‌ను బంగారు ప్రమాణం నుండి తొలగించినప్పుడు 1.6 ట్రిలియన్ల డాలర్ల విద్యార్థి రుణ మార్కెట్ పతనం వల్ల తదుపరి సంక్షోభం ఏర్పడుతుందని రికార్డ్ అభిప్రాయాన్ని ఆయన గుర్తు చేశారు. సాంప్రదాయ పొదుపు ఇకపై సురక్షితం కాదని కియోసాకి అభిప్రాయపడ్డారు. రాబోయే సంక్షోభం నుంచి రక్షణ పొందేందుకు నకిలీ ఫియట్ డబ్బును ఆదా చేయడం పరిష్కారం కాదని కూడా ఆయన చెప్పారు. నేను 25 సంవత్సరాల క్రితం రిచ్ డాడ్ పూర్ డాడ్‌లో చెప్పినట్లుగా ధనికులు డబ్బు కోసం పని చేయరు, పొదుపు చేసేవారు నష్టపోతారు అని ఆయన రాశారు. ప్రభుత్వ సహాయం కోసం వేచి ఉండటానికి బదులుగా.. నిజమైన బంగారం, వెండి, బిట్‌కాయిన్‌లను ఆదా చేయడం ద్వారా సంక్షోభం నుంచి బయటపడొచ్చు అని అన్నారు. 2012లో రిచ్ డాడ్ ప్రవచనంలో నేను హెచ్చరించిన క్రాష్ ప్రారంభమైంది దయచేసి జాగ్రత్తగా ఉండండి. మిమ్మల్ని మీరు బెయిల్ ద్వారా బయటకు తీసుకెళ్లండి అంటూ కియోసాకి ఒక కఠినమైన హెచ్చరిక చేశారు.

## యూకే కుబేరుల జాబితాలో హిందుజా హవా.. నాలుగోసారీ భారత సంతతిదే అగ్రస్థానం



110 ఏళ్ల క్రితం ప్రారంభమైన హిందుజా గ్రూప్ ప్రస్తుతం 38 దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ముఖ్యంగా రవాణా, బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, డిజిటల్ టెక్నాలజీ, మీడియా, ప్రాజెక్ట్ డెవలప్‌మెంట్, లూబ్రికెంట్స్, స్పెషాలిటీ కెమికల్స్, ఎనర్జీ, రియల్ ఎస్టేట్, ట్రేడింగ్ వైద్య రంగాల్లో భారీ పెట్టుబడులు పెట్టింది. 'సండే టైమ్స్' ప్రచురించే ఈ ప్రతిష్టాత్మక జాబితా బ్రిటన్‌లో నివసిస్తున్న 350 అత్యంత ధనవంతులు వారి కుటుంబాల ఆస్తులను లెక్కిస్తుంది. భూమి, ఆస్తులు, ప్రభుత్వ రంగ కంపెనీల షేర్లు, ఇతరత్రా లెక్కించదగిన సంపద ఆధారంగా ఈ ర్యాంకింగ్‌ను నిర్ణయిస్తారు. "హిందుజా కుటుంబం బ్రిటన్ కుబేరుల జాబితాలో తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తోంది. వారి వ్యాపార సామ్రాజ్యం పరిమాణంలోనే కాకుండా, పరిధిలోనూ విస్తరిస్తోంది" అని 'టైమ్స్' పేర్కొంది. గత ఏడాది కాలంలో హిందుజా గ్రూప్ భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల రంగంపై మరింత దృష్టి సారించింది. దేశంలో స్థిరమైన రవాణాకు ప్రోత్సాహం లభిస్తున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది. ఎలక్ట్రిక్ వాహనాల మౌలిక సదుపాయాల అభివృద్ధికి గణనీయమైన నిధులను కేటాయించింది. ఇది ఆటోమొబైల్ రంగంలో వారి సంస్థ తీసుకుంటున్న 'గ్రీన్' మార్పును సూచిస్తోంది. "మా ఆవిష్కరణల ఆధారిత వృద్ధి లక్ష్యానికి అనుగుణంగా, భవిష్యత్తు రవాణా స్థిరమైన సాంకేతికతల్లో పెట్టుబడులు పెడుతున్నాం" అని లండన్‌లో జరిగిన ఒక పరిశ్రమ సదస్సులో గ్రూప్ ప్రతినిధి తెలిపారు. అంతేకాకుండా, అశోక్ లేలాండ్ ఛైర్మన్ ధీరజ్ హిందుజా 'ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్'తో మాట్లాడుతూ, 2026 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో హిందుజా లేలాండ్ ఫైనాన్స్‌ను స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ చేయాలని భావిస్తున్నట్లు చెప్పారు. ఇది వారి దీర్ఘకాలిక ఆర్థిక వ్యూహాన్ని తెలియజేస్తోంది. హిందుజా ఫౌండేషన్ విద్య, వైద్యం, నీటి సంరక్షణ స్థిరమైన గ్రామీణాభివృద్ధి వంటి రంగాల్లో అనేక కార్యక్రమాలను నిర్వహిస్తూ, వారి దాతృత్వ నిబద్ధతను నిరూపించుకుంటోంది. ఈ సంస్థ యూకే భారతదేశంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతోంది. అందరినీ కలుపుకొని అభివృద్ధి సాధించాలనే వారి సిద్ధాంతాన్ని ఈ దాతృత్వ కార్యక్రమాలు ప్రతిబింబిస్తున్నాయి. ఈ సూత్రాన్ని గ్రూప్ వ్యవస్థాపకుల పరమానంద్ దీప్‌చంద్ హిందుజా నెలకొల్పారని చెబుతారు. ఈ ఏడాది కుబేరుల జాబితాలో ఇతర ప్రముఖుల వీరు: డేవిడ్ & సైమన్ రూబెన్ కుటుంబం (26.873 బిలియన్లు), సర్ లియోనార్డ్ బ్లావట్నిక్ (25.725 బిలియన్లు), సర్ జేమ్స్ డైసన్ కుటుంబం (20.8 బిలియన్లు), ఇదాన్ ఓఫర్ (20.121 బిలియన్లు), వెస్టన్ కుటుంబం (17.746 బిలియన్లు), సర్ జిమ్ రాట్‌క్లిఫ్ (17.046 బిలియన్లు), లక్ష్మీ మిట్టల్ కుటుంబం (15.444 బిలియన్లు). ముఖ్యంగా యూరప్ దక్షిణాసియాలో ఆర్థిక అనిశ్చితులు నెలకొన్న ఈ సమయంలో, హిందుజా గ్రూప్ యొక్క స్థిరత్వం, వివిధ రంగాల్లో వ్యాపారాల సామాజిక బాధ్యత పట్ల వారి నిబద్ధత వారిని అగ్రస్థానంలో నిలిపాయి. భౌగోళిక రాజకీయ ఆర్థిక పరిస్థితులు మారుతున్నప్పటికీ, వారి వ్యూహాత్మక నిర్ణయాలు దీర్ఘకాలిక పెట్టుబడులు రాబోయే సంవత్సరాల్లో కూడా వారి స్థానాన్ని సుస్థిరం చేసేలా కనిపిస్తున్నాయి.

## టీ తాగే డబ్బులు పొదుపు చేస్తే చాలు.. రూ.3 లక్షల రాబడి పొందవచ్చు! ఎలాగంటే..?













సుకన్య సమృద్ధి యోజన ద్వారా ఆడపిల్లల భవిష్యత్తును ప్రకాశవంతం చేయవచ్చు. నెలకు రూ.500 పొదుపు చేయడం ద్వారా, 15 సంవత్సరాలలో లక్షల రూపాయలు సంపాదించవచ్చు. సుకన్య సమృద్ధి యోజనలో నెలకు రూ.500 లేదా రూ.1000 పెట్టుబడి పెట్టడం ద్వారా, 21 సంవత్సరాల తర్వాత లక్షల్లో రిటర్న్ పొందవచ్చు. చాలా మంది డబ్బు సంపాదిస్తారు కానీ, డబ్బులను పొదుపు చేయలేరు. అందుకే మంత్ ఎండ్ వచ్చేసరికి చిన్న చిన్న అప్పులు చేయడం, ఏదైనా పెద్ద అవసరమో, ఆపదో వస్తే.. పెద్ద మొత్తంలో అప్పులు చేయడం లాంటివి చేస్తుంటారు. కానీ, పొదుపు చేస్తే అలాంటి ఇబ్బందులు ఉండవు. ఆ పొదుపు చిన్న మొత్తంలో అయినా సరే.. కచ్చితంగా అవసరానికి అక్కరకు వస్తుంది. పెద్దగా ఏం అవసరం లేదు.. చాలా మందికి రోజు టీ తాగే అలవాటు ఉంటుంది. చాలా మంది డబ్బు సంపాదిస్తారు కానీ, డబ్బులను పొదుపు చేయలేరు. అందుకే మంత్ ఎండ్ వచ్చేసరికి చిన్న చిన్న అప్పులు చేయడం, ఏదైనా పెద్ద అవసరమో, ఆపదో వస్తే.. పెద్ద మొత్తంలో అప్పులు చేయడం లాంటివి చేస్తుంటారు. కానీ, పొదుపు చేస్తే అలాంటి ఇబ్బందులు ఉండవు. ఆ పొదుపు చిన్న మొత్తంలో అయినా సరే.. కచ్చితంగా అవసరానికి అక్కరకు వస్తుంది. పెద్దగా ఏం అవసరం లేదు.. చాలా మందికి రోజు టీ తాగే అలవాటు ఉంటుంది.

1 / 5

ఇంట్లో తాగినా కూడా బయటికి వెళ్లిన సమయంలోనో, ఆఫీస్ నుంచి అలా కాసేపు బయటికి వెళ్లేనో.. బయట టీ షాపుల్లో కూడా తాగుతూ ఉంటారు. ఈ రోజుల్లో చిన్న చిన్న బడ్డీ కొట్లలో కూడా టీ మినిమమ్ రూ.10 నుంచి రూ.20 మధ్య ఉంది. సరే.. యావరేజ్‌గా ఓ రూ.15 అనుకోండి. రోజుకు ఒకసారి బయట టీ తాగితే నెలకు రూ.450 అవుతుంది. దానికి ఇంకో రూ.50 కలిపి.. ఆ డబ్బుని పొదుపు చేస్తే చాలు రూ.3 లక్షలు తిరిగి పొందవచ్చు, అది ఎలాగో ఇప్పుడు మరింత వివరంగా తెలుసుకుందాం.. ఇంట్లో తాగినా కూడా బయటికి వెళ్లిన సమయంలోనో, ఆఫీస్ నుంచి అలా కాసేపు బయటికి వెళ్లేనో.. బయట టీ షాపుల్లో కూడా తాగుతూ ఉంటారు. ఈ రోజుల్లో చిన్న చిన్న బడ్డీ కొట్లలో కూడా టీ మినిమమ్ రూ.10 నుంచి రూ.20 మధ్య ఉంది. సరే.. యావరేజ్‌గా ఓ రూ.15 అనుకోండి. రోజుకు ఒకసారి బయట టీ తాగితే నెలకు రూ.450 అవుతుంది. దానికి ఇంకో రూ.50 కలిపి.. ఆ డబ్బుని పొదుపు చేస్తే చాలు రూ.3 లక్షలు తిరిగి పొందవచ్చు, అది ఎలాగో ఇప్పుడు మరింత వివరంగా తెలుసుకుందాం..

2 / 5


సుకన్య సమృద్ధి యోజన.. ఈ స్కీమ్ గురించి వినే ఉంటారు. ఆడ పిల్లల చదువు, పెళ్లి కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పథకం. ఇందులో నెలకు కేవలం రూ.500 పెట్టుబడి పెడితే ఎంత రిటర్న్ వస్తాయో ఇప్పుడు తెలుసుకుందాం. సుకన్య సమృద్ధి యోజన మెచ్యూరిటీ సమయం 21 ఏళ్లు ఉంటుంది. అయితే అమ్మాయికి 18 ఏళ్లు వచ్చాక చదువు కోసం కొంత మొత్తంలో డబ్బు తీసుకోవచ్చు. పూర్తి మొత్తం తీసుకోవాలంటే మాత్రం 21 ఏళ్లు వచ్చే వరకు ఆగాల్సిందే. సుకన్య సమృద్ధి యోజన.. ఈ స్కీమ్ గురించి వినే ఉంటారు. ఆడ పిల్లల చదువు, పెళ్లి కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పథకం. ఇందులో నెలకు కేవలం రూ.500 పెట్టుబడి పెడితే ఎంత రిటర్న్ వస్తాయో ఇప్పుడు తెలుసుకుందాం. సుకన్య సమృద్ధి యోజన మెచ్యూరిటీ సమయం 21 ఏళ్లు ఉంటుంది. అయితే అమ్మాయికి 18 ఏళ్లు వచ్చాక చదువు కోసం కొంత మొత్తంలో డబ్బు తీసుకోవచ్చు. పూర్తి మొత్తం తీసుకోవాలంటే మాత్రం 21 ఏళ్లు వచ్చే వరకు ఆగాల్సిందే.

3 / 5 సుకన్య సమృద్ధి పాలసీ కింద పోస్ట్ ఆఫీస్ లేదా బ్యాంకులో ఖాతా తెరవవచ్చు. దీనికి అమ్మాయి జనన ధృవీకరణ పత్రం, తల్లిదండ్రుల గుర్తింపు కార్డు, చిరునామా రుజువు, పాన్ కార్డ్ అవసరం. ఇందులో మీరు నెలకు రూ. 500 పెట్టుబడి పెడుతూ.. 15 ఏళ్లు కొనసాగిస్తే.. రూ.90 వేలు జమ అవుతుంది. దీనిపై రూ.1,87,103 వడ్డీ లభిస్తుంది. పథకం మెచ్యూరిటీ అనంతరం మీకు రూ.?2,77,103 లభిస్తుంది. ఇలా మీరు వడ్డీ రూపంలోనే ఏకంగా సుమారు రూ.2 లక్షలు సొంతం చేసుకోవచ్చు సుకన్య సమృద్ధి పాలసీ కింద పోస్ట్ ఆఫీస్ లేదా బ్యాంకులో ఖాతా తెరవవచ్చు. దీనికి అమ్మాయి జనన ధృవీకరణ పత్రం, తల్లిదండ్రుల గుర్తింపు కార్డు, చిరునామా రుజువు, పాన్ కార్డ్ అవసరం. ఇందులో మీరు నెలకు రూ. 500 పెట్టుబడి పెడుతూ.. 15 ఏళ్లు కొనసాగిస్తే.. రూ.90 వేలు జమ అవుతుంది. దీనిపై రూ.1,87,103 వడ్డీ లభిస్తుంది. పథకం మెచ్యూరిటీ అనంతరం మీకు రూ.?2,77,103 లభిస్తుంది. ఇలా మీరు వడ్డీ రూపంలోనే ఏకంగా సుమారు రూ.2 లక్షలు సొంతం చేసుకోవచ్చు.

4 / 5

ఒకవేళ మీరు ఈ పథకంలో నెలకు రూ.1000 పెడితే 15 ఏళ్లలో ?1.80 లక్షలు జమ అవుతుంది. దానిపై ?3,74,206 వడ్డీ. మొత్తం ?5,54,206 వస్తుంది. ఈ పథకంలో ఏటా కనీసం రూ.250 పెట్టుబడి పెట్టొచ్చు. గరిష్టంగా రూ.1,50,000 వరకు పెట్టుబడి పెడుతూ వెళ్లొచ్చు. ఒక కుటుంబంలో గరిష్టంగా ఇద్దరు ఆడపిల్లలకు ఈ ఖాతాలు తెరవవచ్చు. కవలలు ఉంటే ఎక్కువ ఖాతాలు తెరవవచ్చు. రూ.1.5 లక్షల వరకు పన్ను మినహాయింపు కూడా ఉంటుంది. ఒకవేళ మీరు ఈ పథకంలో నెలకు రూ.1000 పెడితే 15 ఏళ్లలో ?1.80 లక్షలు జమ అవుతుంది. దానిపై ?3,74,206 వడ్డీ. మొత్తం ?5,54,206 వస్తుంది. ఈ పథకంలో ఏటా కనీసం రూ.250 పెట్టుబడి పెట్టొచ్చు. గరిష్టంగా రూ.1,50,000 వరకు పెట్టుబడి పెడుతూ వెళ్లొచ్చు. ఒక కుటుంబంలో గరిష్టంగా ఇద్దరు ఆడపిల్లలకు ఈ ఖాతాలు తెరవవచ్చు. కవలలు ఉంటే ఎక్కువ ఖాతాలు తెరవవచ్చు. రూ.1.5 లక్షల వరకు పన్ను మినహాయింపు కూడా ఉంటుంది.

## పిత్త దోషానికి పతంజలి నుంచి అద్భుతమైన ఆయుర్వేద పరిష్కారం!





వాతావరణం, ఆహారపు అలవాట్లు మన ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతాయి. మనం ఏది తిన్నా అది మన శరీరానికి శక్తిని ఇస్తుంది. ఆరోగ్యంగా ఉండటానికి సమతుల్య ఆహారం తీసుకోవడం మంచిది. ఇది కాకుండా ఆయుర్వేదంలో వాత, పిత్త, కఫ అనే మూడు దోషాలు ఉన్నాయి. శరీరంలో శక్తి, పనితీరుకు ఇవి చాలా ముఖ్యమైనవి. కానీ కొన్నిసార్లు వేసవిలో పిత్త దోష పెరుగుదల సమస్య చాలా సాధారణం అవుతుంది. దీనివల్ల అనేక రకాల జీర్ణక్రియ, చర్మ సంబంధిత సమస్యలు వస్తాయి. పిత్త దోషాన్ని ఆయుర్వేదంలో పేర్కొన్న సహజ పద్ధతుల ద్వారా కూడా నయం చేయవచ్చు. ఆయుర్వేదం గురించి ప్రజలకు అవగాహన కల్పించే లక్ష్యంతో యోగా గురువు బాబా రామ్‌దేవ్ పతంజలిని ప్రారంభించారు. ఆచార్య బాలకృష్ణ ఆయుర్వేదం గురించి సమాచారాన్ని అందిస్తూ ఒక పుస్తకాన్ని కూడా రాశారు. ఈ పుస్తకం పేరు "ఆయుర్వేద శాస్త్రం". ఆరోగ్యంగా ఉండటానికి, ఆయుర్వేదానికి సంబంధించిన అనేక విషయాలు ఈ పుస్తకంలో వివరించారు. ఇందులో పిత్త దోషం గురించి కూడా పేర్కొన్నారు. ఈ పుస్తకంలో పిత్త దోషం పెరగడానికి గల కారణం, దానిని సమతుల్యం చేయడానికి తీసుకోవలసిన చర్యల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. ఆయుర్వేదంలో మూడు దోషాలు ఉన్నాయి.. వాత, పిత్త, కఫ. శరీరాన్ని నిర్మించడంలో, సమతుల్యతను కాపాడుకోవడంలో ఈ మూడూ ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. శరీరంలో ఉత్పత్తి అయ్యే హార్మోన్లు, ఎంజైమ్‌లను పైత్యరసం నియంత్రిస్తుంది. ఇది జీర్ణక్రియ, జీవక్రియకు బాధ్యత వహిస్తుంది. శరీర ఉష్ణోగ్రత, జీర్ణ అగ్ని (ఆహారాన్ని జీర్ణం చేయడానికి, దాని పోషకాలను గ్రహించడానికి పనిచేస్తుంది) వంటివి పిత్తం ద్వారా మాత్రమే నియంత్రించబడతాయి. ఇది చర్మాన్ని ఆరోగ్యంగా, ప్రకాశవంతంగా ఉంచడంలో సహాయపడుతుంది. దీనితో పాటు, పిత్తం మానసిక ఆరోగ్యానికి సంబంధించిన తెలివితేటలు, జ్ఞానం, ఆత్మవిశ్వాసం వంటి విధులను కూడా ప్రభావితం చేస్తుంది. శరీరంలో పిత్త అసమతుల్యత కారణంగా, జీర్ణక్రియ ప్రభావితమవుతుంది. పైత్యరసం అసమతుల్యమైనప్పుడు, అది జీర్ణ శక్తిని బలహీనపరుస్తుంది, ఇది అజీర్ణం, కఫం సంబంధిత సమస్యలను కలిగిస్తుంది. శరీరంలో ఐదు రకాల పిత్తాలు ఉంటాయి. పచ్చక పిత్తం ఈ పిత్తం జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది, ఇది ఆహారాన్ని జీర్ణం చేయడంలో గ్రహించడంలో సహాయపడుతుంది. రక్షక పిత్తం ఈ పిత్తం రక్త ఉత్పత్తి, ప్రసరణతో సంబంధం కలిగి ఉంటుంది. సాధక పిత్తం ఇది మానసిక సామర్థ్యం, భావోద్వేగాలతో కూడా ముడిపడి ఉంటుంది. ఇది పని సరిగ్గా పూర్తి చేయడానికి మాకు వీలు కల్పిస్తుంది. సంతృప్తి, ఉత్సాహం పెంపొందుతాయి. భ్రాజక పిత్తం ఈ పిత్తం కళ్లను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. భ్రాజక పిత్తం ఈ పిత్తం శరీర ఉష్ణోగ్రతను, చర్మంపై మెరుపును తీసుకురావడానికి పనిచేస్తుంది.

**పైత్యరసం పెరగడానికి కారణాలు**

పైత్యరసం పెరగడానికి అనేక కారణాలు ఉండవచ్చు, ఇది చిన్న వయసులో సహజంగా పెరుగుతుంది. దీనికి కారణం ఎక్కువగా కారంగా, చేదుగా, మసాలాగా, నూనెతో కూడిన ఆహారం, వేయించిన ఆహారాన్ని తీసుకోవడం. దీనితో పాటు, వెనిగర్, సోర్ క్రీం, ఆల్కహాలిక్ పానీయాలు, పులియబెట్టిన పానీయాలు వంటి పుల్లని, పులియబెట్టిన ఆహారాలను అధికంగా తీసుకోవడం కూడా దీనికి ఒక కారణం. పాడి కూరగాయలు, అధిక ఉప్పు ఉన్న ఆహారాలు, నిర్ణీత సమయంలో తినకపోవడం, అజీర్ణం, సిట్రిక్, ఆమ్ల ఆహారాలు, పెరుగు, మజ్జిగ, క్రీమ్ ఉడికించిన పాలు, గోహా, కట్టాల చేపలు, గొర్రె, మేక మాంసం ముఖ్యంగా పిత్తను తీవ్రతరం చేస్తాయి. ఆహారం కాకుండా దీనికి అనేక ఇతర కారణాలు ఉండవచ్చు. భావోద్వేగపరమైన ఆటంకాలు, ఒత్తిడి, అంటే అధిక కోపం, నిరాశ, ఏదైనా విషయం గురించి నిరంతరం ఒత్తిడి, వేడి, అలసట వంటివి కూడా శరీరంలో పిత్త దోష పెరుగుదలకు కారణమవుతాయి. వాతావరణంలో మార్పులతో పాటు, అధిక వేడి, సూర్యకాంతిలో ఉండటం వల్ల కూడా పిత్త దోషం పెరుగుతుంది.

**పెరిగిన పిత్త దోష లక్షణాలు**

పైత్య రుగ్మత పెరగడం వల్ల శరీరంలో అనేక రకాల మార్పులు కనిపిస్తాయి. దీనిలో, అలసట, బలహీనత, శరీర ఉష్ణోగ్రత పెరుగుదల, అధిక వేడి అనుభూతి వంటి లక్షణాలు కనిపిస్తాయి. దీనితో పాటు, చర్మ సంబంధిత సమస్యలు కూడా సంభవించవచ్చు. దీనిలో పైత్యం పెరిగినప్పుడు చర్మంలో వాపు, దద్దుర్లు, మొటిమలు, పూతల, దురద, శరీర దుర్వాసన, గొంతు నొప్పి, తల తిరగడం, మూర్ఛపోవడం, చర్మం, మూత్రం, గోర్లు, కళ్లు పసుపు రంగులోకి మారడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. కోపం, ఓపిక లేకపోవడం, చిరాకు, తనను తాను శపించుకోవడం వంటి మానసిక ఆరోగ్య సంబంధిత లక్షణాలు కూడా కనిపించవచ్చు.

**పిత్త దోషాన్ని ఈ విధంగా నియంత్రించండి**

ముందుగా పిత్త దోష అసమతుల్యతకు కారణాన్ని కనుగొని దానికి దూరంగా ఉండటం చాలా ముఖ్యం. ఇది కాకుండా, పిత్తాన్ని సమతుల్యం చేయడానికి పతంజలిలో అనేక పద్ధతులు వివరించబడ్డాయి.

**విరేచనం**

విరేచన లేదా చికిత్సా ప్రక్షాళన అనేది తీవ్రతరం అయిన పిత్తను నియంత్రించడానికి ఉత్తమ మార్గం. పిత్త మొదట్లో కడుపు, చిన్న ప్రేగులలో పేరుకుపోతుంది, భేదిమందులు ఈ ప్రాంతాలకు చేరుకుని సేకరించిన పిత్తను తగ్గిస్తాయి. నిర్విషీకరణ అనేది శరీరం నుండి విషాన్ని తొలగించడానికి ఔషధ పదార్థాలను ఉపయోగించే ఆయుర్వేద ప్రక్రియ.


**ధ్యానం**

ధ్యానం చేయడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యానికి చాలా మేలు జరుగుతుంది. ఇది మనస్సును కేంద్రీకరించడంలో, ప్రశాంతపరచడంలో సహాయపడుతుంది, శరీరానికి చల్లదనాన్ని కూడా అందిస్తుంది, ఇది పైత్యాన్ని, దాని వేడిని తగ్గించడంలో సహాయపడుతుంది.

**సమతుల్యం చేయడానికి ఏమి తినాలి**

పైత్యరసాన్ని సమతుల్యం చేయడానికి, ఆహారంలో వివిధ మార్పులు అవసరం. దీని కోసం, అనేక రకాల ఆహారాలను ఆహారంలో చేర్చుకోవచ్చు. నెయ్యిని క్రమం తప్పకుండా తినవచ్చు. ఇది శరీరంపై శీతలీకరణ ప్రభావాన్ని కలిగి ఉంటుంది. పైత్యరసాన్ని సమతుల్యంగా ఉంచడంలో సహాయపడే అనేక లక్షణాలను కలిగి ఉంటుంది. దీనితో పాటు, జీర్ణాల, మృదువైన పదార్థాలు కూడా దీనికి సహాయపడతాయి. నిజానికి, నెయ్యిలో అనేక రకాల ఔషధ గుణాలు కనిపిస్తాయి. అందువల్ల దీనిని వివిధ మార్గాల్లో ఉపయోగించవచ్చు. కలబంద రసం, మొలకెత్తిన ధాన్యాలు, సలాడ్, గంజి తీసుకోవడం ద్వారా పిత్తను తగ్గించవచ్చు. వేడి వల్ల పిత్తం పెరుగుతుంది కాబట్టి ఎక్కువ శారీరక శ్రమ చేయడం లేదా ఎండలో బయటకు వెళ్లడం మానుకోండి. సూర్యాస్తమయాన్ని చూడండి, చంద్రకాంతిలో కూర్చోండి, సరస్సు లేదా ప్రవహించే నీటి దగ్గర ప్రకృతిలో సమయం గడపండి, చల్లని గాలిని ఆస్వాదించండి.

## పంక్చర్ రిపేర్ పేరుతో మోసం! మిమ్మల్ని ఎలా బురిడీ కొట్టిస్తున్నారో తెలుసా?



చాలా మంది వాహనదారులు టైర్ పంక్చర్ సమస్యను ఎదుర్కొంటారు. అప్పుడు దగ్గరలోని పంక్చర్ షాపుకు వెళ్లడం సాధారణం. అయితే, కొన్నిసార్లు ఈ సాధారణ ప్రక్రియ కూడా మోసానికి దారితీయవచ్చు. మీరు ఊహించని విధంగా మిమ్మల్ని కొందరు మోసం చేసే అవకాశం ఉంది. అలాంటి ఒక మోసం గురించే ఇప్పుడు మనం తెలుసుకోబోతున్నాం.

**నకిలీ పంక్చర్లు:**

ఇది ఒక మోసం. పంక్చర్ రిపేర్ షాపు యజమాని లేదా పనిచేసే వ్యక్తి టైరుకు ఒకటే పంక్చర్ ఉన్నప్పటికీ అనేక పంక్చర్లు ఉన్నాయని చెబుతాడు. అలా చెప్పి ప్రతి రిపేర్‌కు అదనంగా డబ్బు వసూలు చేస్తారు.

**ఎక్కువ పంక్చర్లు:**

ఉదాహరణకు, వారు "సార్, మీ టైర్‌కు 2, 3 లేదా అంతకంటే ఎక్కువ పంక్చర్లు ఉన్నాయి" అని చెప్పి ఒక పంక్చర్ రిపేర్‌కు బదులు ఎక్కువ పంక్చర్ల రిపేర్‌కు డబ్బు తీసుకుంటారు. ఒక పంక్చర్ రిపేర్‌కు రూ. 100 అయితే, వారు మూడు పంక్చర్లు ఉన్నాయని చెబితే, మీరు కేవలం రూ. 100కు బదులు రూ. 300 చెల్లించాల్సి వస్తుంది.

**ఏం చేయాలి:**

కొందరు పంక్చర్ రిపేర్ చేసేవారు అక్రమంగా డబ్బు సంపాదించడానికి తప్పుడు మార్గాలు అనుసరిస్తున్నారు. వారి మోసపూరిత చర్యల గురించి చాలామందికి తెలియదు. దీనివల్ల వాహనదారులు తమ కష్టార్జితాన్ని కోల్పోతుంటారు. వారు చేసే మోసాల్లో ముఖ్యమైనది నకిలీ పంక్చర్లు చూపించడం. మీ టైర్‌కు నిజానికి ఒకే పంక్చర్ ఉన్నప్పటికీ, అక్కడ పనిచేసే వ్యక్తి మీకు రెండు లేదా మూడు అంతకంటే ఎక్కువ పంక్చర్లు ఉన్నాయని నమ్మబలుకుతాడు. దీనికి కారణం ఒక్కో పంక్చర్‌కు వేర్వేరుగా డబ్బు వసూలు చేయవచ్చు. ఉదాహరణకు, ఒక సాధారణ పంక్చర్ రిపేర్‌కు వారు రూ. 100 తీసుకుంటుంటే, మీ టైర్‌కు మూడు పంక్చర్లు ఉన్నాయని చెబితే మీరు రూ. 300 చెల్లించాల్సి వస్తుంది. నిజానికి అక్కడ ఒకే పంక్చర్ ఉంటుంది. ఇలాంటి మోసాలు చాలా తెలివిగా జరుగుతాయి. చాలామంది దీనిని గుర్తించలేరు. మరి ఇలాంటి మోసాల బారిన పడకుండా ఉండాలంటే ఏం చేయాలి? కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా మీరు మోసపోకుండా ఉండవచ్చు. మీరు పంక్చర్ షాప్‌కు వెళ్లినప్పుడు, రిపేర్ చేసే వ్యక్తికి అదనపు ఛార్జీలు చెల్లించడానికి అంగీకరించే ముందు టైర్‌కు నిజంగా ఎన్ని పంక్చర్లు ఉన్నాయో స్వయంగా చూపమని అడగండి. ఒకటికి మించి పంక్చర్లు ఉన్నాయని వారు చెబితే, వాటిని మీకు స్పష్టంగా చూపించమని కోరండి. కొన్నిసార్లు వారు కావాలనే ఎక్కువ పంక్చర్లు సృష్టించే అవకాశం కూడా ఉంటుంది. కాబట్టి, మీరు టైర్‌ను పరిశీలించేటప్పుడు జాగ్రత్తగా ఉండండి. అనుమానాస్పదంగా అనిపిస్తే, వేరే షాప్‌లో కూడా ఒకసారి చూపించుకోవడం మంచిది.

# వావ్.. ఆమె ఫుల్ ఖుషీ





కాలం ఎంత మారినా.. నేటికీ అతివ గడప దాటాలంటే తల్లిదండ్రుల అనుమతి కావాలి. భర్త తోడుగా ఉంటేనే విహారయాత్ర! కుటుంబం వెంట ఉంటే తీర్థయాత్ర! అంతేకానీ, ఆమె తన స్నేహితులతో ఊరు దాటడమూ గగనమే! ఇలాంటి ఒంటరిగా విహారయాత్రలకు వెళ్లే ఆడవాళ్లు సాహస వనితల్లాగానే కనిపిస్తారు. కుటుంబ సమేతంగా పర్యాటక ప్రాంతాలు చుట్టిరావడం తప్ప.. ఫ్యామిలీ లేకుండా విహరించాలనే ఆలోచన కూడా చాలామంది మహిళలకు రాదు! కానీ, సుమిత్ర సేనాపతి రంగప్రవేశం తర్వాత సీన్ మారింది. మగువలంతా మనసైన పర్యటనలకు సై అంటున్నారు. ఆమె ప్రారంభించిన 'వావ్ క్లబ్'తో గుంపులు గుంపులుగా అతివలంతా విహార యాత్రలకు వెళ్లొస్తున్నారు. సోలో పర్యటనలూ చేస్తూ ఫుల్ ఖుషీ అవుతున్నారు. ప్రపంచాన్ని చూసి రావాలనే కోరికతో ఉన్న మహిళల కోరిక నెరవేరాలంటే చాలా ఆటంకాలు దాటాలి. ప్రయాణ మార్గంలో ఎన్నో ఎత్తుపల్లాలు ఉంటాయి. చదును చేసి రహదారి వేస్తే జర్నీ సాఫీగా సాగిపోతుంది. లోతైన నదులను వారధులు దాటిస్తాయి. అలాగే ట్రావెల్ చేయాలనుకునే మహిళలకూ ఎదురయ్యే అవరోధాలను వావ్ క్లబ్ దాటిస్తుంది. మహిళలు ఒంటరిగా ప్రయాణం చేయలేని పరిస్థితులు. భద్రతకు భరోసా లేకపోవడం, మగతోడు ఉంటేనే ట్రావెల్ అనే పాత మాటలు కట్టిపెట్టి, చేయిచేయి కలిపి సాహస యాత్రలు చేసొద్దామని వావ్ క్లబ్ కొత్త హామీ ఇస్తున్నది. 2005లో సుమిత్ర సేనాపతి ఈ క్లబ్‌ను ప్రారంభించారు. ఇరవై ఏళ్లుగా వేల సంఖ్యలో మహిళా బృందాలకు కొత్త ప్రపంచాన్ని చూపిస్తున్నారు. సాధారణ ట్రావెల్ ఏజెన్సీ ద్వారా కూడా మహిళలు పర్యటనకు సిద్ధం కావొచ్చు. కానీ, ఆ బృందంలో ఉండే మగవాళ్లతో సమస్యలు రావొచ్చనే భయం. పదిమంది పురుషుల మధ్య నలుగురు మహిళలు ప్రయాణం అంటే ఆలోచించాల్సిందే! ఇక కుటుంబ సభ్యులు లేకుండా ప్రయాణం అంటే ఆగిపోవాల్సిందే! ఇలాంటి పరిస్థితులు ఎదుర్కొంటున్న మహిళలు వావ్ క్లబ్‌ని ఎంచుకుంటే ప్రపంచంలోని 52 అద్భుతమైన పర్యాటక ప్రదేశాలకు తేలిగ్గా వెళ్లి, సంతోషంగా చూసి రావొచ్చు.

### లీడ్ టు వండర్ వరల్డ్

ట్రావెలర్‌గా ఎన్నో దేశాలు చూసొచ్చిన సుమిత్ర సేనాపతికి ప్రపంచ పర్యాటకం కొట్టిన పిండి. ప్రపంచాన్ని చుట్టి రావడం కోసం 50 పర్యాటక ప్రదేశాలతో నెట్‌వర్క్‌ని ఏర్పాటు చేసుకుని ఆమె వావ్ క్లబ్‌ని నిర్వహిస్తున్నారు. లడఖ్ ప్రాంతంలో ఎత్తయిన పర్వతాల మధ్య ఉన్న లేహ్‌లో విమానం దిగి 'ఆడవాళ్లం ఎక్కడికైనా వెళ్లొస్తాం. ఏదైనా చూసొస్తాం' అని చాటే ప్రయాణం 2005లో మొదలైంది. ఇక అప్పటినుంచి ఆమె ఆగింది లేదు. ఏడాది తర్వాత విదేశీ విహారాలు మొదలుపెట్టారు. ఈజిప్ట్‌లో దిగి నైలు నది నాగరికత వెంట నడిచివచ్చారు. మూడో ఏడాదిలో ఆనందాల రాజ్యం భూటాన్‌కు బయలుదేరారు. పులుల అభయారణ్యంలో విహరించారు. సుమిత్ర నాయకత్వంలో ఆసియా, ఆఫ్రికా, ఐరోపాతోపాటు మంచు ఖండం అంటార్కిటికానూ మహిళలు చుట్టొచ్చారు. మగవాళ్ల తోడు, సహకారం లేకుండా మహిళల నిర్వహణ, మహిళల మార్గదర్శనంలో సంతోషంగా విహరించడం విదేశీ పర్యాటకులకూ ఆశ్చర్యం కలిగిస్తున్నది.

### ట్రావెల్ ఫ్రెండ్‌షిప్

సుమిత్రకు పర్యాటక ప్రాంతాల ఆనుపానులే కాదు చారిత్రక విశేషాలు, సాంస్కృతిక ప్రత్యేకతలన్నీ తెలుసు. ఆ విశేషాలను చెబుతూ ఆమె తనతో వచ్చిన మహిళలనూ నడిపిస్తున్నారు. ఇలా వావ్ క్లబ్ ద్వారా ట్రావెల్ చేసే మహిళలు జోధ్‌పూర్ సూఫీ ఫెస్టివల్‌ని ఎంజాయ్ చేసి, వియత్నాంలో విందారగించి, బోర్డెక్స్ (ఫ్రాన్స్)లో వైన్ సేవించి, అర్జెంటీనాలో టాంగో డ్యాన్స్ ఆడి.. భారత్‌కు వస్తారు. సీజన్ సీజన్‌కు పర్యాటక ప్రాంతాలు మారతాయి. సీజన్‌కి తగ్గ ఫెస్టివల్స్, ఆహారం, మరెన్నో విశేషాలు తెలుసుకుని వాటిని చేరుకునే తారీఖుల్లో ప్రయాణాలు చేస్తుంటారు. విహార పర్వంలో సాంస్కృతిక పర్యాటకం ఎక్కువమందిని ఆకట్టుకుంటుంది. ఈ మహిళల బృందం ఆయా దేశాల్లో మహిళల అలంకరణ, కట్టుబొట్టుని చూసిరాదు. వాళ్ల ఆహార్యాన్ని ధరించి వస్తుంది. పర్యటనకు వచ్చిన మహిళలు కుటుంబాలకు దూరంగా ఉన్నామనే భావన రాకుండా యాత్రికులంతా ఒక కుటుబంలా కలిసిపోయేలా ఎన్నో ప్రత్యేకమైన కార్యక్రమాలను వావ్ క్లబ్ నిర్వహిస్తుంది. మహిళలకు ఉండే అభిరుచులను బట్టి మహిళలే ఇవి నిర్వహించడం వల్ల వాళ్ల మధ్య స్నేహభావమూ పెరుగుతుంది. వావ్ క్లబ్‌లో చేరడం వల్ల పర్యాటకం పట్ల ఆసక్తి ఉన్న మహిళలతో కలిసి ప్రపంచాన్ని చుట్టి రావడమే కాకుండా తోటి ట్రావెలర్స్‌తో స్నేహం ఏర్పడుతుంది. ఆ స్నేహంతో భవిష్యత్‌లోనూ మళ్లీ మళ్లీ వావ్ క్లబ్ ద్వారా కలుసుకుని మరికొన్ని రోజులు మరో ప్రాంతానికి వెళ్తుంటారు. తమ పర్యటన ఇంట్లో వాళ్లకు భారం కాకుండా మళ్లీ ట్రావెల్ చేయదలుచుకున్న మహిళలు ఈ వావ్ క్లబ్‌తో కొనసాగుతున్నారు. పర్యాటక బృందాలనే కాదు సోలో ట్రావెల్‌ని కూడా వావ్ క్లబ్ నిర్వహిస్తున్నది. ఒంటరిగా ప్రకృతి అందాలను చూసిరావాలనుకునే మహిళల భద్రతకు కావాల్సిన ఏర్పాట్లు, జాగ్రత్తలన్నీ సంస్థే చూసుకుంటుంది. టూర్ డిజైన్, ట్రావెల్, హాస్పిటాలిటీ అంతా వాళ్ల బాధ్యతే! మొత్తంగా మహిళల్లో నిద్రాణమై ఉన్న విహార వాంఛను తట్టి లేపడమే కాదు, మది కోరిన మధుసీమలను చుట్టివచ్చేలా వావ్ క్లబ్ చేస్తున్నది కదూ!

# షాపింగ్ జనరేషన్



ఒకప్పుడు షాపింగ్ సందడి అంటే.. పండుగలకో, శుభకార్యాలకో మాత్రమే కనిపించేది. కానీ, జెన్-జెడ్ మాత్రం.. నిత్య షాపింగ్ మంత్రం పఠిస్తున్నది. అయితే, అన్నిటికీ ఆన్‌లైన్ మీదే ఆధారపడే ఈ తరం.. విచిత్రంగా షాపింగ్ కోసం ఆఫ్‌లైన్ స్టోర్లకు క్యూ కడుతున్నది. పేమెంట్ టెక్నాలజీ కంపెనీ.. 'అడియన్' నిర్వహించిన ఓ సర్వేలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. 18 నుంచి 27 ఏండ్ల వయసుగల వారిలో దాదాపు మూడు వంతుల మంది (73 శాతం).. కనీసం వారానికి ఒకసారైనా ఆఫ్‌లైన్ స్టోర్లను సందర్శిస్తారట. ఈ విషయంలో బేబీ బూమర్లు (1946-1964 మధ్యలో పుట్టినవారు) 65 శాతం మాత్రమే ఉన్నారట. ఈ సర్వేలో పాల్గొన్న జెన్-జెడ్ షాపర్లలో దాదాపు సగం మంది (49 శాతం) ఆన్‌లైన్‌లో కొనుగోలు చేస్తూ.. ఆయా సంస్థలకు చెందిన స్టోర్ల నుంచి డెలివరీ పొందుతున్నారట. అదే.. బేబీ బూమర్ల విషయానికి వస్తే.. 28 శాతం మంది మాత్రమే ఇలా ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసి, స్టోర్ల నుంచి డెలివరీ తీసుకుంటున్నారట. ఇలా.. ఆఫ్‌లైన్ స్టోర్లను సందర్శించి, నచ్చిన వస్తువును కొనుగోలు చేయడం మంచి అనుభవమని 57 శాతం మంది చెబుతున్నారు. అదే సమయంలో.. ఆన్‌లైన్ ద్వారా కొనుగోలు చేయడం కూడా తమకు సౌకర్యంగా ఉంటుందని జెన్-జెడ్ అంటున్నది. ముఖ్యంగా, ఖరీదైన వస్తువులను ఆన్‌లైన్ ద్వారా కొనుగోలు చేస్తామని 38 శాతం మంది చెప్పగా.. ఇందుకు భిన్నంగా ఆఫ్‌లైన్ స్టోర్లను ఆశ్రయిస్తామని 37 శాతం మంది చెప్పారు. 'డిజిటల్ ప్రపంచంలోనే బతుకుతారు' అనే పేరు తెచ్చుకున్న జెన్-జెడ్.. షాపింగ్ విషయానికి వచ్చేసరికి ఆ హద్దులను చెరిపేస్తున్నారని సర్వే ప్రతినిధులు చెబుతున్నారు. ఎందుకంటే.. వారు చాలా వేగవంతమైన, ఒత్తిడి లేని షాపింగ్ అనుభవాన్ని కోరుకుంటున్నారట. మరో విషయం ఏమిటంటే, స్టోర్లలో షాపింగ్ చేయడానికి ప్రాధాన్యం ఇస్తున్నప్పటికీ.. జెన్-జెడ్ తరం కొన్ని నిబంధనలను పాటిస్తున్నది. బిల్లింగ్ దగ్గర ఆలస్యమైనా.. చెక్ అవుట్ లైన్లు పొడవుగా ఉన్నా.. షాపింగ్‌ను వదిలేస్తున్నారట. అంటే.. అప్పటిదాకా సెలెక్ట్ చేసుకున్న దుస్తులు, వస్తువులను అక్కడే వదిలేసి వెళ్తున్నారట. అలా.. క్యూ లైన్లలో వేచి ఉండటం ఇష్టంలేక షాపింగ్‌ను వదిలేస్తున్నట్లు 60 శాతం మంది చెప్పారు. తమకు ఇష్టమైన చెల్లింపు పద్ధతులు (క్రెడిట్ కార్డ్, యూపీఐ) లాంటివి అందుబాటులో లేకున్నా.. వీరు షాపింగ్ వదిలేస్తారట.

# పనిగంటలు దేశగతిని మారుస్తాయా?



ఒకరేమో వారానికి 70 గంటలు పనిచేయమంటారు. మరొకరు ఇంకో అడుగు ముందుకేసి 90 గంటలు పనిచేయమంటారు. దేశం అభివృద్ధి పథంలో పయనించేందుకు ఉన్న ఒకే ఒక్క మంత్రం ఇదేనంటారు. కానీ, వారానికి 48 గంటలు పనిచేస్తూనే ప్రపంచం నివ్వెరపోయే ప్రగతి సాధించామన్న విషయాన్ని వారు మర్చిపోతున్నారు. అంతేకాదు, రోజంతా ఆఫీసుల్లోనే ఉండి రోబోల్లా పనిచేస్తూ పోతే దేశం అభివృద్ధి సంగతి దేవుడెరుగు, తలెత్తే మానసిక, ఆరోగ్య సమస్యల సంగతేంటన్న ప్రశ్న ఉత్పన్నమవుతుందన్న విషయాన్ని వారు మర్చిపోతున్నారు. ఉద్యోగులు వారానికి 70 గంటలు పనిచేస్తే దేశం గొప్ప పురోగతి సాధిస్తుందని ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి గతంలో ప్రకటించి దేశవ్యాప్త చర్చకు కారణమయ్యారు. తాజాగా, ఎల్అండ్‌టీ ఛైర్మన్ సుబ్రహ్మణ్యన్ ఒకడుగు ముందుకు వేసి వారానికి 90 గంటలు పనిచేయాలని సెలవిచ్చి అందరినీ దిగ్భ్రాంతికి గురిచేశారు. నిజానికి ఫ్యాక్టరీల చట్టం 1948 ప్రకారం వారానికి 48 గంటలు మించి పనిచేయకూడదు. ఈ చట్టాలను అనుసరిస్తూనే 75 ఏండ్లలో దేశం అనూహ్య ప్రగతి సాధించింది. ఈ నేపథ్యంలో ఈ ఇద్దరు కార్పొరేట్ దిగ్గజాలు భారత శ్రామికులను వారానికి 70 నుంచి 90 గంటలు పనిచేయాలని సూచించడం ఎంతమాత్రం హేతుబద్ధంగా, ఆచరణాత్మకంగా కనిపించడం లేదు. సుబ్రహ్మణ్యన్ చెప్తున్న దాని ప్రకారం వారానికి 90 గంటలు పనిచేయడమంటే రోజుకు 12 గంటలకు పైగా శ్రమపడాల్సి ఉంటుంది. నారాయణమూర్తి 70 గంటల ప్రతిపాదనను ఎంతోమంది విమర్శించారు. ఇప్పుడు సుబ్రహ్మణ్యన్ అంతకుమించి విమర్శలు ఎదుర్కోవాల్సి వచ్చింది. సోషల్ మీడియా ఆయనపై జోక్స్, మీమ్స్‌తో విరుచుకుపడింది. గతంలో ఎలాన్ మస్క్, జాక్ మా కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేసి విమర్శల పాలయ్యారు. 48 గంటల పని విధానం దేశంలో కొనసాగుతున్నప్పటికీ నగర, పట్టణ ప్రాంతాల్లోని కంపెనీ ఉద్యోగులు తగిన వేతనం పొందకుండానే పరిమితికి మించి పనిచేస్తున్న మాట వాస్తవం. ఉద్యోగులు కష్టపడి పనిచేస్తూ దేశాన్ని ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ స్థాయికి తీసుకెళ్లారు. సాధారణ పనిదినాల అమలు చట్టాలు వర్తించని రీతిలో 88 శాతం మంది భారత ఉద్యోగులను కంపెనీలు నియమించుకుంటున్నాయని ఇండీడ్ అనే గ్లోబల్ సంస్థ సర్వేలో తేలింది. ప్రభుత్వ సెలవు దినాలు, సిక్ లీవ్‌లో ఉన్నప్పుడు కూడా కంపెనీ యాజమాన్యాలు తమతో పనిచేయించుకుంటున్నాయని 85 శాతం మంది ఉద్యోగులు చెప్పినట్టు సర్వే పేర్కొన్నది. విధులు ముగిశాక యాజమాన్యాలు పంపే సందేశాలకు స్పందించకుంటే ప్రమోషన్లు వంటి ప్రయోజనాలను ఎక్కడ కోల్పోతామోనన్న భయం ఉద్యోగులను వెంటాడుతూ ఉంటుంది. కొన్ని రంగాల్లో ఉద్యోగులు ఇప్పటికే పనికి సంబంధించి కంపెనీ ఆదేశాలు పాటించేందుకు రోజంతా అందుబాటులో ఉంటున్నారు. కొందరు అదనపు జీతభత్యాలు పొందకుండానే నిర్దేశిత పని గంటలకు మించి శ్రమపడుతున్నారు. కానీ, పదిహేను అగ్రశ్రేణి గ్లోబల్ టెక్ కంపెనీల ఉద్యోగులు వారానికి 50 గంటల లోపే పనిచేస్తుండటం గమనార్హం. 'ఓవర్‌టైమ్' కారణంగా అత్యధిక మరణాలు సంభవించే దేశాల్లో ఇండియా ముందు వరుసలో ఉందని అంతర్జాతీయ కార్మిక సంస్థ, ప్రపంచ ఆరోగ్య సంస్థ సంయుక్త సర్వేలో వెల్లడైంది. సుబ్రహ్మణ్యన్ వ్యాఖ్యలపై దేశవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తడంతో ఎల్అండ్‌టీ స్పందించింది. అసాధారణ ఫలితాలు సాధించేందుకు అసాధారణ ప్రయత్నాలు చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పడానికి మాత్రమే సుబ్రహ్మణ్యన్ ఆ వ్యాఖ్యలు చేశారని చెప్పుకొచ్చింది. అభివృద్ధి చెందిన దేశంగా ఇండియాను ముందుకు తీసుకెళ్లడానికి మరింత అంకితభావంతో పనిచేయాలనేదే ఎల్ అండ్ టీ లక్ష్యమని, కంపెనీ ఉద్దేశాన్ని, విస్తృత లక్ష్యాలను ఛైర్మన్ వ్యాఖ్యలు ప్రతిబింబిస్తున్నాయని వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. ఇక నారాయణమూర్తి వారానికి 70 గంటల పని విధానం ప్రతిపాదనపై ప్రముఖ ఐటీ కంపెనీ జోహో కార్పొరేషన్ సీఈవో శ్రీధర్ వెంబూ తీవ్రంగానే స్పందించారు. 'జపాన్, దక్షిణ కొరియా, తైవాన్, చైనాలు మితిమీరిన శ్రమతో అభివృద్ధి సాధించాయి. ఇవి తమ ప్రజలను శిక్షించే స్థాయిలో పనిభారం మోపాయి. ఆఫీసుల్లో, ఫ్యాక్టరీల్లో రెక్కలుముక్కలు చేసుకుని జనం పనిచేసిన కారణంగా ఈ దేశాల్లో జనాభా బాగా తగ్గిపోతున్నది. ఫలితంగా అక్కడి ప్రభుత్వాలే ప్రజలను ఇంకా ఎక్కువ పిల్లలను కనండి అని వేడుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది' అని విరుచుకుపడ్డారు. ఎక్కువ గంటలు కష్టపడి పనిచేస్తూ అభివృద్ధి సాధించిన దేశాల్లోని ప్రజలు వృద్ధాప్యంలో ఒంటరిగా బతకాల్సిన పరిస్థితి వస్తుందని ఆయన హెచ్చరించారు. కంపెనీల రథసారథులు కొద్దిమంది ఎక్కువ గంటలు పనిచేస్తే చాలని, ఉద్యోగులంతా ఒళ్లు హూనం చేసుకుని శ్రమిస్తే వ్యతిరేక ఫలితాలు తప్పవని ఆయన అభిప్రాయపడ్డారు. ఆర్థిక ప్రగతిలో ఇండియాకు చైనా ఎన్నటికీ ఆదర్శం కాకూడదని వెంబూ చేసిన హెచ్చరిక హేతుబద్ధంగా కనిపిస్తున్నది. మూర్తి, సుబ్రహ్మణ్యన్ చెప్పినట్టు రోజుకు అందరూ సగటున పది గంటలు పనిచేస్తే ఆయుష్షు కూడా తగ్గిపోయే అవకాశం ఉన్నదని చెప్తున్నారు. అధిక పనిగంటల వల్ల మానసిక, శారీరక ఒత్తిడి పెరుగుతుంది. అప్పుడు సామాజిక జీవితం అంటూ ఏమీ మిగలదన్నది అత్యధికుల మాట. భారత శీఘ్ర ఆర్థిక ప్రగతికి ఈ ఇద్దరు దక్షిణాది కార్పొరేట్ దిగ్గజాలు ఒకే తీరున సూచించిన పరిష్కార మార్గాలను పరిశీలిస్తే ఇండియాలో 1970, 80లలో ప్రచారంలో ఉన్న ఒక వింత పుక్కిటి పురాణం పాత తరం వారికి గుర్తుకొస్తున్నది. అప్పట్లో జపాన్ అనేక రంగాల్లో అమెరికా, ఐరోపా దేశాలను తలదన్నే రీతిలో ఆర్థికాభివృద్ధి సాధించడం మొదలైంది. దానికి కారణం జపాన్‌లో కార్మికులకు కంపెనీల యాజమాన్యాలపై అసంతృప్తి, ఆగ్రహం వస్తే పని బంద్ చేసి సమ్మెలకు దిగకుండా ఫ్యాక్టరీల్లో ఎక్కువ గంటలు పని చేసేవారనే ప్రచారం దేశవ్యాప్తంగా నడిచింది.

# ఇప్పటికీ మీరే మా నమ్మకం



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది దాటినా రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అన్న విషయం చాలామందికి తెలియదని ఇటీవలి ఉదంతాలు చెప్తున్నాయి. స్వతహాగానే ఇది రేవంత్‌రెడ్డికి కోపం తెప్పించింది. అదే సమయంలో బీఆర్ఎస్ అధికారం కోల్పోయి ఏడాది దాటినా కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు ప్రతిక్షణం కేసీఆర్, కేటీఆర్‌ను గుర్తుచేస్తున్నాయి. కేరళలో గత నవంబర్‌లో జరిగిన 'టీఐఈ కేరళ 2024'కు హాజరైన కేటీఆర్‌ను మంత్రిగా పేర్కొంటూ వేదికపై ఆహ్వానించడం అందరినీ ఆశ్చర్యపరిచింది. తానిప్పుడు మంత్రిని కాదని కేటీఆర్ చెప్పినా.. తమకు అలాగే గుర్తున్నారని వారు చెప్పడం గమనార్హం. ఈ రెండు ఘటనలను బట్టి రేవంత్‌రెడ్డి నేర్చుకోవాల్సింది చాలానే ఉందన్నది నిపుణుల మాట. 'స్టిల్ వియ్ బిలీవ్ ఇన్ యూ సర్'.. ఈ మాట నేను అంటున్నది కాదు. ఇటీవల కేరళ లోని కొచ్చిలో టీఐఈ (ది ఇండస్ ఆంత్రప్రెన్యూర్స్) అనే అంతర్జాతీయస్థాయి సంస్థ ఏర్పాటుచేసిన ప్రముఖుల సమావేశంలో వ్యాఖ్యాత కేటీఆర్‌ను వేదిక పైకి ఆహ్వానిస్తూ తెలంగాణ ఐటీ పరిశ్రమలశాఖ మంత్రిగా సంబోధించారు. 'ఇప్పుడు కాదు' అని కేటీఆర్ సవరించిన సందర్భంలో వ్యాఖ్యాత మరో మాట అన్నారు. 'ఇంకా మేము మిమ్మల్ని మంత్రి గానే భావిస్తున్నాం. విశ్వసిస్తున్నాం' అని ఆ మాటలకు అర్థం. పారిశ్రామిక ఐటీ రంగ నిపుణులపై జాతీయ అంతర్జాతీయ స్థాయిలో కేటీఆర్ ప్రభావం ఎంత ఉందో తెలుసుకోవడానికి ఆ వ్యాఖ్యాత మాటలే తార్కాణం. స్వరాష్ట్రంలో కేసీఆర్ సారథ్యంలో ఐటీ పురపాలక పరిశ్రమల శాఖ మంత్రిగా కేటీఆర్ నేతృత్వంలో హైదరాబాద్ సాధించిన అభివృద్ధిని చూసిన వారు ఎవరైనా నిజాయతీగా ఆ మాట అని తీరాల్సిందే. కేటీఆర్ మంత్రి పదవి పోయి, కొత్త ప్రభుత్వం ఏర్పడి ఏడాది దాటినా ఇంకా కేటీఆర్‌ను మంత్రిగా సంబోధించడం, ముఖ్యమంత్రి పేరును మర్చిపోవడం వంటి సంఘటనలు కాకతాళీయమే అయినప్పటికీ ప్రజలపై వారి ముద్ర ఏ స్థాయిలో ఉందన్నది మాత్రం వెల్లడవుతున్నది. హైదరాబాద్ పేరు ప్రతిష్ఠలు ప్రపంచం నలుదిశలా వ్యాపించేలా కేటీఆర్ చేపట్టిన కార్యక్రమమే 'ఫార్ములా ఈ' రేస్. ప్రపంచవ్యాప్తంగా ఎన్నో మహానగరాలు పోటీ పడినప్పటికీ ఈ రేసును హైదరాబాద్‌కు రప్పించడంలో కేటీఆర్ వ్యవహార దక్షత ప్రదర్శించి విజయం సాధించారు. బీఆర్ఎస్ అభ్యర్థిగా గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సైతం 'ఫార్ములా ఈ' రేస్ వల్ల హైదరాబాద్ ప్రతిష్ఠ పెరిగిందని పేర్కొనడం గమనార్హం. 'ఫార్ములా ఈ' రేస్ వివాదం ముదిరి పాకానపడటం రాష్ట్ర భవిష్యత్తుకు క్షేమకరం కాదని మాజీ ఐపీఎస్ అధికారి వీవీ లక్ష్మీనారాయణ అభిప్రాయపడ్డారు. 'ఫార్ములా ఈ' రేస్ పరమార్థం గ్రహించి రేవంత్ ప్రభుత్వం దానిని కొనసాగిస్తే బాగుండేది. పైగా సాధించి తెచ్చిన కేటీఆర్ మీద అభియోగాలు మోపింది. అరెస్టుకు రంగం సిద్ధం చేస్తున్నది. కేసీఆర్ మీద కోపం ఉంటే ఎన్నికల్లో, రాజకీయాల్లో తేల్చుకోవాలి. కానీ, ప్రజలకు, ప్రాంతానికి మేలు చేసే పథకాలను, కార్యక్రమాలను, ప్రాజెక్టులను ఏ ప్రభుత్వానివైనా కొనసాగించాలి తప్ప నీరు కార్చడం న్యాయం కాదంటున్న ప్రజల వేదన అరణ్య రోదనగా మిగిలిపోతున్నది. వివాదాలు, భయాలు సృష్టిస్తే పెట్టుబడులు వెనక్కి వెళ్లిపోయి అసలుకే మోసం వస్తుందన్న నిపుణుల హితవచనాలు ప్రభుత్వం చెవికి ఎక్కడం లేదు. ఉద్యమ సమయంలో నాటి సమైక్యవాది లగడపాటి రాజగోపాల్ ఓ సందర్భంలో కరుడుగట్టిన తెలంగాణ ఉద్యమకారులు సైతం కన్నీరు పెట్టుకునే రోజు వస్తుందని శాపనార్థాలు పెట్టారు. రెండు జర్మన్ దేశాలు కలిసినట్టుగా విడిపోయిన తెలుగు రాష్ట్రాలు తిరిగి కలిసే అవకాశం ఉందని కొందరు అంచనాలు వేశారు. కర్నూలుకు చెందిన అప్పటి ఎంపీ హైదరాబాదులో సీమాంధ్రులకు రక్షణ లేదని, తుపాకులు ఇవ్వాలని అడిగాడు. కేంద్రపాలిత ప్రాంతంగా హైదరాబాద్ అంటూ కొత్త రాగం ఎత్తుకున్నారు. మొత్తంగా తెలంగాణను ఒక విఫల రాష్ట్రంగా, వికల రాష్ట్రంగా చూపించడానికి, హైదరాబాద్‌ను తెలంగాణకు కాకుండా చేయడానికి స్వరాష్ట్రం ఏర్పడ్డ తొలినాళ్లలో వ్యతిరేక శక్తులు చేయని ప్రయత్నం అంటూ లేదు. ఓటుకు నోటు ఆ కుతంత్రాల్లో భాగమే. ఇప్పుడు ఆ కుట్రలు వివిధ రూపాల్లో మళ్లీ మొలకెత్తుతున్నాయన్న అనుమానాలు బలపడుతున్నాయి. కేసీఆర్ పరిపాలన దక్షత, కేటీఆర్ కార్యశీలత వల్ల హైదరాబాదులో స్థిరపడ్డ ఇతర రాష్ట్రాల ప్రజలు, స్థానికులు కేసీఆర్ వైపు వచ్చి చేరారు. పిల్లకోడిని గద్దలు తన్నుకుపోకుండా తల్లికోడి కాపాడుకున్నట్టు ప్రత్యర్థుల కుట్రలను ఎక్కడికక్కడ తిప్పికొడుతూ కేసీఆర్ హైదరాబాద్‌ను కాపాడుకున్నారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో టీఆర్ఎస్ (బీఆర్ఎస్) గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 24 సీట్లలో సాధించినవి కేవలం 3 కాగా, 2015 గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఏకంగా 150 సీట్లకు గాను 99 సాధించింది. హైదరాబాద్ ప్రజలలో వచ్చిన మార్పుకు అది తొలి సంకేతం. గ్రేటర్ చరిత్రలో ఏ పార్టీ ఈ స్థాయిలో ఏకపక్ష విజయం సాధించలేదు. ప్రజలు అందించిన స్ఫూర్తి, సహకారంతో హైదరాబాద్ అభివృద్ధిని పరుగులు పెట్టించడంలో కేటీఆర్ వందకు వంద మార్కులు కొట్టేశారు. 2009లో తొలిసారిగా అసెంబ్లీ బరిలో దిగినప్పుడు కేటీఆర్ ఉద్యమకారుడే కానీ రాజకీయాలకు కొత్త. పైగా ఆ ఎన్నికల నాటికి సిరిసిల్ల నియోజకవర్గం టీఆర్ఎస్(బీఆర్ఎస్)కు వడ్డించిన విస్తరి కాదు. అంతకుముందు అక్కడ గెలిచిన చరిత్రా లేదు. అయినా సిరిసిల్ల బరిలో దిగి నాటి నుంచి వరుసగా ఐదుసార్లు విజయం సాధిస్తూ వస్తున్నారు. 2014, 2018, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రస్థాయి ప్రచార బాధ్యతలు నిర్వహిస్తూ సొంత నియోజకవర్గానికి ఒకటికి రెండుసార్లు వెళ్లినా సిరిసిల్ల ప్రజలు అర్థం చేసుకొని అక్కున చేర్చుకొని ఆదరించారు. తెలంగాణ ఉద్యమంలో అందరితోపాటు కేటీఆర్ కేసులు ఎదుర్కొన్నారు. కేటీఆర్‌కు ఉద్యమ నేపథ్యం ఉంది. ఉన్నత చదువుల జ్ఞానం ఉంది. మంత్రిగా ప్రపంచస్థాయి గుర్తింపు ఉంది. ఐటీ పారిశ్రామిక రంగాల్లో కేటీఆర్ సాధించిన విజయాలతో ప్రస్తుత ప్రభుత్వ పనితీరును, వైఫల్యాలను పోల్చి చూసుకుంటూ ప్రజలు పెదవి విరుస్తున్నారు. ఇక ఆయా రంగాల్లో కేటీఆర్ ప్రసంగాలను ప్రస్తుత ప్రభుత్వ అధినేతల ప్రసంగాలను పక్కపక్కనే ఉంచి సోషల్ మీడియా ఓ ఆటాడుకుంటున్నది. కేటీఆర్ ఎక్కడికక్కడ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి నిలదీసి ప్రశ్నిస్తున్నందుకు సహించలేక ఎటూ పాలు పోక మాంత్రికుల వేషాలు, మాయోపాయాలు, ఆంక్షలు, అభియోగాలకు తెగిస్తున్నారు. మొన్న ఏసీబీ కార్యాలయం నుంచి తెలంగాణ భవన్‌కు వచ్చిన కేటీఆర్ వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిందని మరో కొత్త కేసు పెట్టారు. ఇక ఫార్ములా కేసు వ్యవహారం న్యాయస్థానం దాకా వెళ్లింది. ఏం జరుగుతుందో కాలం నిర్ణయిస్తుంది. కాగా, కేటీఆర్‌ను ఉద్దేశించి ఆ కేరళలో అన్న మాటలు తెలంగాణలో పదేపదే ప్రతిధ్వనిస్తున్నాయి. 'స్టిల్ వియ్ బిలీవ్ ఇన్ యూ సర్'. కేటీఆర్‌కు ఉద్యమ నేపథ్యం ఉంది. ఉన్నత చదువుల జ్ఞానం ఉంది. మంత్రిగా ప్రపంచస్థాయి గుర్తింపు ఉంది. ఐటీ పారిశ్రామిక రంగాల్లో కేటీఆర్ సాధించిన విజయాలతో ప్రస్తుత ప్రభుత్వ పనితీరును, వైఫల్యాలను పోల్చి చూసుకుంటూ ప్రజలు పెదవి విరుస్తున్నారు.

# డ్రాగన్ ఫ్రూట్ తింటే ఎన్ని లాభాలు కలుగుతాయో తెలుసా ఇవి తెలిస్తే వెంటనే తింటారు



చూసేందుకు పింక్ రంగులో ఎంతో ఆకర్షణీయంగా మనకు డ్రాగన్ ఫ్రూట్ పండ్లు కనిపిస్తాయి. వీటినే పిటాయా అని కూడా పిలుస్తారు. డ్రాగన్ ఫ్రూట్స్ మనకు ఇప్పుడు ఎక్కడ చూసినా అందుబాటులో ఉంటున్నాయి. కేవలం చైనాకు మాత్రమే పరిమితం అయిన ఈ పండును ప్రస్తుతం మన దేశంలోనూ సాగు చేస్తున్నారు. అందువల్ల మనకు డ్రాగన్ ఫ్రూట్స్ విరివిగా లభిస్తున్నాయి. ఇక సీజన్ కావడంతో ప్రస్తుతం మనకు రహదారుల పక్కన డ్రాగన్ ఫ్రూట్స్ ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇవి పైకి పింక్ రంగులో, లోపల తెలుపు రంగులో ఉంటాయి. తింటే రుచి కాస్త చప్పగా, వగరుగా ఉంటుంది. అయితే డ్రాగన్ ఫ్రూట్ పండ్లను నిజంగా మనకు లభించిన వరం అనే చెప్పవచ్చు. ఈ పండ్లను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. డ్రాగన్ ఫ్రూట్‌ను తింటే మనకు అనేక పోషకాలు లభిస్తాయి. దీంతో ఆరోగ్యంగా ఉండవచ్చు.

### ప్రాణాంతక వ్యాధులు రావు..

డ్రాగన్ ఫ్రూట్‌లో మన శరీరానికి కావల్సిన అనేకే విటమిన్లు, మినరల్స్ ఉంటాయి. అలాగే యాంటీ ఆక్సిడెంట్లు కూడా వీటిల్లో అధికంగానే ఉంటాయి. ఫైబర్ సమృద్ధిగా లభిస్తుంది. ఇవన్నీ మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. వ్యాధులు రాకుండా రక్షిస్తాయి. డ్రాగన్ ఫ్రూట్‌ను తినడం వల్ల బీటా సయనిన్స్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి. అలాగే ఈ పండ్లలో ఫ్లేవనాయిడ్స్, విటమిన్ సి కూడా ఎక్కువగానే ఉంటాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్ల మాదిరిగా పనిచేస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్‌ను నాశనం చేస్తాయి. దీంతో వాపులు తగ్గుతాయి. ఈ సమ్మేళనాలు క్యాన్సర్, గుండె జబ్బులు వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా మనల్ని రక్షిస్తాయి. అందువల్ల డ్రాగన్ ఫ్రూట్స్‌ను తింటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. క్యాన్సర్లు రాకుండా చూసుకోవచ్చు.

### అధిక బరువు, షుగర్‌కు చెక్..

డ్రాగన్ ఫ్రూట్‌లో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. ఫైబర్ అధికంగా ఉంటుంది. అందువల్ల ఎక్కువ సేపు ఉన్నా కడుపు నిండిన భావన కలుగుతుంది. ఆకలి నియంత్రణలో ఉంటుంది. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు ఎంతగానో సహాయపడుతుంది. డ్రాగన్ ఫ్రూట్‌ను రోజూ తినడం వల్ల బరువును సులభంగా తగ్గించుకోవచ్చు. అలాగే అధ్యయనాలు చెబుతున్న ప్రకారం డ్రాగన్ ఫ్రూట్‌ను తినడం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీ పెరుగుతుంది. దీంతో శరీరం ఇన్సులిన్‌ను మరింత సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. ఫలితంగా షుగర్ లెవల్స్ తగ్గుతాయి. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారు డ్రాగన్ ఫ్రూట్‌ను తింటే షుగర్‌ను కంట్రోల్‌లో ఉంచుకోవచ్చు. దీంతో ఇతర అవయవాల ఆరోగ్యం దెబ్బ తినకుండా ఉంటుంది.

### గుండె ఆరోగ్యానికి..

డ్రాగన్ ఫ్రూట్‌ను తినడం వల్ల శరీరం కొల్లాజెన్‌ను ఎక్కువగా ఉత్పత్తి చేస్తుంది. ఇది చర్మం సాగే గుణాన్ని పెంచుతుంది. దీంతో చర్మంపై ఉండే ముడతలు తగ్గిపోతాయి. ఈ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని అతినీలలోహిత కిరణాలు, కాలుష్యం బారి నుంచి రక్షిస్తాయి. దీంతో చర్మం కాంతివంతంగా మారి మృదువుగా ఉంటుంది. డ్రాగన్ ఫ్రూట్‌ను తినడం వల్ల గుండె పనితీరు మెరుగు పడుతుంది. ఈ పండ్లలో ఒమెగా 3, ఒమెగా 6 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ లెవల్స్‌ను అదుపులో ఉంచుతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. డ్రాగన్ ఫ్రూట్‌లో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. దీంతో మలబద్దకం తగ్గుతుంది. అలాగే గ్యాస్, అసిడిటీ, అజీర్తి నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా డ్రాగన్ ఫ్రూట్‌ను తినడం వల్ల అనేక అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. కనుక వీటిని రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలి.

## పసిడి ప్రియులకు షాక్.. ఒక్కరోజులోనే భారీగా పెరిగిన బంగారం ధరలు..



గతంలో ఎన్నడూ లేని విధంగా పసిడి ధరలు పరుగులు పెడుతున్న విషయం తెలిసిందే.. నెల క్రితం లక్ష మార్కు దాటేసిన బంగారం ధరలు.. ఆ తర్వాత అంతగా దూకుడు కొనసాగించలేదు. ఆ తర్వాత ధరలు క్రమంగా తగ్గుతూ వచ్చాయి.. ఈ క్రమంలోనే మంగళవారం తగ్గిన బంగారం ధరలు.. బుధవారం భారీగా పెరిగాయి.. ఒక్కరోజే పసిడి ధర దాదాపుగా రూ.2400 పెరిగింది. లక్ష మార్కు దాటిన తర్వాత.. నెల వ్యవధిలో ధరలు ఇంతలా పెరగడం ఇదే మొదటిసారి.. బుధవారం బులియన్ మార్కెట్ ప్రకారం..24 క్యారెట్ల పసిడి ధర పది గ్రాములపై రూ.2400 మేర ధర పెరిగి రూ.97,420 గా ఉంది. 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ. 2,200 మేర ధ పెరిగి రూ.89,300 లుగా ఉంది. వెండి కిలో ధర రూ.100 మేర ధర తగ్గి.. రూ.96,900 లుగా ఉంది.

**బంగారం, వెండి ధరలు..**

హైదరాబాద్ లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.97,420గా ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ. 89,300లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర హైదరాబాద్‌లో రూ.1,07,900లుగా ఉంది.

విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.97,420గా ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ. 89,300లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1,07,900లుగా ఉంది.

ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.89,450, 24 క్యారెట్ల ధర రూ.97,570 గా ఉంది.

ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.89,300, 24 క్యారెట్ల ధర రూ.97,420 గా ఉంది.

చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.89,300, 24 క్యారెట్ల రేటు రూ.97,420 గా ఉంది.

బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.89,300, 24 క్యారెట్ల ధర రూ.97,420 గా ఉంది.

## ఎగుమతులతో ఇతర దేశాల మతిపోగొడుతున్న భారత్.. ఆ రంగంలో వేగంగా వృద్ధి



భారతదేశంలో ఇటీవల కాలంలో ఎగుమతుల రంగం వేగంగా వృద్ధి సాధిస్తుంది. భారతదేశంలో వృద్ధి చూసి ఇతర దేశాలు షాక్ అవుతున్నాయంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ముఖ్యంగా దేశంలో పీఎల్ఐ స్కీమ్ లాంచ్ చేశాక తయారీ రంగం వేగంగా వృద్ధి సాధిస్తుంది. దీంతో ఎగుమతులు కూడా భారీగా పెరిగాయి. స్మార్ట్ ఫోన్స్ ఎగుమతులు దేశంలో ఆకర్షణీయ వృద్ధిని సాధించాయి. ఇటీవల విడుదలైన డేటా ప్రకారం దేశంలో పెట్రోలియం ఉత్పత్తులు, వజ్రాలు వంటి సాంప్రదాయ ఎగుమతులను అధిగమించి భారతదేశ స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు గత మూడేళ్లల్లో బాగా పెరిగాయి. అమెరికాకు దాదాపు ఐదు రెట్లు, జపాన్‌కు దాదాపు నాలుగు రెట్లు పెరిగాయి. స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు 2023-24లో 15.57 బిలియన్ల డాలర్లు, 2022-23లో 10.96 బిలియన్ల డాలర్ల నుంచి 2024-25లో 24.14 బిలియన్ల డాలర్లకు చేరుకున్నాయి. గత ఆర్థిక సంవత్సరంలో భారతదేశం స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో అత్యధిక వృద్ధిని నమోదు చేసిన మొదటి ఐదు దేశాలు అమెరికా, నెదర్లాండ్స్, ఇటలీ, జపాన్, చెక్ రిపబ్లిక్‌గా ఉన్నాయి. అమెరికాకు భారతదేశం ఎగుమతులు 2022-23లో 2.16 బిలియన్ల డాలర్ల నుంచి 2023-24లో 5.57 బిలియన్ల డాలర్లకు, 2024-25లో 10.6 బిలియన్ల డాలర్లకు పెరిగాయి. ఎగుమతుల విషయంలో జపాన్‌లో కూడా గణనీయమైన ఎగుమతి వృద్ధి నమోదైంది. ఈ దేశానికి ఎగుమతులు 2022-23లో 120 మిలియన్ల డాలర్లకు నుంచి 2025 ఆర్థిక సంవత్సరంలో 520 మిలియన్ల డాలర్లకు పెరిగాయి. ఈ వేగవంతమైన పెరుగుదల వల్ల స్మార్ట్‌ఫోన్లు భారతదేశంలో అత్యధికంగా ఎగుమతి చేసిన వస్తువుల్లో ఒకటిగా మారిందని. పెట్రోలియం ఉత్పత్తులు, వజ్రాలు వంటి ఎగుమతులను అధిగమించడానికి దోహదపడిందని వాణిజ్య మంత్రిత్వ శాఖ అధికారి తెలిపారు. ఉత్పత్తి-సంబంధిత ప్రోత్సాహక (పీఎల్ఐ) పథకం వంటి ప్రభుత్వ పథకాల వల్ల వృద్ధి వేగంగా పెరిగిందని నిపుణులు చెబుతున్నారు. 'మేక్ ఇన్ ఇండియా' సర్వీస్ నివేదిక ప్రకారం 2024లో భారతదేశ స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో ఆపిల్, సామ్‌సంగ్ దాదాపు 94 శాతం వాటాను కలిగి ఉన్నాయి. 2024లో మేడ్-ఇన్- ఇండియా స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు సంవత్సరానికి 6 శాతం పెరిగాయి. 2025లో భారతదేశంలో స్మార్ట్‌ఫోన్ తయారీ వృద్ధి అంచనా 2025లో రెండంకెలలో పెరుగుతుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

## ఇది కదా కావాల్సింది.. భారీగా తగ్గిన బంగారం ధరలు.. హైదరాబాద్, విజయవాడలో తులం ఎంత ఉందంటే..



ఏప్రిల్ 22న లక్ష మార్కు దాటేసిన బంగారం ఆ తర్వాత ఆ దూకుడు కొనసాగించలేదు. ఆ రోజు నుంచి ఇప్పటి వరకూ మధ్యలో ఒకటి రెండు సార్లు మాత్రమే పసిడి ధర స్వలంగా పెరిగింది. ఓవరాల్‌గా ఈ నెల రోజుల్లోనే 7 వేల రూపాయల రేటు తగ్గినట్లు మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. తాజాగా.. బంగారం ధర భారీగా తగ్గింది. గత నెల తులం బంగారం లక్షదాటేసింది. అయితే చూస్తుండగానే బంగారం ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. స్టాక్‌మార్కెట్ల జోరుతో దిగివవస్తోంది బంగారం ధర. ఆల్‌టైమ్ హై నుంచి దాదాపు 7వేల రూపాయల మేర పసిడి ధర తగ్గింది. ఏప్రిల్ 22న లక్ష మార్కు దాటేసిన బంగారం ఆ తర్వాత ఆ దూకుడు కొనసాగించలేదు. ఆ రోజు నుంచి ఇప్పటి వరకూ మధ్యలో ఒకటి రెండు సార్లు మాత్రమే పసిడి ధర స్వలంగా పెరిగింది. ఓవరాల్‌గా ఈ నెల రోజుల్లోనే 7 వేల రూపాయల రేటు తగ్గినట్లు మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. తాజాగా.. బంగారం ధర భారీగా తగ్గింది. మంగళవారం తులం బంగారంపై రూ.500 మేర ధర తగ్గింది. 22 క్యారెట్ల బంగారం పదిగ్రాములపై రూ.450, 24 క్యారెట్లపై రూ.490 మేర ధర తగ్గింది. వెండి కిలోపై రూ.1000 మేర ధర తగ్గింది.

**ప్రస్తుతం బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే**

హైదరాబాద్ 24 క్యారెట్ల బంగారం ధర రూ.95,020గా ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ. 87,100లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర హైదరాబాద్‌లో రూ.1,08,000లుగా ఉంది.

విజయవాడ, విశాఖపట్నంలో 22 క్యారెట్ల బంగారం ధర రూ. 87,100, 24 క్యారెట్ల బంగారం ధర రూ.95,020 గా ఉంది. కిలో వెండి ధర రూ.1,08,000లుగా ఉంది.

ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.87,250, 24 క్యారెట్ల ధర రూ.95,170 గా ఉంది.

ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.87,100, 24 క్యారెట్ల ధర రూ.95,020 గా ఉంది.

చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.87,100, 24 క్యారెట్ల రేటు రూ.95,020 గా ఉంది.

బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.87,100, 24 క్యారెట్ల ధర రూ.95,020 గా ఉంది.

# విజయవాడ టూ తిరుపతి.. ఇకపై నాలుగున్నర గంటలే.. రయ్..రయ్‌మని దూసుకెళ్లొచ్చు

విజయవాడ ప్రయాణీకులకు గుడ్ న్యూస్. ఇకపై విజయవాడ టూ తిరుపతి ప్రయాణం మరింత తగ్గనుంది. కేవలం నాలుగున్నర గంటల్లోనే మీరు శ్రీవారి దర్శనానికి వెళ్లొచ్చు. అదేంటో మరి.! ఆ విషయం ఈ వార్తలో చూసేద్దాం పదండి.! ఓ సారి లుక్కేయండి మరి. విజయవాడ-బెంగళూరు మధ్య కొత్త వందేభారత్ ట్రైన్ పట్టాలెక్కనుంది. అదేంటి.! బెంగళూరుకు వందేభారత్ అయితే.. తిరుపతి టైటిల్‌లో పెట్టారనుకుంటున్నారా.! వయా తిరుపతి మీదుగా వెళ్లే ఈ ట్రైన్ శ్రీవారి భక్తులకు గుడ్‌న్యూస్ అందించనుంది. తిరుమల వెళ్లే భక్తులను తక్కువ సమయంలోనే గమ్యస్థానాలకు చేర్చనుంది. ఇప్పటికే విజయవాడ-బెంగళూరు వందేభారత్ ట్రైన్ నడిపేందుకు ప్రతిపాదనలు సిద్ధం కాగా.. ఇది తొమ్మిది గంటల్లోనే గమ్యస్థానం చేరుకోనుంది. 7 %ూజ% చైర్‌కార్, ఒకటి ఎగ్జిక్యూటివ్ చైర్‌కార్ బోగీలతో ఈ ట్రైన్ నడపనున్నట్టు తెలుస్తోంది. ఈ వందేభారత్ ట్రైన్ మంగళవారం మినహా వారంలో మిగిలిన ఆరు రోజులు నడవనుంది. ట్రైన్ నెంబర్ 20711తో విజయవాడలో ఇది ఉదయం 5.15 గంటలకు బయల్దేరి.. ఎస్ఎంవీటీ బెంగళూరుకి 14.15 గంటలకు చేరుకుంటుంది. అలాగే తిరుగు ప్రయాణంలో 20712 నెంబర్‌తో బెంగళూరులో మధ్యాహ్నం 14.45 గంటలకు స్టార్ట్ అయి.. విజయవాడకు 23.45 గంటలకు చేరుకుంటుంది. తెనాలి, ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, కాట్పాడి, కృష్ణరాజపురం స్టాప్‌లు కాగా.. విజయవాడ(ఉదయం 5.15) నుంచి తిరుపతి(ఉదయం 9.45)కి కేవలం నాలుగున్నర గంటలు మాత్రమే ప్రయాణం ఉండనుంది. ఇప్పటివరకు విజయవాడ నుంచి బెంగళూరు వెళ్లేవారికి ప్రశాంతి ఎక్స్‌ప్రెస్, మూడు రోజులు మాత్రమే నడిచే కొండవీడు ఎక్స్‌ప్రెస్ మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ఈ వందేభారత్ రైలు వస్తే.. ఇకపై ఆ ప్రయాణీకుల కష్టాలు తీరనున్నట్టే.విజయవాడ టూ తిరుపతి.. ఇకపై నాలుగున్నర గంటలే.. రయ్..రయ్‌మని దూసుకెళ్లొచ్చు విజయవాడ ప్రయాణీకులకు గుడ్ న్యూస్. ఇకపై విజయవాడ టూ తిరుపతి ప్రయాణం మరింత తగ్గనుంది. కేవలం నాలుగున్నర గంటల్లోనే మీరు శ్రీవారి దర్శనానికి వెళ్లొచ్చు. అదేంటో మరి.! ఆ విషయం ఈ వార్తలో చూసేద్దాం పదండి.! ఓ సారి లుక్కేయండి మరి.



విజయవాడ-బెంగళూరు మధ్య కొత్త వందేభారత్ ట్రైన్ పట్టాలెక్కనుంది. అదేంటి.! బెంగళూరుకు వందేభారత్ అయితే.. తిరుపతి టైటిల్‌లో పెట్టారనుకుంటున్నారా.! వయా తిరుపతి మీదుగా వెళ్లే ఈ ట్రైన్ శ్రీవారి భక్తులకు గుడ్‌న్యూస్ అందించనుంది. తిరుమల వెళ్లే భక్తులను తక్కువ సమయంలోనే గమ్యస్థానాలకు చేర్చనుంది. ఇప్పటికే విజయవాడ-బెంగళూరు వందేభారత్ ట్రైన్ నడిపేందుకు ప్రతిపాదనలు సిద్ధం కాగా.. ఇది తొమ్మిది గంటల్లోనే గమ్యస్థానం చేరుకోనుంది. 7 %ూజ% చైర్‌కార్, ఒకటి ఎగ్జిక్యూటివ్ చైర్‌కార్ బోగీలతో ఈ ట్రైన్ నడపనున్నట్టు తెలుస్తోంది. ఈ వందేభారత్ ట్రైన్ మంగళవారం మినహా వారంలో మిగిలిన ఆరు రోజులు నడవనుంది. ట్రైన్ నెంబర్ 20711తో విజయవాడలో ఇది ఉదయం 5.15 గంటలకు బయల్దేరి.. ఎస్ఎంవీటీ బెంగళూరుకి 14.15 గంటలకు చేరుకుంటుంది. అలాగే తిరుగు ప్రయాణంలో 20712 నెంబర్‌తో బెంగళూరులో మధ్యాహ్నం 14.45 గంటలకు స్టార్ట్ అయి.. విజయవాడకు 23.45 గంటలకు చేరుకుంటుంది. తెనాలి, ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, కాట్పాడి, కృష్ణరాజపురం స్టాప్‌లు కాగా.. విజయవాడ(ఉదయం 5.15) నుంచి తిరుపతి(ఉదయం 9.45)కి కేవలం నాలుగున్నర గంటలు మాత్రమే ప్రయాణం ఉండనుంది. ఇప్పటివరకు విజయవాడ నుంచి బెంగళూరు వెళ్లేవారికి ప్రశాంతి ఎక్స్‌ప్రెస్, మూడు రోజులు మాత్రమే నడిచే కొండవీడు ఎక్స్‌ప్రెస్ మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ఈ వందేభారత్ రైలు వస్తే.. ఇకపై ఆ ప్రయాణీకుల కష్టాలు తీరనున్నట్టే.

# గ్యాస్ సిలిండర్ సబ్సిడీ డబ్బులు అకౌంట్లోకి రాలేదా..? అసలు కారణం ఇదే!



ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తోంది. అందులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'దీపం' పథకం ఒకటి. ఈ పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్లపై రాయితీ డబ్బులు జమ అవుతాయి. అయితే, కొందరు లబ్ధిదారుల ఖాతాల్లో ఈ డబ్బులు సకాలంలో పడటం లేదని ఫిర్యాదులు వస్తున్నాయి. అసలు ఈ ఆలస్యానికి కారణం ఏమిటి? ప్రభుత్వం ఈ సమస్యపై ఎలాంటి వివరణ ఇస్తోంది? మీ రాయితీ సొమ్ము ఎందుకు జమ కాలేదో ఇప్పుడు తెలుసుకుందాం. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'దీపం' పథకం కింద గ్యాస్ సిలిండర్లపై రాయితీ డబ్బులు విడుదల చేస్తోంది. అయితే, కొంతమంది లబ్ధిదారులకు ఈ డబ్బులు సకాలంలో జమ కావడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ ఆలస్యానికి గల కారణాలను, ప్రభుత్వం నుంచి అందిన వివరణను పరిశీలిద్దాం.

**ఆలస్యానికి ప్రధాన కారణాలు:**

సాంకేతిక సమస్యలు: ప్రభుత్వం చెబుతున్న దాని ప్రకారం, లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు జమ కావడంలో సాంకేతిక లోపాలు ప్రధాన కారణం. ముఖ్యంగా రెండో విడత సిలిండర్లకు సంబంధించిన రాయితీ డబ్బులు విడుదల చేయడంలో ఇవి తలెత్తాయి. ఆధార్ లింక్, పూర్తి కాకపోవడం: మీ ఆధార్ కార్డు బ్యాంకు ఖాతాకు లింక్ చేయకపోవడం లేదా ప్రక్రియ పూర్తి కాకపోవడం వల్ల కూడా డబ్బులు జమ కావడంలో జాప్యం జరుగుతుంది.

**ప్రభుత్వం హామీ ఏమిటి?**

అధికారులు చెబుతున్న దాని ప్రకారం, తొలి విడతలో డబ్బులు పొందిన వారందరికీ రెండో విడత రాయితీ డబ్బులు తప్పకుండా అందుతాయి. సాంకేతిక సమస్యల కారణంగానే ఈ నిధుల విడుదల ఆలస్యమైందని, వారం రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తవుతుందని, డబ్బులు ఖాతాల్లో జమ అవుతాయని వారు స్పష్టం చేస్తున్నారు.

**తీసుకోవాల్సిన చర్యలు:**

గతంలో డబ్బులు రాని లబ్ధిదారులు, లేదా ప్రస్తుతం ఆలస్యమవుతున్నవారు తమ బ్యాంకు ఖాతాను ఆధార్‌తో లింక్ చేయించుకోవాలని, అలాగే ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని అధికారులు సూచిస్తున్నారు. కాబట్టి, మీ ఖాతాలో గ్యాస్ రాయితీ డబ్బులు జమ కాకపోయినా కంగారు పడాల్సిన అవసరం లేదు అని ప్రభుత్వం భరోసా ఇస్తోంది. సాంకేతిక సమస్యలు పరిష్కారమై, అర్హులైన ప్రతి ఒక్కరికీ డబ్బులు అందుతాయని అధికారులు చెబుతున్నారు. అంతేకాకుండా, సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లకు సంబంధించిన రాయితీ డబ్బులను ఒకేసారి చెల్లించే అంశంపై కూడా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

# ఈ బుల్లి ఎస్‌యూవీలు భలే బాగున్నాయ్.. దాదాపు ఒకే ఫీచర్లతో రెండు కార్లు

మన దేశంలోని కార్ల మార్కెట్ లో వివిధ కంపెనీల మధ్య పోటీ నెలకొంది. ప్రజల అవసరాలు, ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా వివిధ మోడళ్ల వాహనాలు తయారవుతున్నాయి. నేటి కాలంలో మధ్యతరగతి ప్రజలు కూడా కార్లను వినియోగిస్తున్నారు. వారి ఆదాయ స్థాయికి అనుగుణంగా అందుబాటు ధరల్లో లభించడమే దీనికి కారణం. పెట్రోలు, డీజిల్, సీఎన్జీ, ఎలక్ట్రిక్.. ఇలా అనేక విభాగాల్లో కార్లు సందడి చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో మధ్యతరగతి ప్రజలు కొనుగోలు చేయగలిగే కార్లలో సిట్రోయెన్ సీ3, టాటా పంచ్ ముందుంటాయి. సీఎన్జీ విభాగంలో కూడా వీటిని అందుబాటులోకి తీసుకువచ్చారు. వీటి మధ్య తేడాలు, ధర, ఇతర ప్రత్యేకతలను ఇప్పుడు తెలుసుకుందాం ఫ్రెంచ్ కంపెనీ నుంచి విడుదలైన సిట్రోయన్ సీ3 కారును మన దేశ మార్కెట్ కు అనుగుణంగా తయారు చేశారు. దీన్ని ఇటీవల సీఎన్జీ పవర్ ట్రెయిన్ ఎంపికతో ఆధునీకరించారు. అయితే సీఎన్జీ కిట్లను డీలర్ స్థాయిలో ఇన్ స్టాల్ చేస్తారు. మార్కెట్ లో ప్రస్తుతం ఉన్న మారుతీ బాలెనో, ఇతర ప్రీమియం హ్యచ్ బ్యాక్ లకు సిట్రోయెన్ సీ3 పోటీగా మారుతుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా టాటా పంచ్ తో ప్రధాన పోటీ ఉంటుంది. ఎందుకంటే ఇవి రెండింటినీ బేబీ ఎస్ యూవీలుగా భావించవచ్చు. స్టైల్, పవర్ ట్రెయిన్, ఇతర లక్షణాలలో ఒకే విధంగా కనిపిస్తాయి.

**ధరజి**

సిట్రోయెన్ సీ3 కారు రూ.6.23 లక్షల(ఎక్స్ షోరూమ్)కు అందుబాటులోకి వచ్చింది. అదనంగా మరో రూ.93 వేలు చెల్లించి సీఎన్జీ కిట్ ను ఏర్పాటు చేసుకోవచ్చు. 1.2 లీటర్ నేచురల్లీ ఆస్పిరేటెడ్ ఇంజిన్ కలిగిన లైవ్, ఫీల్, ఫీల్ (ఓ), ఫైన్ వేరియంట్ల కోసం ప్రత్యేకంగా ఈ కిట్లను తయారు చేశారు.



టాటా పంచ్ ఐసీఎన్జీ కారు ధర రూ.7.30 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి ప్రారంభమవుతుంది.

**ప్రత్యేకతలుజి**

సిట్రోయెన్ సీ3 కారులో 1.2 లీటర్ నేచురల్లీ ఆస్పిరేటెడ్ ఇంజిన్ ఏర్పాటు చేశారు. దీనికి ఐదు స్పీడ్ గేర్ బాక్స్ జత చేశారు. ఇంజిన్ నుంచి రూ.81 బీహెచ్ పీ, 115 ఎన్ ఎం టార్కు విడుదల అవుతుంది. ఇక సీఎన్ జీ ఎంపికతో వాస్తవ అవుట్ పుట్ ను కంపెనీ తెలపలేదు. అయితే ఫ్యాక్టరీ పరీక్షించిన కిట్లు 28.1 కిలోమీటర్ల వరకూ మైలేజీ ఇస్తాయని చెబుతున్నారు. టాటా పంచ్ లో 1.2 లీటర్ల మూడు సిలిండర్ల ఇంజిన్ ఏర్పాటు చేశారు. పెట్రోలుతో నడిచేటప్పుడు 84.82 బీహెచ్ పీ శక్తి, 113 ఎన్ఎం టార్కును ఉత్పత్తి చేస్తుంది. సీఎన్ జీలో వాడినప్పుడు అవుట్ పుట్ 72.39 బీహెచ్పీ, టార్క్ 103 ఎన్ఎంకి తగ్గుతుంది. 5 స్పీడ్ మాన్యువల్ గేర్ బాక్స్, లేదా 5 స్పీడ్ ఏఎంటీకి ఇంజిన్ ను జత చేశారు. టాటా పంచ్ ప్యూర్ ఐసీఎన్ జీ సుమారు 26.99 కిలోమీటర్ల మైలేజీ ఇస్తుంది.

**తక్కువ ఖర్చు**

సాధారణంగా పెట్రోలు, డీజిల్ తో కార్లు నడుస్తాయి. ఇటీవల ఎలక్ట్రిక్ కార్లకు కూడా డిమాండ్ పెరిగింది. అయితే పెట్రోలు, డీజిల్ ధరలు మండిపోతుండడంతో మధ్యతరగతి ప్రజలకు కారు నిర్వహణ భారంగా మారింది. ఈ నేపథ్యంలో సీఎన్ జీ వాహనాలు మంచి ప్రత్యామ్నాయంగా మారాయి. పెట్రోలు, డీజిల్ తో పోల్చితే సీఎన్ జీ ఖర్చు తక్కువ. అలాగే ఎక్కువ మైలేజీని అందిస్తాయి. పర్యావరణానికి కూడా ఏమాత్రం నష్టం కలిగించవు. ఈ నేపథ్యంలో సీఎన్ జీ వాహనాలను కొనుగోలు చేయడానికి ప్రజలు ఇష్టపడుతున్నారు.

# కొండ ప్రాంతాలకు కారులో వెళుతున్నారా..? ఈ చిట్కాలు పాటించడం మస్ట్..!



వివిధ ప్రాంతాలలో పర్యటించి, అక్కడి ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదించడానికి చాలా మంది ఇష్టపడతారు. కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి కారులో దూర ప్రాంతాలకు వెళ్లాలని కోరుకుంటారు. నేటి ఆధునిక జీవిన విధానంలో ఒత్తిడి నుంచి ఉపశమనానికి ఇలాంటి యాత్రలు ఎంతో ఉపయోగపడతాయి. సాధారణంగా ఎత్తయిన ప్రదేశాలు, కొండలు, గుట్టలు, మెలికలు తిరిగే రహదారులపై ప్రయాణం చాలా బాగుంటుంది. అయితే మైదానాల్లో కారును నడపటానికి, కొండల్లో డ్రైవింగ్ చేయడానికి మధ్య చాలా తేడా ఉంటుంది. కొండల్లో కారు నడిపేటప్పుడు కొన్ని సవాళ్లు ఎదురవుతాయి. వాటితో అప్రమత్తంగా ఉండకపోతే పెను ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో డ్రైవింగ్ చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలుసుకుందాం.

**లైట్లు, హారన్**

కొండల్లో కారులో నడిపేటప్పుడు హారన్, హెడ్ లైట్లు తప్పనిసరిగా వినియోగించాలి. ముఖ్యంగా హెయిర్ పిన్ బెండ్, బ్లైండ్ కర్వ్ సమీపించేటప్పుడు హారన్ కొట్టాలి. దాని వల్ల ఎదురుగా వచ్చే ఇతర వాహనాలను అప్రమత్తం చేయవచ్చు. అలాగే కొండల్లో పొగమంచు ఎక్కువగా ఉండడం వల్ల దారి స్పష్టంగా కనిపించదు. ఈ సమయంలో హెడ్ లైట్లు, ఫాగ్ లైట్లు వేయడం వల్ల ఎదురుగా వచ్చే వాహనాలతో ఎలాంటి ఇబ్బంది ఉండదు.

**ఒత్తిడి**

మీరు చిన్నకారు, లేదా పాత కారులో వెళుతున్నప్పుడు ఇంజిన్ పై ఎక్కువ ఒత్తిడి పెంచకూడదు. ఓవర్ లోడుతో ప్రయాణించడం వల్ల కూడా ఇబ్బంది కలుగుతుంది. ఇంజిన్ నుంచి బ్యాటరీకి శక్తి వస్తుంది. కారులో బ్యాటరీ ద్వారా పనిచేసే ఉపకరణాలను వినియోగించడం వల్ల బ్యాటరీపై, చివరకు ఇంజిన్ పై ఒత్తిడి పడుతుంది. ఇలాంటి సమయంలో కారులోని ఏసీని ఆఫ్ చేయడం మంచిది.

**బంగారం ప్రియులకు షాక్.. మళ్లీ పెరుగుతున్న ధరలు..**

**తులం ఎంత ఉందంటే**

**ఓవర్ టేక్**

కొండలు, ఎత్తయిన ప్రదేశాల్లో రోడ్లపై ప్రయాణం చేసేటప్పుడు ముందు వాహనాలను ఓవర్ టేక్ చేయడానికి ప్రయత్నించకూడదు. దానివల్ల ఎదుట వచ్చే వాహనాలతో పాటు మీకు కూడా ప్రమాదం జరగొచ్చు. కొండలపై ఎత్తయిన రోడ్లకు పక్కనే లోతయిన ప్రదేశాలు ఉంటాయి. ముందు వాహనాన్ని ఓవర్ టేక్ సమయంలో ఏమాత్రం తేడా వచ్చినా పల్లపు ప్రాంతాల్లోకి కారు బోల్తా పడే ప్రమాదం ఉంది.

**గేర్ల వినియోగం**

కారును డ్రైవింగ్ చేసేటప్పుడు గేర్లను సక్రమంగా వినియోగించడం చాలా అవసరం. లేకపోతే నియంత్రణ చాలా కష్టమవుతుంది. ఉదాహరణకు మొదటి గేర్ లో ఎత్తుకు వెళితే, అదే గేర్ లో పల్లపు ప్రాంతానికి రావాలి.

**ఇంజిన్ బ్రేకింగ్**

కొండలపై ఎత్తయిన ప్రాంతాల నుంచి కిందకు వెళ్లినప్పుడు ఇంజిన్ బ్రేకింగ్ ఇంజిన్ బ్రేకింగ్ వినియోగించడం ఉపయోగంగా ఉంటుంది. బ్రేక్ పెడల్ వాడితే బ్రేక్ ప్యాడ్లు త్వరగా వేడెక్కుతాయి. దీని వల్ల ఒక్కోసారి బ్రేకులు పనిచేయకపోవచ్చు. ఇంజిన్ బ్రేకింగ్ వల్ల అలాంటి ఇబ్బందులు ఉండవు.

# భారీ తగ్గింపు ధరకే బెస్ట్ ఎలక్ట్రిక్ స్కూటర్..అసలైన ఆఫర్ ఇదే.!

ప్రస్తుతం మన దేశంలో ఎలక్ట్రిక్ స్కూటర్ల హవా నడుస్తోంది. ఎక్కడ చూసినా ఇ- స్కూటర్లు, ఇ- బైక్‌లు పరుగులు పెడుతున్నాయి. పల్లెల నుంచి పట్టణాల వరకూ వీటి వినియోగం పెరిగింది. ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలను కొనుగోలు చేయడానికి ప్రజలు ఎంతో ఆసక్తి చూపుతున్నారు. ప్రముఖ కంపెనీలన్నీ ఇ-విభాగంలో ద్విచక్ర వాహనాలను విడుదల చేస్తున్నాయి. మారుతున్న కాలానికి అనుగుణంగా ఈవీ స్కూటర్స్‌లో అనేక ఫీచర్లను ప్రవేశపెడుతున్నాయి. ఈ నేపథ్యంలో టీవీఎస్ కూడా తన ఎలక్ట్రిక్ వాహనాలను విస్తరించుకుంటూ పోతోంది. మార్కెట్‌లో తన స్థానాన్ని మరింత పదిలం చేసుకోవడానికి కృషి చేస్తోంది. ముఖ్యంగా తన ఐక్యూబ్ పోర్టుపోలియోను విస్తరించుకుంటూ పోతోంది. దానిలో కొత్త వేరియంట్లను విడుదల చేస్తోంది. అలాగే ధరలను తగ్గించి కొనుగోలుదారులకు మరింత అందుబాటులోకి తీసుకువస్తోంది. ప్రయాణ అవసరాల కోసం ఎలక్ట్రిక్ స్కూటర్‌ను కొనుగోలు చేయాలనుకుంటున్నారా, అందుబాటు ధరలో ఉండే స్కూటర్ కోసం ఎదురు చూస్తున్నారా, ఏమైనా తగ్గింపు లభిస్తే బాగుంటుందని భావిస్తున్నారా.. అయితే మీ నిరీక్షణకు తెర దింపేయ్యండి. వెంటనే స్కూటర్ కొనుగోలుకు ముహూర్తం పెట్టేసుకోండి. ఎందుకంటే ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ టీవీఎస్ తన ఐక్యూబ్ ఎలక్ట్రిక్ స్కూటర్లపై భారీ తగ్గింపును ప్రకటించింది. అత్యంత తక్కువ ధరకు బెస్ట్ బ్రాండ్ ఈవీ కొనుగోలు చేయాలనుకునేవారికి ఇదే మంచి అవకాశం. ఈ నేపథ్యంలో ఐక్యూబ్‌పై అందిస్తున్న తగ్గింపు ధరలను తెలుసుకుందాం. టీవీఎస్ ఐక్యూబ్ స్కూటర్‌కు మన దేశంలో మంచి డిమాండ్ ఉంది. ప్రముఖ బ్రాండ్ కావడంతో విక్రయాలు జోరుగా సాగుతున్నాయి ఈ ఎలక్ట్రిక్ స్కూటర్ ఐదు వేర్వేరు ట్రిమ్ లెవెల్స్‌లో అందుబాటులో ఉంది. 2.2 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్ తో వచ్చే స్కూటర్‌ను బేసిక్ వేరియంట్ అంటారు. అయితే దీని ధరలో కంపెనీ ఎలాంటి మార్పు చేయలేదు. 3.5 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్‌తో వస్తున్న ఐక్యూబ్ ఐ వేరియంట్ ధర రూ.1.56 లక్షల నుంచి రూ.1.40 లక్షలకు తగ్గింది.



3.5 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ కలిగిన ఐక్యూబ్ ఎస్‌టీ వేరియంట్ రూ.1.50 లక్షలకు అందుబాటులోకి వచ్చింది. గతంలో రూ.1.65 లక్షలు ఉండేది. ఐక్యూబ్ ఎస్‌టీ (5.3 కేడబ్ల్యూహెచ్) వేరియంట్ బ్యాటరీ సామర్థ్యం పెరిగింది. గతంలో 5.1 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ఉండేది. అలాగే ధర రూ.1.85 లక్షల నుంచి రూ.1.59 లక్షలకు తగ్గింది. సింగిల్ చార్జింగ్‌పై సుమారు 212 కిలోమీటర్లు పరుగులు తీస్తుంది. పైన తెలిపినవన్నీ ఎక్స్ షోరూమ్ ధరలు. ఎలక్ట్రిక్ వెహికల్స్‌పై రాష్ట్ర ప్రభుత్వాల ఇచ్చే సబ్సిడీ కారణగా వివిధ నగరాల్లో ధరలు మారే అవకాశం ఉంది.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com